ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 59 పేజీలు: 10+4 వెల: 6.50

అనర్హతవేటుతో పతుల స్థానంలో సతుల పోటీ
5లో

అవరసమైతే 'అగ్నిపథ్'ను మార్చేస్తాం: రాజ్‌నాథ్

# మంచి చేసిన ప్రభుత్వానికి రాఖీ కట్టండి

## నేను మీకోసం 130 సార్లు బటన్ నొక్కా..మీరు రెండు సార్లు నొక్కండి

పొత్తుల పార్టీలకు గుణపాఠం చెప్పండి

175 అసెంబ్లీ, 25 ఎంపి సీట్లు టార్గెట్

మళ్లీ సీఎంగా ఎమ్మిగనూరు వస్తా: 'మేమంతా సిద్ధం' సభలో సిఎం జగన్


శుక్రవారం ఎమ్మిగనూరులో జరిగిన 'సిద్ధం' సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

**ఎమ్మిగనూరు, మార్చి 29 ప్రభాతవార్త:** మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి. పేదల సొంతింటి కలను నెరవేర్చాం. మహిళల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చాం. ప్రతి నెలా ఒకటో తేదీన రూ.3వేల పెన్షన్ ఇస్తున్నాం. రూ.3వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపి ఒక్కటే. రూ.2లక్షల70వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం.ఇంత మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండని కోరుతున్నా. చంద్రబాబు హయంలో ఒక్క రూపాయి అయినా వేశారా..?ప్రతి పక్షాలు మోసాలను నమ్ముకున్నాయి. చేసిన మంచిని మాత్రమే మేం నమ్ముకున్నాం అని సీఎం జగన్ ఎమ్మిగనూరు నందు వీవర్స్ కాలనీ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి అధ్యక్షులు సిఎం జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్ర మొదలు పెట్టారు. ఈరోజు ఒక మహా సముద్రంలా కనిపిస్తుంది అంటూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తన ఒక్కడిపై యుద్ధానికి ప్రతిపక్షాలన్నీ కలసి కట్టుగా వస్తున్నాయని పేర్కొన్నారు. మీ బిడ్డను ఆశీర్వదించడం కోసం మీరంతా రావడం పూర్వజన్మసుకృతం..అవ్వాతాతలందరికి శిరస్సువంచి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అదేవిధంగా మే 13న కురుక్షేత్ర యుద్ధం జరగబోతుంది. పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరగబోతుంది. ఈ పొత్తులను, జిత్తులను, మోసాలను, కుట్రలను వీటన్నింటిని ఎదుర్కొంటూ పేదల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు నేను సిద్ధం..మీరు సిద్ధమా..? జెండాలు జతకట్టిన వారిని ఓడించేందుకు నేను సిద్ధం..మీరు సిద్ధమా..? పెత్తందార్లను ఓడించేందుకు నేను సిద్ధం..మీరంతా సిద్ధమా..? సిద్ధమైతే అందరూ చేతులు ఎత్తి సమాధానం చెప్పాలని జగన్ చెప్పడంతో కార్యకర్తలు పెద్దఎత్తున చేతులు ఎత్తి మేము కూడ సిద్ధమే అంటూ నినాదాలు చేశారు. 58నెలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మనం చేసిన మంచి కొనసాగాలని ప్రతి గుండె కోరుకుంటోంది. పేదలంతా ఒక వైపు, పెత్తం దారులు మరో వైపు. పేదల వ్యతిరేకులకు ఓడించండి..మీ బిడ్డను గెలిపించండి అంటూ సిఎం జగన్ పిలుపునిచ్చారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. కార్పొరేషన్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాం. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకొచ్చాం. అమ్మఒడి, విద్యాదీవెన ద్వారా పిల్లలను ప్రోత్సహిస్తున్నాం.పిల్లల చదువు గురించి గతంలో ఏపాలకులు >>2

# టిడిపిది విజన్.. వైఎస్సార్సీపీది పాయిజన్


శుక్రవారం బనగానపల్లె 'ప్రజాగళం' సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**బనగానపల్లె ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీది భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విజన్ అయితే వైఎస్సార్సీది మాత్రం పాయిజన్ అని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం బనగానపల్లె పట్టణంలో ప్రజాగళం పేరుతో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబు నాయుడు పాల్గొని మాట్లాడారు. ముందుగా నారా చంద్రబాబు నాయుడు బనగానపల్లె పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో గల కాట్రెడ్డి లేఔట్ నందు ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకోగానే బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుల మల్లెల రాజశేఖర్ గౌడ్ తదితర టిడిపి ముఖ్యనాయకులు చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక పెట్రోల్ కూడలికి చేరుకుని టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన బహిరంగసభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు అమరావతిని రాజధానిగా అంగీకరించిన సైకోజగన్ అధికారంలోకి వచ్చాక మూడురాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారని విమర్శించారు.అలాగే కర్నూలును న్యాయ రాజధానిగా చేస్తానని చెప్పి చేశాడని ఆయన ప్రశ్నించారు. అలాగే ప్రజలపై జే ట్యాక్స్ పేరుతో వారి జేబులను కొల్లగొడుతున్నారని ఆయన ఆరోపించారు. అదేవిధంగా జే బ్రాండ్స్ పేరుతో కల్తీమద్యాన్ని అందించివారి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అయితే దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేందుకు టిడిపిని స్థాపించడం జరిగిందన్నారు. పేదవారి జానెడుపొట్ట నింపేందుకు కిలోబియ్యంరూ.2లకు అందించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.పేదలకు సంక్షేమం, అభివృద్ధినిమొట్టమొదటిసారిగాపరిచయంచేసిందే టిడిపినేనని >>2

కర్నూలును న్యాయ రాజధాని చేశావా జగన్?

మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడిన సిఎం

జే ట్యాక్స్ పేరుతో ప్రజల జేబులు కొల్లగొట్టారు

అధికారంలోకి వస్తే బనగానపల్లె పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలం ఇస్తా

'ప్రజాగళం' బహిరంగసభలో విపక్షనేత చంద్రబాబు



# అగ్నిగుండంలా రాష్ట్రం

## భారీగా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో అగ్ని గుండంగా మారింది.రాష్ట్రంలో శుక్రవారం వివిధప్రాంతాల్లో సగటు పగటి ఉష్ణోగ్రతలు సగటున 44డిగ్రీలు నమోదయ్యాయి. అనంతపురం,కడప,కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న పరిస్థితి ఉంది. విజయవాడ, ఏలూరు, ఒంగోలు,రాజమండ్రి ప్రాంతంలోను 43 నుంచి 44 డిగ్రీలవరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి, మార్చినెల్లోనే ఇంతగా ఎండలు ఉండటంతో ప్రజలు బెంబేలు ఎత్తున్నారు.ఎండలకు తోడు విపరీతమై స్థాయిలో వడగాలులు ఇబ్బంది పెడుతున్నాయి. ఎండల తీవ్రత అధికంగా ఉంది. శుక్రవారం కడప జిల్లాలోని 13, నంద్యాల జిల్లాలో 9, కర్నూలు జిల్లాలో రెండు, పార్వతీపురం >>2

# నేటి నుంచి పవన్ 'వారాహి' యాత్ర



## పిఠాపురం నుంచే ప్రారంభం

21 అసెంబ్లీ, రెండు ఎంపి సీట్లలో పోటీ

ఇంకా ప్రకటించవలసి ఉన్న కొందరు అభ్యర్థులు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నికల పర్యటనకు సన్నద్ధమవుతున్నారు.ఇందుకు అనుగుణంగా ఆయన "వారాహి విజయభేరీ"యాత్రను ప్రారంభిస్తునారు.ఈ యాత్ర ద్వారా ఆయన ఈ నెల30నుంచి ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటున్నారు.ఆయన పోటీ చేస్తున్న శాసనసభా నియోజకవర్గం పిఠాపురం సిగ్మెంట్ పరిధి నుంచే పవన్ తనవారాహి విజయభేరీ ప్రచార కార్యక్రమానికి నాంది పలుకుతారు. చేబ్రోలు రామాలయం సెంటర్‌లో సాయంత్రం 4గంటలకు ఆయన తొలి సభను నిర్వహిస్తారు.సభానంతరం ఆయన ప్రచార యాత్ర కొనసాగుతుంది.పిఠాపురంలో తాము ఘన విజయం సాధిస్తామని పవన్ ఇప్పటికే దీమా వ్యక్తంచేసారు.ఈ నియోజకవర్గం నుంచి లక్ష ఓట్ల మేజార్టీతో గెలుస్తానని ఆయన ప్రకటించారు.టిక్కెట్లు దక్కని టీడీపీ అసమ్మతినేత వర్మతోను ఆయన చర్చలు సాగించారు.ఆయనను తనకు అనుకూలరీతి వ్యవహరిస్తారని పవన్ ప్రకటించారు.పిఠాపురంలో వైకాంగ్రెస్ అభ్యర్ధి పత్తా లేకుండా పోతారని ఆయన మాట్లాడారు.పవన్ ప్రచార కార్యక్రమాల్లో భద్రతా వ్యవహారాల సమన్వయకర్తలుగా అందె నరేన్, మిథిల్‌జైన్‌లను నియమించినట్లు జనసేన రాష్ట్ర కార్యాలయం వెల్లడించింది. జనసేన ఈ ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్ధానాల్లోను,రెండు ఎంపీ స్ధానాల్లోను పోటీ చేస్తోంది.ఆ పార్టీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్ధిగా ఉదయ్‌ను ప్రకటించింది.మచిలీపట్టణంకు వల్లభనేని బాలశౌరిని ప్రకటించిందిగాని, ఇంకా ధృవీకరించలేదు.అవనిగడ్డ, పాలకొండ,విశాఖ దక్షణస్ధానాలకు అభ్యర్ధులను జనసేన ఖరారు చేయాల్సింది.ఈ సాయంత్రానికి ఈ మూడు స్ధానాల అభ్యర్ధులను ఖరారు చేసే అవకాశం ఉంది.లేని పక్షంలో శనివారం వెల్లడి చేస్తారు.మచిలీ పట్టణం పార్లమెంటు నియోజకవర్గం నుంచి తన అన్న నాగేంద్రబాబు(నాగబాబు)ను పోటీ నిలపాలనే ఆలోచనలో పవన్ ఉన్నారంటున్నారు.అదే గనుక జరిగితే ఈ సీటును ఆశిస్తున్న వల్లభనేని శౌరిని అవనిగడ్డ నుంచి పోటీకి నిలపాలని పవన్ ఆలోచన చేస్తున్నారంటున్నారు,ఆ దిశలో పవన్ కల్యాణ్ వల్లభనేని శౌరిని పిలిపించి మాట్లాడినట్లు చెబుతున్నారు.వల్లభనేని పవన్ అభిప్రాయాన్ని మౌనంగా వెనక్కి వెళ్ళిపోయినట్లు సమాచారం.విజయవాడ పశ్చిమను ఆశించిన పవన్ నమ్మినబంటు పోతిన మహేష్‌కు ఆ సీటు దక్కలేదు, పొత్తులో భాగంగా బిజెపి అభ్యర్ధిగా యలమంచిలి సత్యనారాయణ(సుజ న చౌదరి) పోటీ చేస్తున్నారు.ఆయన ఇటీవలే పవన్‌తో మాట్లాడి వెళ్ళారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేసారు.పార్టీ మార్గదర్శకాలను దాటి ఎవ్వరైనా పొత్తులపై మాట్లాడినా అభ్యర్ధి ఎంపికలను ప్రశ్నించినా తీవ్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పార్టీలో ఎందరు అభ్యర్ధిత్వం ఆశపడినవారు భంగపడ్డారని,వారు మౌనంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పార్టీ దశదిశాను నిర్దేశించే వారు పార్టీకి ఎందుకన్నట్లు ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు.పవన్ ఎన్నికల ప్రచారం ప్రారంభంలో ఇప్పటికి లభించిన సమాచారాన్ని అనుసరించి పార్టీ రాజకీయాల వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ పాల్గొంటారు.అనంతర క్రమంలో నాదెండ్ల తాను పోటీ చేస్తున్న తెనాలి సిగ్మెంట్‌ను కేంద్రీకరిస్తారు.

# 9 అసెంబ్లీ, 4 లోక్‌సభ సీట్లకు టిడిపి అభ్యర్థులు వీరే

భీమిలి: గంటా, చీపురుపల్లి: కళా వెంకట్రావు, కదిరి: కందికుంట ప్రసాద్

ఒంగోలు ఎంపి: మాగుంట, కడప ఎంపి: భూపేష్‌రెడ్డి


కళా వెంకట్రావు, గంటా శ్రీనివాస్, మాగుంట, భూపేష్‌రెడ్డి

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో రాజకీయ వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. ఇప్పటికే టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి 'కూటమి' తమ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలబెట్టాయి. అదేవిధంగా అధికార వైపిసి కూడ తమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమ. ఇదిలాఉండగా, 'కూటమి'లోని టిడిపికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలులోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు గానూ అభ్యర్థుల జాబితాను శుక్రవారం పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఈమేరకు 9 అసెంబ్లీ,4 పార్లమెంట్ స్థానాల అభ్యర్థులను వెల్లడించింది. చివరి వరకు సందిగ్ధంగా మారిన చీపురుపల్లి, భీమిలి సహా మిగిలిన స్థానాలకు అభ్యర్థులను టిడిపి ఖరారు చేసింది. ఆసక్తిగా మారిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు పేరును చీపురుపల్లికి పరిశీలించిన్పటికీ చివరకు భీమిలి టిక్కెట్ కేటాయించారు. అదేవిధంగా ప్రతిష్టాత్మకంగా మారిన కదిరి అసెంబ్లీ స్థానానికి తొలుత కందికుంట యశోద పేరు ప్రకటించినప్పటికీ చివరకు ఆస్థానం నుంచి ఆమె భర్త, మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్‌ను బరిలోకి దించారు. ఇక టిడిపి సీనియర్ మంత్రి కళా వెంకట్రావును చీపురుపల్లి అభ్యర్థిగా, కలిశెట్టి అప్పలనాయుడును విజయనగరం లోక్‌సభ అభ్యర్థిగా టిడిపి ప్రకటించింది. **అధిష్ఠానం శుక్రవారం విడుదల చేసిన అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థుల జాబితా ఇలా ఉంది అసెంబ్లీ స్థానాలు:** చీపురుపల్లి-కళా వెంకట్రావు, భీమిలి-గంటా శ్రీనివాసరావు, పాడేరు- >>2

# టిడిపి టిక్కెట్ల ప్రకటనతో భగ్గుమన్న 'అనంత'

## జిల్లా పార్టీ కార్యాలయం ధ్వంసం

పార్టీ కేడర్ మొత్తం రాజీనామా


శుక్రవారం టిడిపి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలు

**అనంతపురం అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థుల తుది జాబితా ప్రకటనతో అనంతపురం ఒక్కసారి భగ్గు మన్నది. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించనందుకు నిరసనగా శుక్రవారం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకుని పార్టీ కార్యాలయం ధ్వంసం చేసి కాల్చివేశారు. అనంతపురం అర్బన్ టికెట్ దగ్గుపాటి ప్రసాద్‌కు కేటాయిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రకటించగానే పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అనం తపురంజిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు నివాసానికి చేరుకుని అక్కడ నిరసనలు తెలియ జేశారు. అక్కడ స్కూటర్ ధ్వంసం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కాలవ >>2


శుక్రవారం జనసేన కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

# జగన్ పాలనలో అవినీతిపై 8లక్షలు పైగా ఫిర్యాదులు

అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4.39లక్షల ఫిర్యాదులు

తమ పాలనలో అవినీతి లేదని సిఎం అనడం హాస్యాస్పదం

మీడియాతో జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు, అద్భుతమైన పాలన అందించాం సంక్షేమ పథకాలు అములు చేస్తున్నా.. ఇందుకోసం బటన్‌నొక్కానని సిఎం జగన్‌రెడ్డి చెప్పటం అవాస్తవమని,సత్య దూరమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు.. తన పాలనలో అవినీతి లేదని సిఎం సెల్ఫ్ సర్టిఫికెట్ ఇచ్చుకోవటం హాస్యాస్పదమని నాదెండ్ల ఎద్దేవా చేశారు. శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి పాలనలో సామాన్యుడు ఎలా నలిగిపోయాడో.. అవినీతి ఎంతలా తాండవం చేసిందో చిన్నపిల్లాడిని అడిగినా చెబుతాడని అన్నారు. ఈసిఎం 14400 అనే నెంబర్‌కు ఫోన్‌చేసి అవినీతిపై ఫిర్యాదు చేయండి అని చెప్పారని,, ఆ నెంబర్‌కు వచ్చిన ఫిర్యాదులూ గత నాలుగేళ్లలో 8,03,612ఉన్నాయని, ఇందులో మంత్రులు, వారి పేషీలపై 2,16,803ఫిర్యాదలు వచ్చిన మాట వాస్తవం అని అన్నారు. అలాగే అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై 4,39,679 ఫిర్యాదులు వెళ్లాయని అన్నారు. వీటిపై సిఎం ఏమి సమాధానం చెబుతారని నాదెండ్ల ప్రశ్నించారు. ఆయన, ఆయన కేబినేట్ మంత్రులు, శాసనసభ్యుల అవినీతిపై కథనాలు వచ్చిన మాట వాస్తవంకాదా? అని ప్రశ్నించారు. వైసిపి పాలనలో అవినీతికి తావు లేదని,ఇప్పటివరకు ఇలాంటి పాలన రాష్ట్రంలో ఎవరూ చేయలేదని, వైసిపి నేతలు, >>2

# నేడు అనంతలో జగన్ బస్సు యాత్ర

**అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో:** ఎన్నికల కురుక్షేత్రంలో భాగంగా వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం అనంతపురం జిల్లాలో చేపట్టనున్నారు. బస్సు యాత్ర విజయవంతానికి ఆయా నియోకవర్గాల వైసీపీ నేతలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. గుంతకల్లు, శింగనమల, అనంతపురం అర్బన్, రాప్తాడు నియోజకవర్గాల మీదుగా బస్సు యాత్ర కొనసాగనుంది. శనివారం రోజు ఎక్కడా జిల్లాలో సభలు పెట్టడం లేదని రోడ్ షోలు మాత్రమే కొనసాగుతాయని సమాచారం. ఈస్టర్‌పండుగను పురస్కరించుకుని ఆదివారం బస్సు యాత్రకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బ్రేక్ ఇవ్వనున్నారని, సోమవారం యదావిధిగా శ్రీ సత్యసాయి జిల్లాలో కొనసాగుతుందని వైసీపీ వర్గాల ద్వారా అందిన సమాచారం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సు యాత్ర శనివారం కర్నూలు జిల్లాలో పర్యటన ముగించుకుని అనంతపురం జిల్లా సరిహద్దులో గుత్తి ప్రాంతానికి 4గంటల సమయంలో చేరుకుంటారు. గుత్తి, పామిడి, కల్లూరు, తపోవనం, మండల కేంద్రమైన రాప్తాడుల్లో రోడ్‌షోలు నిర్వహిస్తూ ఎస్కె యూనివర్సిటీ సమీపంలోని క్రిష్ణమరెడ్డిపల్లెకు శనివారం రాత్రి చేరుకుంటారని సమాచారం. ఆదివారం ఈస్టర్ పండుగను పురస్కరించుకుని బస్సు సయాత్రకు బ్రేక్‌వేసి సోమవారం క్రిష్ణమరెడ్డిపల్లి నుంచి బత్తలపల్లి, ముదిగుబ్బ, కదిరి >>2



శుక్రవారం బనగానపల్లెలో జరిగిన 'ప్రజాగళం' కార్యక్రమానికి హాజరైన అశేష జనవాహిని

# టిడిపిది విజన్..వైఎస్సార్సీది పాయిజన్

>> ఆయన గుర్తు చేశారు. అదే విధంగా మన రాష్ట్రంలో సంపదన సృష్టించి ఆ సంపదను పేదలకు పంచడమే ధ్యేయంగా టిడిపి పనిచేస్తుందన్నారు. అలాగే విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకువచ్చింది టిడిపినేనన్నారు. నదులు అనుసంధానం చేయాలని బాధ్యత టిడిపి తీసుకుందన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. గోదావరి జలాలను రాయలసీమకు తీసుకువరావాలన్నదే తన సంకల్పమన్నారు. మన రాష్ట్రానికి పెట్టుబడులు పెద్దఎత్తున రావాలని ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. మూడు రాజధానులు చేశామని సైకో జగన్ చెప్పుకుంటున్నరన్నారు. కర్నూలు న్యాయరాజధాని అయిందని అని సూటిగా ప్రశ్నించారు. అదే విధంగా కరువు జిల్లా అయిన అనంతపురం జిల్లాలకు కియా పరిశ్రమను తీసుకువచ్చి వేలాది మంది యువతకు ఉద్యోగాకాశాలు కల్పించింది టిడిపినేనన్నారు. ఈ వైకాపా నాయకులు మాత్రం మూడు రాజధానులని చెప్పుకుంటూ మన రా ష్ట్రానికి రాజధానే లేకుండా చేశారని ఆయన ధ్వజమెత్తారు. ప్రపంచంలోనే తెలుగు జాతివారికి గుర్తింపు తీసుకురావాలన్నదే నా కోరిక అని తెలియజేశారు. సైకో జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజల నష్టపోయారని, జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసమే ప్రజాగళం పేరుతో మీ ముందుకు వచా ్చనన్నారు. కావునా ప్రజలు వైకాపాను చిత్తు చిత్తుగా ఓడించేందుకు సిద్దంగా ఉండాలన్నారు. మన రా ష్ట్రంలో అనేక చోట్ల తాగు నీరు, సాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ ్బందులు పడుతుంటే ఈ అసమర్థ వైకాపా ప్రభుత్వం మాత్రం నీరు ఇవ్వడంలో తీవ్రంగా విఫలమైందని ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఓట్లు అడిగేందుకు వస్తున్నారని ఆయన అన్నారు. జగన్ మొన్నటి వరకు పరదాలచాటున తిరిగి నేడు మేమంతా సిద్ధమంటూ బస్సు యా త్ర చేపడుతున్నారని ఏనాడైనా ప్రజల్లో తిరిగి వారి సమస్యలు ఈ సైకో జగన్ అడిగి తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని చిన్నాన్నను చంపి చెల్లిని జైలుకు పంపాలని ఆలోచిస్తున్నారని దోషులను మాత్రం పక్కనే పెట్టుకుని తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా చిన్నాన్నను హత్య చేసిన వారికే సీటు ఇవ్వడం చాలా దారుణమన్నారు. గత 2019 ఎన్నికల్లో సానుభూతి కోసం కోడి కత్తి డ్రామా ఆడారని ఇప్పుడు కంటైనర్లల్లో అవినీతి డబ్బులు పంచేందుకు తాడేపల్లె ప్యాలెస్ నుంచి పోతున్నాయని ఆయన ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి ఆడబిడ్డకు ఆడబిడ్డ నిధి ద్వారా ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు రూ.1500లు, అలాగే అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20వేలు అందించి ఆదుకుంటామన్నారు. టీడీపీ అధికారం చేపట్టిన 60 రోజుల్లో మెగా డీఎస్సీని విడుదల చేస్తామని అలాగే నిరుద్యోగ యువత కోసం నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇవ్వడమే కాకుండా స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా వారికి ఉపాధి చూపిస్తామన్నారు. దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేస్తామన్నారు.అలాగే మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలియజేశారు. అలాగే వృద్ధాప్య పింఛన్‌ను నెలకు రూ.4వేలు ప్రతి నెల ఒటవ తేదిన మీ ఇంటి వద్దకు అందేలా చూస్తామన్నారు. అదే విధంగా బిసిలకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడం జరగుతుందన్నారు. 50 సంవత్సరాలు దాటిని బిసిలకు పింఛన్ మంజూరు చేస్తామని ఆయన తెలియజేశారు. ఇప్పుడున్న వాలంటీర్లను ఎవరిని తొలగించమని కాని ప్రజాస్వామ్యయుతంగా పనిచేయాలని వారికి ఇప్పుడు ఇస్తున్న రూ.5వేలు కాకుండా జీతాలు పెంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 8లక్షలు పైగా ఫిర్యాదులు

>> సలహాదారులు పదేపదే చెబుతున్నారని, ప్రతిపక్ష పార్టీగా జనసేన కొన్ని ప్రభుత్వ శాఖల్లో జరిగిన అవినీతిని ఆధారాలతోసహా బయటపెట్టామన్నారు. విద్యాశాఖలో జరిగిన అవినీతి, పాల వెల్లువలో అవినీతి, ఆర్థిక శాఖలో దారిమళ్లిన రూ.91 వేల కోట్లు గురించి, జగనన్న కాలనీల పేరుతో కొన్ని స్థలాల్లో జరిగిన అవినీతి గురించి గణాంకాలతో సహా ప్రజల ముందు పెట్టామని అన్నారు. ప్రభుత్వం తన పని తీరు మార్చుకుంటుంది.. సిఎం ఆలోచన విధానంలో మార్పు వస్తుంది..అంతిమంగా ప్రజలకు మేలు జరుగుతుందని మా ప్రయత్నం మేం చేస్తే.. ప్రభుత్వం మాత్రం పనితీరు మార్చుకోకుండా మాపై దాడులు, వ్యక్తిగత విమర్శలకు మాత్రమే పరిమితమైందని నాదెండ్ల అన్నారు.

**లక్షల్లో ఫిర్యాదులు వస్తే ఏంచర్యలు తీసుకున్నారు?**

ప్రభుత్వ శాఖల్లో ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం..ఏ ప్రభుత్వం అధికారి అయినా లంచాల పేరుతో ప్రజలను ఇబ్బంది పెడితే 14400 ఫోన్ నెంబర్‌కు ఫిర్యాదు చేయండి.. తక్షణమే దానిపై చర్యలు తీసుకుంటామని సిఎం హోదాలో జగన్ స్వయంగా చెప్పారని, ఈ నాలుగేళ్లలో14400 ఫోన్ నెంబర్‌కు 8,03,612 ఫిర్యాదలు వచ్చాయన్నారు. తమ ప్రభుత్వం రూపాయి కూడా అవినీతి జరగలేదని చెబుతున్న ఈ సిఎం ఇన్ని లక్షల ఫిర్యాదులు వెల్లువెత్తితే తీసుకున్న చర్యలు శూన్యం అని అన్నారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రతి ఏడాది మీడియాతో ఈ ఏడాది ఇన్ని ఫిర్యాదులు వచ్చాయి.. ఇంతమందిని సస్పెండన చేశాం.. ఫలానా చర్యలు తీసుకున్నాం.. అని వెల్లడిస్తారని..అయితే ఈ అయిదేళ్లలో ఎసిబి అధికారులు ప్రెస్‌మీట్ పెట్టిన పాపాన పోలేదన్నారు. తహశీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చిన్నచిన్న అధికారు అవినీతిపై చర్యలు తీసుకునే ఎసిబి అధికారులు, మంత్రులు, శాసనసభ్యులపై వచ్చిన ఫిర్యాదులపై ఎందుకుచర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఎవరి ఒత్తిడి మేకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలని అన్నారు. అధికారుల రివ్యూ మీటింగ్‌లో ఎసిబి డిజీ ఎవరు? అని సిఎం అడిగారంటే.. పరిపాలనపై ఆయనకు ఎంత శ్రద్ధ ఉందో అర్థంచేసుకోవచ్చని నాదెండ్ల వ్యాఖ్యానించారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో అవినీతి తాండవం చేస్తోందని, మందల కోట్ల రూపాయలుచేతులు మారుతున్నాయని అన్నారు. టీచర్ల బదిలీల్లో వందల కోట్లు అవినీతి జరిగిందన్నారు. ఒక మంత్రి అయితే ఒక సీనియర్ ఐఎఎసన అధికారికి రూ.100 కోట్ల ఆఫర్ ఇచ్చారని, తాను చెప్పింది చేయాలని ఒత్తిడి తెచ్చారన్నారు. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తన సొంతూరుకు బదిలీ చేయాలని అడిగితే మంత్రి రూ.10 లక్షలు తీసుకున్నారని విమర్శించారు. ఇంకో ఇంజనీర్ రూ.15లక్షలు ఇవ్వటంతో ఆయన్ని బదిలీ చేసి, రూ.10లక్షలు ఇచ్చిన అధికారికి మొండిచేయి చూపించారన్నారు. పోలీసు శాఖకు బాస్‌గా ఉన్న డిజిపి ఎసిబిడీజీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఇన్ని లక్షల ఫిర్యాదలు వస్తే ఎందుకు చర్యలు తీసుకోవటం లేదో ఎవరి ఒత్తిడి మేరకు ఫిర్యాదులు బయటకు రాకుండా తొక్కిపెట్టారో ప్రజలకు చెప్పాలన్నారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అలహాబాద్ ఒక నివేదిక ఇస్తే దాన్ని కూడా తొక్కిపెట్టారని, వారి సూచనలు అమలు చేయటం సాధ్యం కాదని బుట్టలో పడేశారన్నారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ అధికార ప్రతినిది వేములపాటి అజయ్‌కుమార్, ప్రధానకార్య దర్శులు బోనబయిన శ్రీనివాస్ యాదవ్, చిలకం మధుసూదన్‌రెడ్డి, పార్టీ నాయ కులు గాదె వెంకటేశ్వరరావు, చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, చిల్లపల్లి శ్రీనివాస్, అక్కల రామ్మోహన్‌రావు, డాక్టర్ పాకనాటి గౌతమ్‌రాజ్, వేగుళ్ల లీలాకృష్ణ, మండలి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అనంతలో జగన్ బస్సు యాత్ర

>> లలో రోడ్‌షోలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బత్తలపల్లిలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని, కదిరిలో ముస్లిం మైనార్టీలు ఏర్పాటు చేసే ఇఫ్తారు విందులో పాల్గొంటారని సమాచారం. ఇందులో భాగంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రను విజయవంతం చేయడానికి గుంతకల్లు వైసీపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, శింగనమల వైసీపీ అభ్యర్థి వీరాంజినేయులు, రాష్ట్ర ప్రభుత్వ విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, అనంతపురం అర్బన్ వైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తిప్రకాష్‌రెడ్డిలు వారివారి నియోజకవర్గాల్లో బస్సు యాత్రలు విజయవంతానికి సన్నాహాలు చేస్తున్నారు.

## బీహార్‌లో కుదిరిన సీట్ల ఒప్పందం.. ఆర్జేడీకి 26,కాంగ్రెస్‌కు 9

**పాట్నా,మార్చి 29:** బీహార్‌లో ప్రతిపక్షాల 'ఇండియా' బ్లాక్ మధ్య లోక్‌సభ ఎన్నికల పోటీకి సంబంధించి సీట్ల పంపిణీ ఒప్పందం కుదిరింది.మొత్తం 40 సీట్లకుగాను పూర్నియా, సాహిబ్ సహ 26 స్థానాల్లో పోటీ చేస్తామని ఆర్జేడీ ప్రకటించింది. కిషన్ గంజ్,పాట్నా సాహిబ్ సహ తొమ్మిది స్థానాలు కాంగ్రెస్‌కు కేటాయించింది.వామపక్షాలు ఐదు స్థానాల్లో పోటీ చేయనున్నారు. అయితే ఆర్జేడీ ఏకపక్షంగా సీట్లు కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ అసంతృప్తి వ్యక్తం చేసింది. కతిహార్, పూర్నియా సీట్లు తమకు కాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తున్నది.కాగా,పర్నాలో కాంగ్రెస్ నాయకుడు ముకుల్ వాస్నిక్ నివాసంలో జరిగిన 'ఇండియా' బ్లాక్ మీటింగ్‌కు ఆర్జేడి నేత తేజస్వి యాదవ్ హాజరయ్యారు.



శుక్రవారం ఎమ్మిగనూరులో జరిగిన 'సిద్ధం' సభకు పోటెత్తిన జనం

# మంచి చేసిన ప్రభుత్వానికి రాఖీ కట్టండి

>> పట్టించుకోలేదు..పేదరికం నుంచి బయటపడాలంటే పిల్లలు చదువకోవాలి..విద్యారంగాన్ని విస్మరించిన టిడిపికి ఓటు వేస్తారా..? ధనికులకు అందే చదువునే పేదలకు కూడా అందిస్తున్నాం..మహిళల కోసం గత ప్రభుత్వం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు..కూటమి పేరుతో కుట్రలు చేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ మనమే గెలవబోతున్నాం అని సిఎం జగన్ పేర్కొన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటి నెరవేర్చలేదు. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తా్నన్నాడు..చేశాడా..? ఇంటికో ఉద్యోగం అన్నాడు..ఇచ్చాడా..? ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు..ఇచ్చాడా..? అర్హులకు మూడు సెంట్లు స్థలం ఇస్తానన్నాడు..ఇచ్చాడా..?ఇంత మోసం చేసిన బాబు మళ్లీ సూపర్ సిక్స్ అంటూ వస్తున్నాడు. ఇలాంటి మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సిఎం జగన్ పిలుపునిచ్చారు. 175 అసెంబ్లీ స్థానాలు,25 పార్లమెంటు స్థానాలు గెలవడమే టార్గెట్ అన్నారు. సింగనమలలో టిప్పర్ డ్రైవర్‌కి వైసిపి టికెట్ ఇచ్చాడని చంద్రబాబు తూలనాడాడని..వీరాంజనేయులు టిప్పదర్ డ్రైవరే అయినా చదువు మాత్రం చంద్రబాబు కంటే ఎక్కువని సిఎం వెల్లడించారు. వైసిపి పేదలకు టికెట్ ఇస్తే తప్పేంటని చంద్రబాబును ఉద్దేశించి ప్రశి ్నంచారు. మడకశిర నియోజకవర్గంలో వైసిపి టికెట్ ఉపాధి కూలీ లంకప్పకు ఇచ్చామన్నారు. 100 స్థానాలు ఎసీ ్స,ఎస్టీ,బీసి,మైనార్టీలకు టికెట్లు ఇచ్చామన్న సిఎంజగన్ పెత్తందార్లకు, పేదవారికి ఉన్న తేడా గమనించాలన్నారు. మళ్లీ ఎమ్మిగనూరుకు ముఖ్యమంత్రిగా తిరిగి వస్తానని నన్ను, కర్నూలు ఎంపి అభ్యర్థిబివై రామయ్యను, ఎమ్మిగనూరు అభ్యర్థి బుట్టా రేణుకను ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు వైసిపి అభ్యర్థి బుట్టా రేణుక, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సీతారామి రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఆయా నియోజక వర్గాల నాయకులు, కార్యకర్తలు పాల్గొతతన్నారు.



సొమ్మసిల్లి పడిపోయిన టిడిపి మహిళా నాయకురాలు

# టిడిపి టిక్కెట్ల ప్రకటనతో భగ్గుమన్న 'అనంత'

>> శ్రీనివాసులు కారణమంటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు శాపనార్థాలు పెట్టారు. అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో ఉన్న పార్టీ జెండాలను, సూపర్ సిక్స్ క్యాలెండర్లను కాల్చివేశారు. వందలాది మంది పార్టీ కార్యకర్తలు నాయకులు అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి నివాసానికి చేరుకుని పెద్దఎత్తున చంద్రబాబు డౌన్‌డౌన్,లోకేష్ డౌన్‌డౌన్ అంటూ నిరసనలు తెలిపారు. నగర పార్టీ అధ్యక్షులతో సహా పార్టీ క్యాడర్‌మొత్తం రాజీనామాలు చేసి పార్టీ అధ్యక్షునికి పంపారు.

**రాజీనామా చేసిన 395 మంది :** అనంతపురం అర్బన్ టికెట్టు మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరికి కేటాయించినందున నిరసనగా,పార్టీ క్యాడర్ మొత్తం రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకుపంపారు. రాజీనామా చేసిన వారిలో నగర పార్టీ అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్‌తోపాటు ప్రభాకర్‌చౌదరికి 12మంది క్లస్టర్‌ఇన్‌చార్జ్‌లు, 277 బూత్ ఇన్‌చార్జ్‌లు, 50 మంది డివిజన్ అధ్యక్షులు, 56మంది యూనిట్ ఇన్‌చార్జ్ లు రాజీనామా చేసి పార్టీ అధ్యక్షుడికి పంపారు.

**సొమ్మసిల్లిన పార్టీ కార్యకర్తలు :** అనంతపురం అర్బన్ పార్టీ టికెట్ వైకుంఠం ప్రభాకర్ చౌదరికి కేటాయించకపోవడంతో పార్టీ కార్యకర్తలు పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. ఇందులో ఇద్దరు కార్యకర్తలు పాయిజన్ తాగగా వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తన కార్యచరణ ప్రకటిస్తానని పేర్కొన్నారు.

## SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:29/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 945781
2nd Prize Rs.7000/- 88440
3rd Prize Rs.3500/-
25942 41878 42046 57759 59259
67441 68605 69006 81121 94221
4th Prize Rs.200/-
1004 4153 5029 7144 7898 7971 8128
8842 9371 9635
5th Prize Rs.100/-
0801 1664 2401 3338 5945 8581 8877
9015 9160 9366
6th Prize Rs.50/-
0101 1361 2899 4232 5921 7406 9044
0294 1373 2978 4374 5931 7568 9143
0373 1379 3160 4445 5978 7640 9269
0379 1382 3188 4703 6191 7755 9353
0436 1399 3192 4971 6204 7762 9422
0517 1408 3395 5031 6318 7881 9432
0600 2179 3410 5271 6443 8280 9479
0714 2292 3580 5315 6644 8326 9552
0792 2347 3647 5344 6902 8389 9724
0866 2440 3764 5369 7000 8437 9883
0904 2477 3897 5409 7037 8470
0944 2645 3974 5647 7048 8493
0962 2710 4054 5657 7057 8631
1193 2764 4139 5661 7080 8925
1206 2787 4171 5852 7132 8953

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 432753
2nd Prize Rs.7000/- 14558
3rd Prize Rs.3500/-
01367 11664 14803 23255 39985
45511 49079 57285 91711 98547
4th Prize Rs.200/-
0501 1710 2808 2977 4976 5844 5959
6252 7242 8931
5th Prize Rs.100/-
0241 3601 4161 5220 6240 6754 6794
6796 9363 9370
6th Prize Rs.50/-
0083 1120 2482 4374 5908 7364 8552
0161 1238 2840 4438 5960 7392 8807
0262 1530 2874 4568 6000 7511 8904
0273 1541 2884 4655 6159 7609 8908
0366 1574 3252 4682 6162 7629 8973
0676 1594 3373 4687 6184 7701 8996
0745 1939 3375 4861 6296 7757 9252
0822 1964 3475 4881 6448 7878 9524
0850 1996 3586 4937 6535 7947 9596
0941 2048 3614 5125 6613 8009 9968
0959 2064 3757 5149 6863 8134
0972 2222 4059 5255 7145 8224
1009 2359 4075 5433 7166 8263
1023 2387 4128 5519 7222 8354
1025 2431 4307 5650 7353 8364

## ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:29/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 996284
2nd Prize Rs.7000/- 27103
3rd Prize Rs.3500/-
18794 20838 21218 34998 36922
50324 55805 60179 86805 88321
4th Prize Rs.200/-
0468 1323 1346 7937 8679 8876 9482
9559 9840 9908
5th Prize Rs.100/-
0801 1064 4756 4256 5092 5378 5668
6733 8234 8989
6th Prize Rs.50/-
0002 1559 2804 4002 5430 6731 8883
0186 1683 2813 4065 5436 7141 8906
0206 1771 2954 4125 5474 7295 8920
0270 1802 2973 4153 5491 7569 9005
0344 1837 3043 4561 5623 7735 9450
0459 1868 3080 4570 5708 7740 9477
0546 2066 3158 5003 5835 8198 9515
0749 2162 3384 5017 6190 8266 9648
0773 2168 3509 5056 6298 8384 9822
0849 2309 3513 5182 6461 8577 9860
1009 2315 3527 5195 6506 8580
1288 2357 3547 5221 6523 8723
1292 2382 3576 5241 6529 8728
1473 2607 3934 5254 6604 8778
1508 2657 3984 5409 6727 8803

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 257355
2nd Prize Rs.7000/- 41179
3rd Prize Rs.3500/-
13206 33491 41953 48390 74637
88039 88608 89769 90571 91034
4th Prize Rs.200/-
0892 0983 2056 2362 2385 5197 5207
6635 7398 7748
5th Prize Rs.100/-
1775 2401 2567 2835 5825 6142 6332
9065 9190 9301
6th Prize Rs.50/-
0090 2350 3946 5284 6688 7845 9316
0193 2358 4083 5613 6729 7883 9385
0201 2384 4084 5639 6761 7940 9397
0226 2397 4131 5660 6786 8002 9433
0342 2416 4162 5667 6841 8012 9444
0450 2654 4179 5685 6875 8262 9504
0538 2687 4309 5739 6884 8370 9683
0952 2691 4461 5863 6958 8483 9717
1013 2906 4475 6104 6993 8777 9750
1450 2988 4638 6124 7031 8812 9820
1549 3288 4720 6314 7162 9007
1575 3428 4778 6356 7227 9061
1903 3446 4834 6492 7314 9192
1975 3450 4939 6596 7401 9250
2156 3915 5112 6687 7806 9287

## THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:29/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 162922
2nd Prize Rs.7000/- 88852
3rd Prize Rs.3500/-
03933 28001 28492 35866 44207
62516 76648 80343 95335 99032
4th Prize Rs.200/-
0879 1194 2896 3590 3945 4396 6781
7608 7840 8146
5th Prize Rs.100/-
1652 2224 2567 2931 3054 3392 5732
6090 8705 9110
6th Prize Rs.50/-
0181 2866 4136 5304 6268 7677 9007
0224 3015 4143 5432 6394 7682 9134
0325 3032 4231 5474 6495 7692 9220
0894 3096 4239 5490 6509 7845 9239
0928 3144 4246 5553 6675 7925 9312
0932 3307 4281 5567 6777 8193 9407
1269 3322 4554 5662 6873 8276 9533
1370 3446 4600 5704 7027 8562 9535
1571 3534 4676 5710 7057 8730 9580
1967 3570 4679 5806 7215 8841 9731
2000 3589 4703 5941 7237 8863
2057 3743 4747 5977 7556 8897
2103 3852 4836 5983 7600 8920
2180 3998 4897 6048 7619 8939
2186 4102 5080 6248 7643 9001

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 725653
2nd Prize Rs.7000/- 93318
3rd Prize Rs.3500/-
20194 23943 46637 53729 60262
69196 75508 83460 90511 92574
4th Prize Rs.200/-
0165 2549 2661 3421 6244 6960 7291
7526 7974 8701
5th Prize Rs.100/-
0231 0492 1089 1714 5746 5965 6555
8278 9182 9981
6th Prize Rs.50/-
0008 1320 2981 5326 7005 7785 9135
0330 1486 3313 5528 7133 7894 9167
0395 1541 3471 5624 7134 7956 9292
0467 1596 3497 5626 7164 8066 9295
0681 1597 3810 5901 7274 8139 9298
0712 1684 3913 6064 7299 8360 9381
0734 1687 4011 6159 7406 8372 9494
0956 2211 4328 6160 7454 8448 9550
0988 2253 4528 6179 7471 8511 9718
1114 2424 4669 6362 7500 8609 9858
1157 2718 4688 6618 7510 8687
1238 2882 4710 6771 7521 8688
1276 2911 5012 6804 7561 8689
1283 2959 5045 6836 7594 8878
1289 2968 5297 6987 7634 8942

## NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:29/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 327288
2nd Prize Rs.7000/- 88200
3rd Prize Rs.3500/-
05190 07712 08958 11324 17449
21077 24362 58756 63693 86642
4th Prize Rs.200/-
2294 3061 4091 4586 5030 5452 6038
6285 6677 9871
5th Prize Rs.100/-
1097 2254 2860 3712 4497 5700 5719
6522 6829 9319
6th Prize Rs.50/-
0233 1529 3276 4464 5873 6943 8463
0433 1531 3432 4492 6008 6947 8526
0477 1545 3467 4651 6030 7031 8603
0585 1551 3510 4694 6067 7055 8606
0629 1552 3687 4784 6126 7113 9389
0684 2081 3721 4866 6263 7178 9455
0801 2096 3757 4945 6296 7248 9528
0823 2178 3841 5055 6313 7304 9579
0935 2207 3890 5211 6396 7561 9813
1250 2213 3985 5402 6477 7882 9855
1289 2591 4075 5403 6491 7893
1345 2700 4077 5485 6652 7948
1388 2761 4104 5587 6692 8222
1418 2762 4158 5591 6751 8340
1436 2797 4366 5727 6918 8393

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 514283
2nd Prize Rs.7000/- 65452
3rd Prize Rs.3500/-
03306 05777 17509 32204 42143
47564 55592 66589 78129 94622
4th Prize Rs.200/-
2217 2283 2359 3074 3375 3792 4845
5948 8293 9665
5th Prize Rs.100/-
1496 2151 2158 5727 5790 6067 6413
8282 8393 8987
6th Prize Rs.50/-
0013 1095 2730 4078 5181 6228 8268
0231 1160 2745 4152 5265 6428 8320
0266 1212 2883 4248 5367 6460 8327
0461 1351 2888 4573 5507 6548 8618
0466 1371 2953 4666 5535 6617 8726
0467 1480 2958 4905 5543 6721 9401
0514 1530 3008 4932 5558 6743 9638
0588 1620 3133 4987 5570 6813 9804
0631 1907 3157 4992 5739 7004 9872
0698 1964 3162 4997 5757 7317 9959
0846 1979 3262 5005 5783 7349
0860 1988 3296 5010 5826 7477
0915 2066 3480 5029 5935 7871
1031 2239 3839 5040 5946 7965
1091 2465 3914 5067 6185 8264

## KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:29/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 765601
2nd Prize Rs.7000/- 53435
3rd Prize Rs.3500/-
03042 13584 18040 23761 25025
28733 32754 71295 77889 96126
4th Prize Rs.200/-
1067 1623 1767 2521 3733 4687 6078
7945 9573 9863
5th Prize Rs.100/-
0115 4523 4714 5825 6172 6857 7391
7793 7854 8496
6th Prize Rs.50/-
0075 1666 3564 4700 5768 7589 8693
0226 1933 3588 4724 5883 7662 8833
0247 2013 3681 4752 6046 7804 8967
0282 2036 3798 4769 6124 7819 8992
0476 2229 3942 4856 6772 7864 9164
0613 2355 3983 4908 6806 7877 9231
0751 2371 4276 4928 6881 7990 9252
0755 2499 4385 5216 7153 8017 9341
0783 2539 4394 5385 7174 8068 9842
0876 2805 4490 5398 7200 8170 9955
1148 3020 4519 5434 7268 8235
1150 3129 4539 5635 7384 8267
1298 3371 4563 5680 7493 8517
1336 3421 4587 5693 7568 8529
1654 3436 4628 5746 7571 8545

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 138190
2nd Prize Rs.7000/- 65806
3rd Prize Rs.3500/-
13611 32694 45569 56677 56937
64198 71864 92235 92404 93048
4th Prize Rs.200/-
1644 2216 2227 3220 4234 6030 7033
8068 8089 9263
5th Prize Rs.100/-
0500 3570 4594 5062 5416 5967 7461
7552 7846 9609
6th Prize Rs.50/-
0175 2170 3451 4581 6020 7739 8802
0193 2186 3687 4592 6114 7787 8961
0447 2274 3701 5007 6134 7789 9133
0461 2297 3731 5047 6138 7794 9134
0662 2541 3868 5189 6314 7800 9136
0720 2604 3995 5191 6336 7852 9198
0921 2778 4132 5383 6516 8013 9373
1286 2959 4177 5528 6588 8101 9772
1315 2994 4279 5555 6890 8212 9797
1380 3008 4344 5638 7096 8288 9948
1382 3127 4355 5706 7232 8402
1405 3174 4415 5737 7281 8440
1735 3260 4430 5849 7334 8523
1817 3417 4539 5861 7352 8603
1973 3447 4566 5994 7434 8678

## SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:29/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 859287
2nd Prize Rs.7000/- 59813
3rd Prize Rs.3500/-
15474 15826 26758 37940 48715
61290 72217 83426 83925 94417
4th Prize Rs.200/-
0395 0433 3134 6021 6127 6212 8326
8957 9827 9993
5th Prize Rs.100/-
0452 2437 3224 3313 3633 4694 5613
7185 7804 8849
6th Prize Rs.50/-
0247 1853 3685 4981 6024 7996 9074
0260 1929 3777 5087 6048 8021 9301
0490 2002 3853 5098 6078 8169 9323
0620 2203 3888 5247 6461 8183 9468
0717 2243 3905 5330 6571 8204 9475
0928 2447 3932 5361 6607 8240 9710
0935 2685 3959 5373 6884 8261 9762
0952 2937 4036 5393 7020 8402 9771
1094 2957 4122 5418 7047 8416 9803
1121 3104 4243 5506 7080 8635 9969
1230 3222 4426 5679 7157 8655
1512 3244 4552 5750 7507 8711
1646 3479 4566 5906 7666 8876
1714 3537 4751 5987 7753 8915
1816 3552 4891 5991 7953 8938

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 647864
2nd Prize Rs.7000/- 82898
3rd Prize Rs.3500/-
14101 14892 25645 36695 47563
58689 69188 71827 82438 93171
4th Prize Rs.200/-
0543 0894 1163 1333 3471 4151 4993
6743 8117 9763
5th Prize Rs.100/-
0604 0897 1403 1800 2863 5137 7379
7844 8074 9904
6th Prize Rs.50/-
0056 1334 3113 4932 6491 8027 9060
0113 1469 3167 4947 6511 8042 9069
0387 1538 3226 4969 6717 8083 9200
0396 1740 3271 5096 6731 8090 9314
0469 1810 3600 5119 6826 8309 9414
0537 1817 3758 5354 7085 8356 9560
0550 1946 3957 5405 7095 8427 9716
0667 2101 4024 5415 7097 8536 9730
0896 2165 4039 5674 7314 8686 9766
0904 2348 4256 5683 7400 8731 9942
0953 2552 4330 5763 7405 8765
1011 2563 4359 6054 7483 8796
1149 2606 4596 6294 7634 8807
1295 2707 4601 6329 7672 8868
1309 3049 4775 6357 7779 8919

# నేడు,రేపు కూడా పనిచేయనున్న బ్యాంకులు

**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** 2023-24 ఆర్థిక సంవత్సరం ఆదివారం ముగియున్న వేళ దేశంలోని అన్ని బ్యాంకులకు భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బిఐ) కీలకాదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ లావాదేవీలు ఇతరత్రా చెల్లింపులు,ట్యాక్స్ ప్లేయర్లుకు ఎలాంటి ఆటంకం లేకుండా శని,ఆదివారాల్లో సేవలు అందించాలంటూ 33 బ్యాంకులకు ఆర్‌బిఐ ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలతో భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్‌బిఐ) సహా 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు,హెచ్‌డిఎఫ్‌సీ,ఐసిఐసిఐ సహా 20 ప్రైవేటు రంగ బ్యాంకులు,విదేశీ బ్యాంకు డిబిఎస్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లు ఆదివారం సెలవు రోజు అయినప్పటికి సాధారణంగానే పనిచేస్తాయి.నెఫ్ట్,ఆర్టీజీఎస్‌తో పాటు చెక్ క్లియరెన్స్ వంటి సేవలు యధాతథంగా కొనసాగాయి.

# లోక్‌సభ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు: ఏడీఆర్

**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభ ఎంపీల్లో 44శాతం మందిపై క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ వెల్లడించింది.5శాతం మంది ఎంపీలు కోటీశ్వరులని, వారి ఒక్కొక్కరి సంపద 100 కోట్లకు పైగా ఉంటుందని తెలిపింది. 514 మంది సిట్టింగ్ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ అధ్యయనం వెల్లడైంది. గతంలో ఎంపీలు సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించిన ఏడీఆర్ పలు వివరాలతో నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం.. ఎంపీలో 5 శాతం మంది కోటీశ్వరులు ఉన్నారు. వీరి ఒక్కొక్కరి సంపద రూ. 100 కోట్లకుపై మాటే.క్రిమినల్ కేసులు నమోదైన వారిలో 29 శాతం మందిపై హత్య, హత్యాయత్నం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, అపహరణ, మహిళలపై నేరాలకు పాల్పడటం లాంటి తీవ్రమైన కేసులు ఉన్నాయి. మొత్తం 9 మందిపై హత్యకేసులు నమోదు కాగా.. వారిలో ఐదుగురు బీజేపీకి చెందిన వారే. 28 మందిపై హత్యాయత్నం కేసులు నమోదైతే..వారిలో21 మంది బీజేపీకి చెందిన వారే కావడం గమనార్హం. మహళలపై నేరాలకు సంబంధించి 16 కేసులు,3 అత్యాచారం కేసులు నమో దయ్యాయి. మరోవైపు జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లలో ఎక్కువమంది కోటీశ్వరులు ఉన్నట్లు ఏడీఆర్ తేల్చింది. అత్యంత ధనిక ఎంపిల్లో కాంగ్రెస్‌కు చెందిన నకుల్‌నాథ్ ప్రథమ స్థానంలో ఉండగా, తర్వాతి స్థానంలో డీకే సురేశ్, కనుమూరు రఘురామ కృష్ణరాజు ఉన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర,బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలపై ఎక్కువగా క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ విశ్లేషణలో తేలింది. ఆయా రాష్ట్రాల్లో సగానికి పైగా ఎంపీలప కేసులు ఉన్నాయి.

# టిడిపి అభ్యర్థులు వీరే

>> కె.వెంకటరమేష్‌నాయుడు, దర్శి-గొడ్డపాటి లక్ష్మి, రాజంపేట-సుగవాసి సుబ్రహ్మణ్యం, ఆలూరు-వీరభద్ర గౌడ్, గుంతకల్లు-గుమ్మనూరు జయరామ్, అనంతపురం అర్బన్-దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, కదిరి-కందికుంట వెంకట ప్రసాద్ ఉన్నారు. **పార్లమెంట్ అభ్యర్థులు:** విజయనగరం-కలిశెట్టి అప్పలనాయుడు, ఒంగోలు- మాగుంట శ్రీనివాసులు రెరడ్డి, అనంతపురం-అంబికా లక్ష్మీనారాయణ, కడప-చడిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఉన్నారు.

# అగ్నిగుండంలా రాష్ట్రం

>> మన్యం జిల్లాలో 2, శ్రీకాకుళం జిల్లా విజయనగరం, అల్లూరి సీతారామరాజు,అనకాపల్లి ,అనంతపురం జిల్లాలోని ఒక్కో మండలంలో వడగాలు విచాయి.విజయవాడలో దగ్గర 42 డిగ్రీలు, గుంటూరులో,నంద్యాల,కర్నూలు,.కడప,అనంతరపురం జిల్లా 40డిగ్రీలకుపైగా గరిష్టంగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. విజయవాడ, గన్నవరం. జగ్గయ్యపేట,నందిగామ ,నూజివీడు. గుడివాడ, మచిలీపట్టణం, గుంటూరు, మంగళగిరి.తెనాలి,భీమవరం,ఏలూరు,తాడేపల్లి గూడెం ప్రాంతాల్లో ఎండలు అదరగొట్టాయి.పల్నాడులో ఎండలు అధికంగా ఉండే అవకాశంతో పాటు వడగాలులు ఎక్కువయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.ఇక రాష్ట్రంలో ఆయా ప్రాంతాలను బట్టి ఉదయం 8-9 గంటలు దాటితే ఎండల తీవ్రత పెరిగిపోతుంది.అగ్నిగుండం నుంచి వేడి సెగలాంటి వడగాలులకు వృద్దులు చిన్నారులు అల్లాడుతున్నారు. ఏ ప్రాంతంలోనే 10దాటితే ప్రజలు బయటకు వచ్చే పరిస్థితులు లేవు.ఈ క్రమంలో ప్రభుత్వం ఏప్రిల్25 నాటికి పాఠశాలలకు వేసవి శెలవులు ప్రకటించనున్నట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది: 30-03-2024,శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
పంచమి రా 9:15 , అనూరాధ రా 10:03
వ,రా 03:51 -5:31,
దు:ఉ 06:12 - 07:49,
శుభసమయం ఉ.10:45-11:25,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** కొత్త మిత్రులు పరిచయమైన నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ఓర్పు అవసరం.

**వృషభ:** నూతన ఉద్యోగ లాభం పొందుతారు.ప్రముఖులను కలిసి సమాచారం అందుకుంటారు.

**మిథునం:** ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ధన లాభం పొందుతారు.

**కర్కాటకం:** ఆప్తులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆరోగ్యం విషయములో నిర్లక్ష్యం తగదు.

**సింహం:** పనులు నత్తనడకన సాగుతాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**కన్య:** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు.

**తుల :** రాబడి కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. స్థిరాస్తి వృద్ధి చెందుతుంది.

**ధనుస్సు:** పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.శ్రమ అధికం.కాంట్రాక్టులు లభిస్తాయి.

**మకరం :** అనుకోని అతిథి నుంచి శుభవార్తలు అందుకుంటారు. సూటిగా నడుచుకుంటారు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో తొందరపాటు వద్దు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కేంద్ర, హైదరాబాద్



# తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసమే పుట్టిన టిడిపి: లోకేష్

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం, అణగారినవర్గాలకు అండగా నిలిచింది పసుపు జెండా అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. సమాజమే మా దేవాలయం ప్రజలే మా దేవుళ్లు అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అహర్నిశం శ్రమిస్తున్న టిడిపి పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అని అన్నారు.

**క్రీస్తు త్యాగమే గుడ్‌ఫ్రైడే:** దయామయుడైన ఏసుక్రీస్తు త్యాగమ గుడ్‌ఫ్రైడ్ అని లోకేష్ తన సందేశంలో పేర్కొనానరు. తన జీవితాన్ని ప్రపంచానికి గొప్ప సందేశగా అందించారు జీసస్ అని అన్నారు. ప్రభువు చూపిన ప్రేమ, కరుణ, క్షమ, త్యాగ మార్గాన్ని అనుసరిద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.

# సామాజిక విప్లవం టిడిపితోనే సాధ్యం: అచ్చెన్నాయుడు



**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సామాజిక సంక్షేమ విప్లవం మొదలైందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టిడిపి ఆవిర్భవంచి నేటికి 42 ఏళ్లుగడిచాయని, తెలుగు ప్రజలకు టిడిపి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. తెలుగువారు ఎక్కడ ఉన్నా నెంబర్1గా ఉండాలనేది తెలుగుదేశం ఆశయం అని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవ, డబడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం టిడిపి ఆవిర్భవించిందన్నారు.. బడుగు, బలహీనవర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు.. అణగారిన వర్గాల్లో చైతన్యం కల్పించి సంక్షేమ రాజ్యానికి అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అవినీతి, అశ్రిత పక్షపాత, నియంతృత్వ పోకడలపై తిరుగుబాటు చేసి తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా తెలుగుదేశం బావుటా ఎగురవేశారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని నినదించి ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు. కిలో రూ.2కే బియ్యం, మాండలిక వ్యవస్థ, మహిళలకు ఆస్తిలో సమానహక్కు, పటేలన, పట్వారీ వ్యవస్థ రద్దు, స్థానిక సంస్థల్లో బిసిలకు 20శాతం రిజర్వేషన్లు వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలతో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించిందన్నారు.. రాష్ట్ర విభన తర్వాత చంద్రబాబు రాష్ట్రానికి దిశా, నిర్దేశం చేసి, ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. నేడు విధ్వంస పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోనిలపటం కోసం చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనాలని ఈసందర్భంగా అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

# జగన్ మెప్పు పొందే పనిలో ప్రవీణ్ ప్రకాష్, హేమచంద్రారెడ్డి

## - విద్యార్థుల జీవితాలతో చెలగాటం - విద్యాశాఖ నిధులు సొంత ఖర్చులకు వినియోగం
## - టిడిపి నేత 'కంభంపాటి' ధ్వజం

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారులు సొంత ఖర్చులకు కూడ విద్యామండలి నిధులను వాడుకుంటున్నారని, జగన్‌రెడ్డి మెప్పు పొందేందుకు ప్రవీణ్ ప్రకాష్, హేమచంద్రారెడ్డి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, కంభంపాటి రామ్మోహన్‌రావు మండిపడ్డారు.. దాదాపు రూ.వెయ్యి కోట్ల విద్యా శాఖ నిధులను దారిమళ్లించి విద్యాశాఖను నిర్వీర్యం చేవారని అన్నారు. ముఖ్యగా అధికార దుర్వినియోగం చేస్తూ విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.. విద్యార్థి లోకమంతా గౌరవించే గురువులను విద్యాశాఖ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు.. అర్థరాత్రి వేళ టీచర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. సమస్యలను పరిష్కరించండని రోడ్లపైకి టీచర్లు వస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారన్న కక్షతో వారిని అనేక రకాలుగా వేధిస్తున్నారని ఆరోపించారు.. జగన్ మెప్పు పొందేందుకే ప్రవీణ్‌ప్రకాష్ ఈ రకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మూతపడే బైజూస్ లాంటి సంస్థకు రూ.500 కోట్లు ధారదత్తం చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు.

**జగన్ మెప్పుకోసం నిరంతరం శ్రమిస్తున్న విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి:** విద్యా మండలి వ్యవస్థను వైసిపి కార్యాలయంలా, లోటస్ పాండ్‌లా మార్చేసి, దానికి విధివిధానాలు లేకుండా, పార్టీ కార్యకర్తల్లా విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. వైసిపి బహిరంగ సభలకు విద్యార్థులను పంపాలని విద్యా సంస్థలను బెదిరిస్తున్నారని చెప్పారు.. నిబంధనలకు విరుద్ధంగా టీచర్లు కూడా లేని 292 పాఠశాలలను జూయిర్ కాలేజీల్లా మార్చారన్నారు. వాటిలో దాదాపు 115 కాలేజీల్లో అడ్మిషన్లు కూడ జరగలేదన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం ఆ పాఠశాలలను కళాశాలలుగా మార్చారో తెలియదన్నారు.



విద్యాశాఖ మంత్రి సలహాదారుడి కిరాయి కారు ఖర్చు కూడ విద్యామండలి భరిస్తోందని అన్నారు.. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా చేయకుండా ఆ డబ్బులను ఇతర సొంత ఖర్చులకు వాడుకుంటున్నారని కంభంపాటి మండిపడ్డారు. దాదాపు రూ. వెయ్యి కోట్లు విద్యాశాఖ నిధులను దారిమళ్లించారని అన్నారు. 45 రోజుల్లో ప్రభుత్వం గడువు ముగుస్తుందని, భావిభారత పౌరుల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిని వదిలిపెట్టేదిలేదని కంభంపాటి అన్నారు.

# పుణ్యరాత్రుల కోసం మసీదుల్లో ముస్లిం జాగరణతో అన్వేషణ

**శ్రీకాళహస్తి, మార్చి 29 ప్రభాతవార్త** ముస్లింలకు అత్యంత ప్రధానమైన రంజాన్ భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. చిన్నా పెద్దా, ముసలి ముతక భేదం లేకుండా ఉపవాస దీక్షల్లో పాల్గొంటున్నారు. రంజాన్ మాసం చివరి పది రోజులు అల్లాహ్ కరుణ కోసం, నరకయాతన నుంచి కాపాడాలని ప్రార్థనలు చేయటం ఆనవాయితి. అలాగే ఇతికాఫ్ దీక్షలు మసీదుల్లో సాగుతాయి. ఇది సమాజం కోసం ఏ ఒక్క మసీదులో అయినా ఒక్కరు అయినా దీక్ష పాటిస్తే ఆ ప్రాంతానికంతటికి క్షేమం .జరుగుతుందనే అంశం ఉంది. ఆదివారం సాయంత్రం నుంచి మసీదుల్లో రంజాన్ మాసంలో ఆచరించాల్సిన 'ఇతికాఫ్' దీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ప్రతి మసీదుల్లో ఎవరో ఒకరు సామాజిక శ్రేయస్సు కోసం పదిరోజుల పాటు ఇతికాఫ్ దీక్షను పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించే వారు బాహ్య ప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా మసీదులోనే గడపాలి. వారివారి సదుపాయాల్ని బట్టి కొందరు పదిరోజులు మరి కొందరు మూడు,రెండు, ఒక్కరోజు ఇతికాఫ్ దీక్షల్లో పాల్గొంటారు.శ్రీకాళహస్తిలోని మసీదుల్లో ఆదివారం రాత్రి నుంచి ముస్లిం సోదరులు పవిత్ర దివ్యఖుర్ఆన్‌లో పేర్కొన్నట్లు అల్లాహ్ ప్రసాదించిన ఐదు రాత్రుల గురించి అన్వేషణ ప్రారంభించాలి. ఈ పవిత్ర రాత్రి కి సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో ఓ సూరాను ప్రత్యేకంగా పొందుపరచారు."ఇన్నా అన్‌జల్‌నా . . . లైలుతుల ఖదర్" అనే సూరాలో ప్రాధాన్యతను పొందుపరచారు.ముస్లింలు పవిత్రంగా భావించి అల్లాహ్ ఆదేశాలను అనుసరించే పవిత్రమాసం రంజాన్‌లో ఐదుశుభరా త్రులున్నాయని పలు గ్రంథాల్లో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం రంజాన్ మాసంలో 21 వ రాత్రి కావడంతో రాత్రంతా మేల్కొన్ని జాగరణకు సన్నాహాలు చేపట్టారు. సామాజిక సంక్షేమం కోసం పది రోజుల పాటు ఎవరో ఒకరు దీక్షలో పాల్గొనాలని మసీదులో జాగరణకు ముస్లిం సోదరులను జాగ్రత్త చేశారు. కాగా జాగరణకు సంబంధించి బాధ్యతల్ని ముఫ్తి సయ్యద్‌నయిం సాహెబ్ పర్యవేక్షిస్తారు. ఆయన ఐదు రాత్రులు ఏ ఏ మసీదుల్లో జాగరణ చేయాలో నిర్ణయించి ప్రకటిస్తారు. రంజాన్ మాసంలో ఎవరైనా ఒక మంచిపని చేస్తే వచ్చే పుణ్యం కన్నా 70 వంతులు అధికంగా వస్తాయని పలు మత గ్రంథుల్లో పేర్కొన్నారు.రంజాన్ మాసంలోని చివరి పదిరాత్రుల్లో ఐదు జాగరణ రాత్రులుగా ఖరారు చేసి ఈ రాత్రుల్లో ఏదో ఒకరాత్రి షబ్బేఖదర్‌గా పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఈ ఐదురాత్రుల్లోనూ మేల్కొనాలని నిర్ణయించి ఈ మేరకు ఆచరణకు జగ్రత్త చేస్తున్నారు..ఈ రాత్రుల్లో చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లె అలాఅలైహా సొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చతప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు.సంపదపై రెండున్నర శాతం జకాత్ చెల్లించాల్సి ఉంటుందని దివ్యఖుర్ ఆన్ ఏనాడో ప్రకటించింది. కాగా ఫిత్రా అనగా ఒక మనిషికి సంబంధించి 80 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు.

వీటిని కొందరు నిరుపేదలకు లేదా అరబ్బీ పాఠశాలల అభివృద్ధికి కేటాయిస్తారు. శాంతి, సౌభ్రాతత్వం,సంక్షేమం ఉంటుందన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు దేవుడు తన కరుణా కటాక్షాలను అందించే మాసంలోని చివరి పదిరోజుల దేవుని ధ్యానంలో గడపాలని సూచించారు. కాబట్టి ప్రతి ఒక్కరు దేవుడు తన కరుణా కటాక్షాలను అందించే మాసంలోని షబ్బె ఖదర్ రాత్రి అల్లాహ్ కోసం ధ్యానం చేస్తూ నమాజులు చేస్తూ దేవదూతల కరుణా కటాక్షలకు పాత్రులు కావాలని మత గురువుల ఉపదేశిస్తున్నారు.

రేపటి నుంచి ఇతికాఫ్ దీక్షలు



మసీదుల్లో ప్రార్థనలు జరుపుకుంటున్న ముస్లింలు

# అవ్వాతాతల ఆప్యాయతను మరువలేను,వారి ఆదరణే నాకు ముఖ్యం

## - సిఎం జగన్



**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అయిదేళ్ళ తమ ప్రభుత్వ పాలనలో రాజకీయాలకతీతంగా అర్హులైన లబ్ధిదారులు అందరకి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను సంతృప్త స్థాయిలో అందించామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ఒక నిరంతర ప్రక్రియగా కార్యక్రమాలు చేసామన్నారు.అర్హత ఉంది నాకు సంక్షేమ పథకం అందలేదని,ఎవ్వరైన దరఖాస్తు చేస్తే వెంటనే పరిష్కరించామన్నారు.అవ్వతాతలు విషయంలో తమ ప్రభుత్వం ఎంతో అభిమానంతో వ్యవహరించిందన్నారు. ప్రస్తుతం " మేమంతా సిద్దం 'బస్సుయాత్రలో బిజీగా ఉన్న సీఎం జగన్ తన ప్రచార యాత్ర విశేషాలను ఎప్పటికప్పుడు ట్విటరు రూపంలో తెలియజేస్తున్నారు.నా యాత్రలో అవ్వాతాతల ఆప్యాయత మరువలేనిది.వారు తన కోసం వేచి ఉండి,ఆశ్శీస్సులు అందిస్తున్నారని తెలిపారువారికి భరోసా కల్పిస్తూ అండగా నిలిచిన ప్రభుత్వం మనది.,అవ్వాతాత సంక్షేమం కోసం వారికి ఇచ్చే పెన్షన్‌ను రూ.3000లకు పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం, మనం చేసిన మంచి దారి పొడువునా వారు చూపిస్తున్న అభిమానంలో కనిపిస్తుందని సీఎం జగన్ ఎక్స్‌లో ట్వీట్ చేసారు,ఆయన ప్రస్తుతం కర్నూలు జిల్లాలో బస్సు యాత్రను కొనసాగిస్తున్నారు.గత మూడు రోజులుగా తన మేమంతా సిద్దం బస్సు యాత్ర గురించి ట్విట్స్ చేస్తునే ఉన్నారు.వారితో ఇంటరాక్ట్ అవుతున్న సందర్భంలో మంచి ఫీడ్ బ్యాక్ లభిస్తుందంటున్నారు.

# శివయ్య సేవలో సంకటహార చతుర్థశి హోమాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి శుక్రవారం భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపథ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ధ మైనది. శుక్రవారం 'సంకట హర చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహార చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహర చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో బుధవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీనివాసులు ఇట ముఖ్యఅతిధులు పాల్గొన్నారు.

# పిఠాపురం వారాహి విజయ భేరి

## - బహిరంగ సభకు ఏర్పాట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త :** జనసేనాని పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటన విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈనెల 30న (నేడు) పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు రామాలయం వద్ద జరిగే వారాహి విజయభేరి సభలో పవన్ కళ్యాణ్ పాలొ ్గంటారని తెలిపారు. శనివారం మధ్యాహ్నం గంటలు 12.30 నిమిషాలకు గొల్లప్రోలు హెలిప్యాడ్‌కు చేరుకుని అక్కడి నుండి పాదగయ పూజలు, పొన్నాడలోని బషీర్ బీబీ దర్గా దర్శనం చేసుకుంటారని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు నిర్వహించే ప్రార్థనలో పాల్గొంటా రన్నారు. అనంతరం చేబ్రోలులో జరిగే బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు.

# రాష్ట్రంలో అందుబాటులోకి మరో నూతన రైలు మార్గం

## - నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైలు మార్గం ప్రాజెక్టులో గుండ్లకమ్మ
## - దర్శి మధ్య 27 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ నిర్మాణం



**గుంతకల్లు రైల్వే, మార్చి 29 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మరో నూతన రైలు మార్గం అందుబాటులోకి వచ్చిం. నడికూడి-శ్రీకాళహస్తి నూతన రైలుమార్గం ప్రాజెక్టులో భాగంగా గుండ్లకమ్మ-దర్శి మధ్య 27 కిలోమీటర్ల మేర కొత్త రైలు మార్గాన్ని పూర్తి చేసి రైళ్ల రాకపోకలను రైల్వే శాఖ ప్రారంభించింది. ఈ నూతన రైలు మార్గం తెలుగు రాష్ట్రాల్లోని నడికుడి-శ్రీకాళహస్తి మధ్య కొత్త రైల్లే లైన్ ప్రాజెక్ట్‌లో అంతర్భాగం. ఈ మార్గంలో రైళ్ల గరిష్ఠంగా 75 కిలోమీటర్ల వేగతంలో నడిపేందుకు అనుమతించబడింది. నడికుడి-శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్ట్ దక్షిణ మధ్య రైల్వే ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన ముఖ్యమైన, ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటి. ఇది ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని పరిసర ప్రాంతాలలోని అనేక కొత్త ప్రాజెక్టులను రైలు నెట్‌వర్క్‌తో మొదటిసారి కలుపుతుంది. ఈ ప్రాజెక్టు 2011-12 సంవత్సరంలో 309 కిలోమీటర్లను చేపట్టేందుకు రూ.2,289 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో రైల్వే శాఖ మంజూరు చేసింది. రైల్వే, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య 50 శాతం నిష్పత్తితో వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికతోపాటు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్టు 5 దశల్లో అమలు చేయబడుతుంది : తొలి దశలో పిడుగురాళ్ల-శావళ్యపురం మ ధ్య 47 కిలోమీటర్లు, రెండోదశలో గుండ్లకమ్మ-దర్శి మధ్య 27 కిలోమీటర్లు, మూడో దశలో దర్శి-కనిగిరి 52 కిలోమీటర్లు, వెంకటగిరి-ఆల్తూరి పాడుల మధ్య 15 క ఇలోమీటర్లు, నాలుగోదశలో కనిగిరి-పామూరుల మధ్య 35 కిలోమీటర్లు, అట్లూరిపాడు-వెంకటాపురం మధ్య 43 కిలోమీటర్లు, ఐదోశలో పామూరు-ఓబులాయపల్లె-వెంకటాపురం 90 కిలోమీటర్లు, పిడుగురాళ్ల-శావళ్యాపురం మధ్య 47 కిలోమీటర్ల మ ఏర మొదటి సెక్షన్ ఇప్పటికే పూర్తి చేసి విద్యుదీకరణతోపాటుగా ప్రారంభించింది. నడికుడి-పిడుగురాళ్ల మధ్య బిబి నగర్-గుంటూరుతో కలిపే రైలు మార్గం ఇప్పటికే ఉంది. అలాగే శావల్యపురం-గుండ్లకమ్మ మధ్యగల సెక్షన్ గుంటూరు-గుంతకల్లు రైలు మార్గంతో కలిపే ప్రస్తుత రైలు మార్గంలో వస్తుంది. ప్రస్తుతం గుండ్లకమ్మ-దర్శిమధ్య 27 కిలోమీటర్ల విస్తరణ పూర్తి చేసి ప్రారంభించడతో, నడికుడి-దర్శి మధ్య నిరంతరాయంగా 122 కిలోమీటర్ల రైలు మార్గం రైళ్ల నిర్వహణకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్లోఓ రైలు నెట్‌వర్క్ విస్తరణ కోసం చేపట్టింది. ఇది విజయవాడ-చెన్నై మధ య ప్రస్తుత కోస్టల్ రైల్వే లైన్‌కు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడుతుంది. ఈ మార్గం కొన్ని సార్లు తుఫాను, వరదలకు గురవుతుంది. ఫలితంగా తీవ్రమైనది. రైలు ట్రాఫిక్ అంతరాయాలు ప్రతిపాదిత కొత్త మార్గం ప్రత్యామ్నాయ మార్గంగా పని చేయడమే కాకుండా, ఈ ఖనిజ సంపన్న బెల్ట్‌లో సరుకు రవాణాను సులభతరం చేస్తుంది. అతేకాకుండా గణనీయమైన ప్రయాణికుల రాకపోకలు సాగించేందుకు అవకాశం కల్పిస్తుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే గుంటూరు, తిరుపతి దేవస్థానం పట్టణం మధ్య తక్కువ దూరంగల షార్ట్ రూట్ మార్గంగా ఉపయోగపడుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి.

# తిరుమల సమాచారం

## ఏప్రిల్ 9న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం
## -17న శ్రీరామనవమి పర్వదినం




**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 9వతేదీ మంగళవారం తెలుగు నూతన "క్రోధినామసంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో ఏప్రిల్ 9వతేదీ మంగళవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి ,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం,ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు ,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం చేస్తారు.ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది. ఏప్రిల్ 17వతేదీ ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం కూడా జరగనుంది.

## ఏప్రిల్ 2న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం
## - ఉగాది ఆస్థానం ముందు మహాయజ్ఞం



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు నూతన సంవత్సరం క్రోధినామ(ఉగాది) పర్వదినాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 2వతేదీ మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నారు. ఆ రోజు ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు ఆనందనిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా సంప్రోక్షణ చేస్తారు. స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ప్రతి ఏటా ఆలయంలో ఉగాది ఆస్థానం, శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు మంగళవారం రోజునే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

## శేషాచలం అడవిలో మళ్లీ చిరుత కదలికలు!
## - ట్రాప్ కెమెరాలో గమనించిన సిబ్బంది




**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** అలిపిరి నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే శేషాచలంఅటవీప్రాంతంలోమళ్ళీ చిరుతపులి సంచారం మొదలైంది. వేసవిలో ఆహారం, నీటికోసం అడవిలో దారితప్పి జనావాసాల్లోకి వచ్చేస్తున్నట్లు అటవీశాఖ సిబ్బంది గమనించారు. అటవీప్రాంతంలో ఏర్పాటుచేసిన ట్రాఫ్ కెమెరాల్లో ఈ కదలికలు గుర్తించారు. నడకమార్గంలో మొదటిఘాట్‌రోడ్డుకు అనుసంధానమయ్యే కొన్నిచోట్ల చిరుత సంచారం ఉన్నట్లు సిసికెమెరాల ద్వారా టిటిడి గుర్తించింది. దీంతో అటు భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసింది. టిటిడి కాలినడక భక్తుల భద్రతకు మరింతగా అప్రమత్తంకావలసిన అవసరం వచ్చింది. ఇదిలా ఉండగా శేషాచలంలో ఇప్పుడు,,,అప్పుడు కాదు....వరుసగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో భక్తులపై చిరుతపులులు దాడులు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మూడేళ్ళక్రిందట కరోనా వైరస్ వ్యాప్తి..లాక్‌డౌన్ సమయంలో ఏకంగా చిరుతపులులు,ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు వంటివి తిరుమలకొండపై రోడ్లపై, ఘాట్‌రోడ్లపై సంచారం చేసి స్థానికులను భయభ్రాంతులుకు గురి చేశాయి. గత ఏడాది ఆగస్టులో నడకదారిలో ఆరేళ్ళచిన్నారి లక్షిత పై దాడిచేసి దారుణంగా చంపితినేసిన విషాద ఘటన విదితమే. నడకదారి భక్తులకు భద్రత కల్పించేందుకు టిటిడి మరింత భద్రత సిబ్బందిని నియమించారు.

## వెంకన్న అభిషేకసేవలో పాల్గొనడం గొప్ప అనుభూతి
## - తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం



**తిరుమల, మార్చి 29ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి శుక్రవారం వేకువజామున నిర్వ హించే అభిషేకసేవలో పాల్గొని, స్వామివారిని కన్నులారా వీక్షించడం జీవితంలో గొప్ప అనుభూతిగా మిగిలి పోతుందని తెలంగాణారాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తెలిపారు. రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడ్ని వేడుకున్నట్లు చెప్పారు. శుక్రవారం వేకువజామున కుటుంబంతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన కృష్ణమోహన్‌రావు ఆలయంలోనికి చేరుకుని స్వామివారి విశేష అభిషేక సేవలో,విఐపి బ్రేక్‌దర్శనంలో పాల్గొన్నారు. అనంతరం కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి
## -సినీనటుడు రాజేంద్రప్రసాద్



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, సినీపరిశ్రమలో వారికి మంచి అవకాశాలు రావాలని కోరుకున్నట్లు సినీనటుడు రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రజలకు శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చారు.

వార్త


క్రమశిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.

-తిరుక్కురళ్

# మనిషి దోషమే!

జలం జీవనాధారం. నీరు ఎక్కడ ఉంటే అక్కడ జీవం ఉంటుంది. అందుకే ఎప్పుడూ ఎడతెగక పారు ఏరు ఉన్న చోటనే ఎంపిక చేసుకొని నివాసం ఉండమన్నాడు సుమతీ శతకకారుడు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా సురక్షితమైన మంచినీరు నేటికీ దేశప్రజలందరికి అందివ్వలేకపోతున్నారు. వేసవి వస్తుందంటే మంచినీటి సమస్య ముంచుకొస్తుందని ఆందోళన చెందడం పరిపాటిగా మారిపోయింది. సాగు నీటి సంగతి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి గోదావరి, కృష్ణ లాంటి జీవనదులతోపాటు ఉపనదులు, చిన్న,చితక నదులు దాదాపు నలభైవరకు ఉన్నాయి.కానీ ప్రాణపదమైన నీటిని కాపాడుకొని సక్రమంగా వినియోగించుకోలేకపోతున్నాం. ఇప్పటికీ యేటా లక్షలాది ఎకరాల సాగుకు సరిపోయే నీరు నిరుపయోగంగా సముద్రం పాలవుతున్నది. మరొక పక్క వర్షాకాలంలో కొన్నిప్రాంతాలు నగరాలను, గ్రామాలను ముంపునకు గురి చేసి ప్రాణాల మీదకు తెస్తున్నది. ప్రతి వానాకాలంలో వరదముంపు అనేక ప్రాంతాలకు భారీ నష్టం చేకూరుస్తున్నది. ఈసారి తెలుగు రాష్ట్రాలే కాదు దేశవ్యాప్తంగా మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చేపరిస్థితులున్నట్లు కన్పిస్తున్నాయి. దేశంలో దాదాపు నూటయాభైకిపైగా జలాశయాల్లో నీరు అడుగం టినట్లు వార్తలు అందుతున్నాయి. రెండువందల ఇరవైఒక్క జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడమే నీటి సమస్య తీవ్రరూపం దాల్చడానికి కారణమని చెప్తున్నారు. కేంద్ర జలసంఘం పర్యవేక్షిస్తున్న నలభైరెండు జలాశయాల్లో కేవలం ముప్పైఏడుశాతం మాత్రమే నీరు మిగిలి ఉందని అధికార లెక్కలే చెబుతున్నాయి. గత యేడాది కన్నా ఇరవైతొమ్మిది శాతం, పదేళ్ల సగటు కన్నా పదహారు శాతం తక్కువగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఏదో కొన్ని ప్రాంతాల్లో తప్ప చిన్ననీటి వనరులన్నీ బోసిపోయాయి. గతంలో ఈ చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. తెలుగు రాష్ట్రాల చరిత్ర పరిశీలించినా కాకతీయులు కానీ, విజయనగరాధీశులు శ్రీకృష్ణ దేవరాయుల కాలం నుండి సాగునీటి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు అగ్రతాంబూలం ఇచ్చారనే చెప్పొచ్చు. వాననీటిని వృధాగా పోనీయకుండా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమబద్ధీకరణ ద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న చిన్న కుంటలు ఏర్పాటు చేయడం, అవి నిండితే అలుగు ద్వారా నీటిని మరో కుంటలోకి ఇలా వరుస కుంటలు, చెరువులు ఏర్పాటు చేశారు. వర్షాల వల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న, పెద్ద చెరువులను నిర్మించారు. వరంగల్ జిల్లాలోని రామప్ప, పాకాల, లక్నవరం,అలాగే ఖమ్మంజిల్లాలోని పాలేరు, ఆంధ్రప్రదేశ్‌లోని కంభం తదితర చెరువులను ఇందుకు ఉదహరించవచ్చు. ఇలా రాజుల కాలంలోనూ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ కాలంలోనూ తెలుగు రాష్ట్రాల్లో వేలాది చిన్ననీటి వనరులను ఏర్పాటు చేశారు. అవి తెగిపోయి గండ్లు పడినా ఎప్పటి కప్పుడు మరమ్మతులు చేస్తూ పూడికలు తీయిస్తూ అందులోనూ ఆ చెరువుల కింద ఉన్న ఆయకట్టు రైతులను భాగస్వాములను చేస్తూ నీటి వనరులను కాపాడుకునే వారు. మొత్తంమీద నాటి పాలకులు సాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారనేది ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో సజీవ సాక్ష్యాలుగా మిగిలి ఉన్న వేలాది చిన్ననీటి వనరులు స్పష్టం చేస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొంత మేరకు ప్రాముఖ్యత ఇచ్చినా ముఖ్యంగా 1980 తర్వాత తగ్గిపోయిందని చెప్పొచ్చు. కానీ ఇవి రానురాను తగ్గిపోయి రికార్డుల్లో ఉన్న చిన్ననీటి వనరులకు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ చెరువులకు వ్యత్యాసం పెరిగిపోయింది. ఇలా చిన్ననీటి వనరులు అదృశ్యం కావడానికి ప్రభుత్వ విధానాలే కారణం. కుంటలు, చెరువులు, లోతట్టు భూములు నిరుపేదలకు సాగుకు అనుమతి ఇవ్వడం ద్వారా వారికి జీవనోపాధి, ఇటు ఉత్పత్తులు పెరుగుతాయనే ఆలోచనకు అనుగుణంగా శిఖం భూములకు ఏక్‌సాల్ పట్టాలు ఇచ్చినట్లు అధికార వర్గాలు వివరించినా ముఖ్యంగా భూగర్భజలాల విషయంలో అనూహ్యంగా నష్టపోవాల్సి వచ్చింది. జనావాసాలు విస్తరించే కొద్దీకుంటల స్థానంలో ప్లాట్ల నిర్మాణం ఆరంభమయ్యాయి. ఫలితంగా వేలాది చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. మరొక పక్క భూగర్భజలాల వాడకం పెరగడం, కుంటలు కనుమరుగు కావడంతో భూగర్భ జలాలు అడుగంటి నీటికొరత తీవ్రమైపోతున్నది. ముఖ్యంగా వేసవిలో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. మార్చి చివరినాటికే తెలుగురాష్ట్రాల్లో మంచినీటికి కటకట ఆరంభమైంది. తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది రూపాయల మంచినీటి వ్యాపారం జరుగుతున్నది. ఇదియేడాది యేడాదికి పెరిగిపోతున్నది. ఈ వ్యాపారం ఇప్పుడు నగరాలు, పట్టణాలకే కాక మండల కేంద్రాలు, గ్రామాలు, శివారు ప్రాంతాలకు కూడా విస్తరించింది. ఏ కోణంలో చూసినా మంచినీటి పరిస్థితి రానురాను క్లిష్టంగా మారిపోతున్నది. భూగర్భజలాలమట్టాలు తగ్గడం మానవాళికి ఏమాత్రం క్షేమం కాదు. మరొకపక్క లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల నుండి పొంగిపొర్లి యేటా వృధాగా సముద్రం పాలవుతున్నది.నీటి వృధాను కూడా అదుపు చేయలేకపోతున్నారు. పాలకులు చిత్తశుద్ధితో మంచినీటి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రజల్లో అవగాహన పెంచాలి. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాలి.

ఒక ఎదురుదెబ్బ తగిలినంత మాత్రాన సాధించదలచుకున్న ప్రయోజనం నుంచి వెనకంజ వేయవద్దు.



షేక్‌స్పియర్

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### ఓటు వేయడం తప్పనిసరి

త్వరలో జరగనున్న పోలింగ్‌లో పాల్గొనే తొలిసారి ఓటు వేసే ఓటర్లుకీలకం కానున్నారు. ఓటువేయనున్న మొత్తం ఓటర్ల సంఖ్య 97.8 కోట్లు. కాగా అందులో కొత్త ఓటర్లే 1.90 కోట్లు ఉన్నారు. దీనిని బట్టి చూస్తే తొలిసారి ఓటు వేసే యువభారతం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయనున్నారని తెలుస్తోంది.తొలిసారి ఓటుహక్కు పొందిన యువత తమఓట్లను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ నాయకులను పార్లమెంటుకు ఎన్నుకొని 18వ లోక్‌సభకు పంపించడం ద్వారా తమ కోరికలు, ఆశయాలు నెరవేర్చే నాయకులను ఎన్నుకోగలిగితే ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య దేశంగానిలువవచ్చు. కాబట్టి యువత స్తబ్దత వీడి వచ్చే ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పెరుగుతున్న యాచక వృత్తి

రోజురోజుకు యాచక వృత్తిలోకి యధేచ్ఛగా ప్రవేశిస్తున్నారు. అన్ని అంగాలు సక్రమంగా ఉన్నప్పటికీ చాలా మంది బిచ్చం ఎత్తుతున్నారు. ఇలా బిచ్చగాళ్ల మాదిరి చాలా మంది అవతా రం ఎత్తుతున్నారు. ఈ వృత్తిలోకి వస్తున్న వారిని అధికారులు ప్రత్యేక నిఘాలో ఉంచాలి. అన్ని అంగాలు సక్రమంగా ఉన్న వారు ఈ వృత్తిలో ఉండకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలి. ఈవృత్తిని కొద్దిమంది మానేసి స్వయం కృషితో బతికితే చాలా బాగుగా ఉంటుంది. ఏకారణం లేకుండా ఎవరు కూడా యాచకవృత్తిలోకి రాకుండా సంబంధిత అధికారులు చూడాలి.

-బి.అరుణ, గద్వాలజిల్లా

### ఉపాధి కల్పించాలి

వివిధ నేరాలు చేసి కారాగారాల్లో శిక్షను అనుభవిస్తోన్న ఖైదీల పరిస్థితి ప్రస్తుతం చాలా దయనీయంగా మారింది. పోలీసు అధికారులు అనవసరంగా వ్యక్తులను అరెస్ట్ చేయరాదని,మేజిస్ట్రేట్లు, ప్రాథమిక విచారణ జరపకుండా రిమాండ్‌విధించరాదని పేర్కొంది.కానీఇవేవి మనదేశంలో ఉన్న జైళ్లల్లో అమలు కావడం లేదు.అలాగే వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో ఉపాధి కల్పించే అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడం, దూరవిద్య విధానంలో విద్యార్హతలు సాధించేలా ప్రోత్సహించాలి.

-ఎన్.రాజేష్, శంషాబాద్

### ఎవరు మంచివారు? ఎవరు చెడ్డవారు!

కొందరి మొహాల్లో అసలు నవ్వేకనబడదు. నవ్వటం అంటే ఏంటోతెలియని వారుఎప్పుడూ మోహంమాడ్చుకొని ఉంటారు. ఇంకొందరు తమ మొహంలో కోపాన్ని కనబరుస్తూ దగ్గరికి వెళితే కొడతారేమో అన్నట్టుగా ఉంటారు. మరికొందరు భారీ శరీరంతో బారెడు గడ్డం మీసాలతో కఠినమైన చూపులతో కసాయి కనకయ్యల్లా సినిమాల్లో విలన్ పక్కన ఉండే రౌడీ, గుండాల్లా ఉంటారు. ఇలాంటి వారే కాక చూడ్డానికి అందంగా, మంచివారిలాగా మొహంపై చక్కని చిరునవ్వుతో సంస్కారవంతులుగా కొందరు ఉంటారు. ఇలాంటి మొహాలలోని భావాలని, ఆకారాలని చూసి వారుమంచివారో, చెడ్డవారో అనుకోకూడదు. ఓటు వేయడానికి ఇవేమీ కాదు అనర్హం.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ధూమపానాన్ని నిషేధించాలి

ఈ మధ్యకాలంలో ధూమపానం, మద్యం, గుట్కా, గంజాయి దురలవాట్లకు లోనైన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా యువత ఈ దురలవాట్లకు బలై తమ ఆరోగ్యాలను, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. యువత ఒకరిని చూసి మరొకరు ఈ అలవాట్లను నేర్చుకుంటున్నారు. ఇదో ఫ్యాషన్‌గా తయారైంది. ఈదురలవాట్లను తగ్గించేందుకు మార్కెట్‌లోకి గుట్కా, గంజాయి ఇతరమత్తు పదార్థాలను నిషేధించాలి. ప్రభుత్వం నిషేధించినా కొన్ని చోట్ల అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికడితే తప్ప ఈ మత్తు పదార్థాల నుండి యువతను దూరం చేయలేం.

-టి. రమణ, అక్కరాపల్లి

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

మనిషి జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంత కం కలిగిస్తున్నవాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబులు, యుద్ధ సామాగ్రి తయారీలో వినిపించే ఘోర మైన శబ్దాలు, ఇవన్నీ కాకుండా మనిషి రోడ్డు మీద ప్రయా ణించాలంటే వాహనాల సైలెన్సర్లరోద,చాలాప్రదేశాల్లో ఎయి ర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించు కోవడంలేదు. శబ్దకాలుష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు.

-జి. వేణు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాజకీయ చక్ర'బంధం'లో దేవాలయాలు

**ధర్మకర్త అనే పదవి ఎంతపవిత్రమైందో, ఎంత ఉన్నతమైందో బాధ్యతాయుతమైందో చెప్పడం కోసమే ఈ కథ గుర్తుచేయాల్సి వచ్చింది. ఇది కథే అయినా ఇందులో ఉదత్తమైన నీతి ఉంది. దేవుని ఆస్తుల పట్ల ధర్మకర్తలు అనేవారు ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నది. చేతికి అంటిన నూనె తలకు రాసుకున్నందుకే కుక్క జన్మ సంప్రాప్తిస్తే దేవుడి సొమ్మును అక్రమంగా భోంచేసేవారికి కోట్లాదిరూపాయల దేవాలయ ఆస్తులను దిగమింగేవారు ఎంతటి హీనజన్మ ఎత్తుతారో ఊహించుకోవచ్చు. ఇప్పటికే దేవాలయ వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు, విరాళాలు, దానాలు, ముడుపులు, సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒకసారి విజ్ఞప్తితో ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతికి మారుపేరుగా, భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదారణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక, కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా మిగిలిపోతున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయవ్యవస్థ పతనం మొదలైందని చెప్పొచ్చు.గతంలో ఎన్నో విదేశీ దాడులు ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్ల ఇప్పుడు స్వజనుల దోపిడీల నుండి బయటపడలేకపోతున్నారు. ఆస్తులను స్వాహా చేయడమే కాదు, హుండీలకు కూడా కన్నం పెడుతున్నారు. వందలాది సంవత్సరాల చరిత్రగల అపురూప శిల్పకళ ఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్త నిధుల కోసం మరొకపక్క నిరాటంకంగా తవ్వకాలు జరుగుతున్నాయి.ఇంత జరుగుతున్నా దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయ శాఖ అవసరం మేరకు పటిష్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం.దేవాలయాలకు చెందిన భూములెన్ని? అవి ఎవరి ఆధీనంలో ఉన్నాయి?వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర అంశాల విషయంలో స్పష్టత లేదు. ఎన్నో దేవాలయ భూములకు సంబంధించి వివాదాలు దశాబ్దాల తరబడి న్యాయస్థానాల్లో నడుస్తున్నాయి. మూడేళ్ల క్రితం ఒక కేసు విషయంలో విచారణ చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం దేవాలయాలకు దాత లిచ్చిన భూములకు దేవుడే యజమాని అంటూ పూజారికి ఎలాంటి యాజమాన్యపు హక్కులుండవని స్పష్టమైన తీర్పు వెల్లడించింది. ఆలయాల ఆస్తులు కొందరు పూజారులు అనధికారికంగా విక్రయించకుండా ఉండేలా మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆ మధ్య ఆదేశాలు ఇచ్చింది.ఆలయ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల నుంచి పూజారి పేరు తొలగించాలని రెండు సర్క్యులర్లను కూడా మధ్యప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది. దీనిపై కొందరు ఆ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లగా ఆ ఆదేశాలను కొట్టివేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ విచారణ చేసిన జస్టిస్ హేమంత్ గుప్త,జస్టిస్ ఎ.ఎస్ బోపన్నలతో కూడిన ధర్మాసనంఆలయ భూములకు యాజమాని దేవుడేనని స్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి రికార్డుల్లో ఓనర్‌షిప్ కాలంలో దేవుడి పేరు మాత్రమే ఉండాలని అలాగే అనుభవదారు కాలంలో కూడా దేవుడిపేరే ఉండాలంటూ తీర్పు చెప్పింది.ఆ తీర్పు ఆధారంగా గతంలో తెలంగాణ ప్రభుత్వం ఆదిశలో అడుగులు వేసి ఆలయ భూములకు దేవుడి పేరిట పట్టాదారు పాసుపుస్తకం రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పును పరిగణనలోకి తీసుకొని ఆనాటి దేవాదాయ శాఖామంత్రి ఆలయ భూముల పరిరక్షణ కోసం వాటిని ధరణి వెబ్‌సైట్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత జాబితాలో చేర్చాలని సూచించారు. దాదాపు రెండువేల ఆరువందల ఎకరాలకుపైగా భూమిని దేవుళ్లపేరుపై మార్చగలిగారు. కానీ కారణాలేమిటో,కారకులెవరో కానీ ఆ తర్వాత ఆ కార్యక్రమం అంత సజావుగా జరగడం లేదు. దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు పటిష్టమైన చట్టంలేదనే చెప్పొచ్చు. గతంలోకి వెళ్లితే దేవుళ్ల ఆస్తును కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసుకునేందుకు అధ్యయనం చేసి ఎంతో ముందుచూపుతో మనపెద్దలు ధర్మకర్తల వ్యవస్థ

### ఒక్క మాట

ను ఏనాడో ఏర్పరిచారు.ఎలాంటి జీతభత్యాలు,లాభాపేక్షలు ఆశించకుండా దేవుడిసేవలో తరించాలనుకునే ఆశయాలున్న వారిని, భూవిరాళం సమర్పించుకునేవారిని ధర్మకర్తలుగా నియమించేవారు.వారు ఎంతో నీతినియమలు, నియమనిష్టలతో, భక్తి విశ్వాసాలతో, సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో అనుకరణీయంగా, ఆదర్శంగా ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామరాజకీయాలు చోటు చేసుకోవడంతో ఆ ప్రభావం దేవాలయ వ్యవస్థపై కూడా పడింది. వ్యక్తిగత గుణాలు, దైవచింతన వంటివి పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయయులను, కార్యకర్తలను ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభమైనప్పటి నుండి దేవాలయవ్యవస్థ పతనం ఆరంభమైందని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని తమ పరపతి పెంచుకునేవారు కొందరైతే, మరికొందరు ఆదాయవనరులుగా మార్చుకుంటున్నారు. దేవుడి భూములను ఆక్రమించుకొని స్వాహా చేసిన పెద్దలెందరో ఉన్నారు. కోట్లాది రూపాయల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమైపోయాయి. ధర్మకర్తల మండలి గురించి త్రేతాయుగం నాటి కథను ప్రస్తావించాల్సిన అవసరం ఉందేమోననిపిస్తున్నది. రావణ సంహరణ అనంతరం రాముడు ప్రజారంజకంగా పాలిస్తున్న కాలంలో రాజసభకు ఒక శునకం వచ్చి తన కాలిని సేనాధిపతి విరగగొట్టాడని ఫిర్యాదు చేసింది. దానిపై నిజనిర్ధారణ చేసి న్యాయం చేయాల్సిందిగా తన నమ్మిన బంటు ఆంజనేయ స్వామిని (వన్‌మెన్ కమిషన్) శ్రీరాముడు ఆదేశించాడు. ఆంజనేయుడు సంఘటనాస్థలానికి వెళ్లి విచారణ జరిపాడు. ఆపదలో ఉన్నవారిని కాపాడమనే రాజాజ్ఞా అమలు చేయడానికి తాను తొందరలో వెళ్తున్నానని ఆ సమయంలో రోడ్డుపై పడుకున్న కుక్కను పక్కకు జరగమని అభ్యర్థించినా లేవలేదని, ప్రధాని పక్కనుండి తీసుకువెళ్లే సమయంలో ఓ చక్రం శునకం కాలిమీదనుంచి పోయిందని, ఇందులో తాను కావాలని తప్పుచేయలేదని సేనాధిపతి తన వాదనను వినిపించాడు. అయితే అనారోగ్యం కారణంగా తాను లేవలేని పరిస్థితిలో ఉన్నానని శునకం ప్రతివాదనను విన్న ఆంజనేయుడు జరిగింది పొరపాటేనని, అందుకు శునకానికి వెయ్యి బంగారు నాణాలు సేనాధిపతి ఇవ్వాలని ఆంజనేయస్వామి కమిషన్ తీర్పు వెల్లడించింది. ఈ తీర్పుతో ఏకీభవించని శునకం సుప్రీంకోర్టు (శ్రీరాముని కోర్టు)కు అప్పీలు చేసింది. కుక్కవాదనను విన్న శ్రీరాముడు శునకం బంగారు నాణాలు ఏమి చేసుకుంటుందని, దాని కాలు పూర్తిగా నయమయ్యేవరకు సేనాధిపతి స్వయంగా సేవలు అందించాలని తీర్పు చెప్పారు.దానికి కూడా శునకం ఇదేమి తీర్పు అంటూ పెదవి విరిచింది.ఇంకేమి శిక్ష వేయమంటావు?ఉరి వేయమంటావా?అని రాముడు ప్రశ్నించడంతో ఉరికూడా చిన్న శిక్షే అంటూ ఆ కుక్క బదులివ్వడంతో శ్రీరామచంద్రమూర్తి విస్తుపోయారు. తన కోర్టులో ఉన్న శిక్షల్లో అతిపెద్దది ఉరిశిక్ష మాత్రమేనని,అంతకంటే పెద్ద శిక్షేమీ లేదని, ఉంటే చెప్పు, ధర్మబద్ధమైతే తప్పకుండా వేస్తామని హామీ ఇచ్చారు. అయోధ్య శివారులో దేవాలయానికి ఈ సేనాధిపతిని ధర్మకర్తగా వేయండని అభ్యర్థించింది. ఇచ్చిన మాట ప్రకారం శిక్షవేసిన అనంతరం అలాంటి కోరిక ఎందుకు కోరావని,అందులో ఆంతర్యమేమిటని రాముడుశునకాన్ని ప్రశ్నించాడు. తాను గత జన్మలో అదే ఆలయ ధర్మకర్తనని, విధి నిర్వహణలో ప్రతిరోజూ సాయంత్రం దేవాలయంలో దీపారాధాన చేయాల్సిన బాధ్యత తనకు అప్పగించారని, ప్రమిదలో నూనె పోసేటప్పుడు చేతులకు నూనె అంటేదని, ఆ నూనె గోడలకు పూస్తే మరకలు అవుతాయనే ఉద్దేశ్యంతో తన తలకు రాసుకునేవాడినని,దేవుడి నూనె తలకు పూసుకున్న పాపానికి పరిహారంగా ఇప్పుడు తనకు ఈ జన్మ సంప్రాప్తించిందని కుక్క వివరించింది. ధర్మకర్త అనే పదవి ఎంత పవిత్రమైందో,ఎంత ఉన్నతమైందో బాధ్యతాయుతమైందో చెప్పడం కోసమే ఈ కథ గుర్తుచేయాల్సి వచ్చింది. ఇది కథే అయినా ఇందులో ఉదాతమైన నీతి ఉంది. దేవుని ఆస్తుల పట్ల ధర్మకర్తలు అనేవారు ఎలా ఉండాలో స్పష్టం చేస్తున్నది. చేతికి అంటిన నూనె తలకు రాసుకున్నందుకే కుక్క జన్మ సంప్రాప్తిస్తే దేవుడి సొమ్మును అక్రమంగా భోం చేసేవారికి కోట్లాదిరూపాయల దేవాలయ ఆస్తులను దిగమిం గేవారు ఎంతటి హీనజన్మ ఎత్తుతారో ఊహించుకోవచ్చు. ఇప్పటికే దేవాలయ వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు, విరాళాలు, దానాలు, ముడుపులు, సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒకసారి విజ్ఞప్తితో ఆలోచించాలి.

# మత్తుకు చిత్తవుతున్న యువత

గడప రఘుపతిరావు

ఉడుకు రక్తం, ఉక్కు నరాలతో ఉరకలెత్తే యువతరమే ఏ దేశానికైనా సహజ వనరులను మించిన బలమైనసంపద. యువత ఆరోగ్యంగా, పటిష్టంగా సక్రమమైన మార్గంలో ఉన్నప్పుడు ఆ దేశం అభివృద్ధి సాధించడం చాలా సులభం.మన దేశంతోపాటు ప్రపంచంలో అభివృద్ధి చెందిన,అభివృద్ధి చెందుతున్న దేశాలను తీసుకుంటే ఎక్కడైనా యువతరానిదే కీలక పాత్ర. అధిక శాతం యువ జనాభాతో ప్రపంచంలోనే నవ యువదేశంగా కీర్తించబడుతున్న మనదేశం అభివృద్ధి దిశగా సాగుతోంది. అయితే అద్భుతాలను సృష్టించాల్సిన ఈ యువశక్తిఇప్పుడు మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాల బారినపడి నిర్వీర్యంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా విద్యార్థి దశలో చెడువ్యసనాల బారినపడి, యువకులు, తమ బంగారు భవిష్యత్తును నాశనంచేసుకుంటున్నారు.కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో విచ్చలవిడిగా దొరుకుతున్న డ్రగ్స్, పెరిగిపోతున్న 'మద్యం' అలవాటు, వారి జీవిత గమ్యాన్ని పతనంవైపు నడిపిస్తున్నాయి. ఈమధ్య హైస్కూల్ స్థాయి విద్యార్థులు కూడా గంజాయికి అలవాటుపడ్డారనే వార్తను చూస్తే భావిభారత పౌరులుగా ఎదగాల్సిన యువతరం ఎటువైపు వెళుతుందో తెలియని పరిస్థితి ఉంది. మన తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలో ఇప్పుడుఅందరినీ ఆందోళనకు గురిచేస్తున్న విషయం'డ్రగ్స్' మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటేవీటికి అధిక శాతం మంది 'విద్యార్థులు' బానిసలుగా మారటం. సరదాగా స్నేహితులతో మొదలు పెట్టిన ఈ అలవాటు చివరకు వారిని బానిసలుగా మార్చి, పరువు ప్రతిష్టలను తీసి అర్థాంతరంగా జీవితాన్ని కోల్పోయే పరిస్థితికి తీసుకువస్తుంది. విద్యార్థులకు యువకులకు డ్రగ్స్‌ను మొదట తక్కువధరలో ఇచ్చి, అలవాటు అయిన తర్వాత ఎక్కువ ధరలకు అమ్మడంతో వాటిని కొనే స్తోమత లేక దొంగతనాలకు అలవాటుపడి అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించడానికి ప్రయత్నించి కటకటాల పాలైపోతున్నారు కొందరు యువకులు. కొన్నేళ్ల క్రితం వరకూ హైదరాబాద్ లాంటి పట్టణాలలో, కొన్ని విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితమైన డ్రగ్స్‌భూతం ఇప్పుడు శరవేగంగా విస్తరించి పట్నం నుండి పల్లెలకు విస్తరించింది. ధనవంతులు, గ్లామర్ ఫీల్డ్‌లో ఉన్నవారికి, విశ్వవిద్యాలయాల్లో కొంత మందికి పరిమితమైన ఈ డ్రగ్స్ సంస్కృతి, గ్రామాల్లోకి, పాఠశాల విద్యార్థుల వరకు రావడమే అందరికీ ఆందోళన కలిగిస్తోంది. ఈ మధ్య గ్రామాల్లో కొందరు విద్యార్థులు గంజాయి సేవిస్తూ, అమ్ముతూ పోలీసులకు చిక్కడంతో డ్రగ్స్ వినియోగంతోపాటు గంజాయి వాడకమూ అధికంగా పెరిగిందనే అసలు విషయం బయటపడింది. కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూరకంగానే విద్యార్థులకు డ్రగ్స్ అలవాటు చేయిస్తున్నారని, ఇటువంటి వాళ్ల వలలో చిక్కుకోకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలనీ తల్లిదండ్రులుకూడా ఎప్పటికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండడంవల్ల కొంతవరకైనా అరికట్టవచ్చునినిపుణులు అంటున్నారు. ఒక విద్యార్థి ఇంటినుంచి బయటకు వెళ్లిన దగ్గరనుంచి స్కూల్లో అతనేం చేస్తున్నాడు?స్నేహితులు ఎలాంటివారు? బయట ఏం చేస్తున్నాడు? ఇలాంటి విషయాలను తల్లిదండ్రులు అప్పుడప్పుడూ ఒక కంట కనిపెడుతూఉండాలి. పిల్లలపై నమ్మకం ఉంచడం ముఖ్యమేకానీ, పూర్తిగా పర్యవేక్షణ లేకుండా ఉండటం మంచిది కాదు. పిల్లలకుకష్టాలు తెలియకూడదని, అడిగిన వెంటనే, బైక్, పాకెట్‌మనీ ఇవ్వడంవల్ల విలాసవం తమైన లైఫ్ స్టైల్‌కు అలవాటు పడి, చాలా మంది విద్యార్థులు మరింత ఆనందంకోసం డ్రగ్స్, మద్యపానం, గంజాయి వంటి వాటికి బానిసలుగా మారుతున్నారు.ప్రస్తుత సమాజంలోవిద్యార్థులు, తల్లిదండ్రులు ప్రతీ క్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక చిన్న తప్పు అందమైన జీవితాన్ని నాశనం చేయకుండా ఉండాలంటే గంజాయి డ్రగ్స్, మద్యపానం వంటి వాటిని దగ్గరకు రానీయకూడదు.

# ముంపు నిర్వాసితులకు న్యాయం చేయండి!

పులిరాజు

రాష్ట్ర రాజకీయం గత నాలుగు నెలలుగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారెజ్ (లక్ష్మీబ్యారేజ్) చుట్టూ తిరుగుతుంది. కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ చైర్మన్‌గా అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఎన్‌డిఎస్‌ఎల (నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ) వేసి దర్యాప్తునకు ఆదేశించింది ప్రభుత్వం. మేడిగడ్డ డ్యామ్, రోడ్డు 19,20,21 పిల్లర్లు పగుళ్లు రావడంతో ప్రమాదాన్ని ముందే గమనించిన ప్రభుత్వం అందులో ఉన్ననీళ్లను కిందికి వదిలిపెట్టిన సంగతి అందరికీ తెలిసిందే. సుమారు 1850కోట్లతో నిర్మించిన మేడిగడ్డ బ్యారెజ్‌పగుళ్లు రావడం చాలా బాధాకరం. చాలా పెద్ద ఆర్థికపరమైన నష్టం కూడా. నదిపైన నిర్మించిన ఏ ప్రాజెక్టు అయినా ప్రమాదం ఏర్పడితే అందులో నీటిని నదిలోకి వదిలిపెట్టి,కొంత ప్రమాదం నుంచి బయటపడవచ్చు. కొంత సమయం తర్వాత దానిని పునర్నిర్మించుకోవచ్చు.ఆ నిర్మాణంతో కొంత ఆర్థిక పరమైన నష్టం ఏర్పడుతుంది. కానీ గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతోనదులతో సంబంధం లేకుండా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్, గౌరవెల్లి ప్రాజెక్టు, అంతగిరి ప్రాజెక్టు మొదలైనవి నిర్మించడం జరిగింది. మేడిగడ్డ ప్రాజెక్టు లాగా భూమి మీద నిర్మించిన రిజర్వాయర్లకు జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే ఎంత నష్టం వాటిల్లుతుందో ఊహకందదు. గజ్వేల్ సమీపంలో నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితులకు ఆర్/ఆర్ కాలనీలో ఇండ్లునాణ్యతకు ఆమడదూరంలో నిర్మించి నిర్వాసితులకు ఇస్తే వర్షం పడినప్పుడల్లా ఎప్పుడు కూలిపోయి చనిపోతామో అని బిక్కుబిక్కుమంటూ నిర్వాసిత ప్రజలు కాలం వెళ్లదీస్తున్నారు. సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇండ్లు నిర్మించి చేతులు దులుపుకున్నారు. ఆఇండ్లు ఎప్పుడు కూలిపోతాయా అని భయపడుతున్నారు. అన్ని రిజర్వాయర్ ముంపు గ్రామాల్లో ప్యాకేజీలో, స్ట్రక్చర్ వ్యాల్యూ, ఇండ్ల కేటాయింపు, ఓపెన్ ప్లాట్ల పంపిణీలో ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు కోట్ల రూపాయలు చేతులు మారినట్లు నిర్వాసిత గ్రామ ప్రజలు అంటున్నారు. కాబట్టి కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ఆర్ఆర్ కాలనీ ఇండ్ల నిర్మాణం, ఇండ్ల పంపిణీ, స్ట్రక్చర్ వ్యాల్యూ పంపిణీ, ఓపెన్ ప్లాట్ల పంపిణీపైన కూడా సిబిఐ చేత దర్యాప్తు చేయించి నిజమైన లబ్ధిదారులకు న్యాయంచేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో వివిధరిజర్వాయర్ల నిర్మాణంలో గ్రామాలను, ఆప్రజల అస్తిత్వాన్ని,అడ్రస్సును కోల్పోయిన నిర్వాసితులు చెట్టుకు ఒకరు పుట్టకొకరుగా చెదిరిపోయి ఊరు కాని ఊర్లలో బిక్కుబిక్కుమంటూ కూలీలుగా మారి జీవిస్తు



న్నారు. గత ప్రభుత్వం చాలా సందర్భాల్లో నిర్వాసితులు చేసిన త్యాగం వెలకట్టలేనిది. వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి వరకు అటెండర్ నుండి ఐఎస్ ఆఫీసర్ వరకుఅన్నారు. నిర్వాసితులకున్యాయంగా రావాల్సిన పరిహారాలను అడిగితే ప్రభుత్వాధికారులు,రాజకీయ నాయకులు వారిఆస్తి నుండి వాటా అడిగినట్లుగా నిర్వాసితులను ఇప్పటికీ అవమానిస్తున్నారు. ఇప్పటికీ నిర్వాసిత ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. మల్లన్న సాగర్ భూములను 2016లో సేకరించిన ప్రభుత్వం ఇప్పటికి కూడా న్యాయంగా రావాల్సిన నష్టపరిహారం రాక ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నామని ముంపు గ్రామాల ప్రజలు ఏడుస్తున్నారు. ముఖ్యంగా సిద్ధిపేట జిల్లాలో సుమారు ముప్పైవేల ఎకరాల భూమిని సేకరించి నాలుగురిజర్వాయర్లను కట్టించారు.అందులో మల్లన్న సాగర్ 14 గ్రామాలు, కొండపోచమ్మ నాలుగు గ్రామాలు, గౌరవెల్లి ప్రాజెక్టు నాలుగు గ్రామాలు, రంగనాయక సాగర్ ఒక గ్రామంపూర్తిగా సుమారు 10వేలకుటుంబాలకున్యాయంగా రావలసిన నష్టపరిహారం ఇవ్వకుండా గత ప్రభుత్వం నమ్మించి బలవంతంగా పోలీసులను పెట్టించి వారి ఊర్లను ఖాళీ చేపించినారు.ఇప్పటికి కూడా ఆయా ముంపు గ్రామాల ప్రజలపైన కేసులు కొనసాగుతూనే ఉన్నాయి.మల్లన్న సాగర్ లాంటి రిజర్వాయర్లో బాధితులు వారికి న్యాయంగా రావలసిన నష్టపరిహారం కోసం కోర్టులో కేసులు పెడితే వారిని గత ప్రభుత్వం ద్రోహులుగా పరిగణించారు. అంతేకాకుండా రంగనాయక సాగర్,కొండపోచమ్మ సాగర్‌లో ఎకరాకు 12 లక్షల రూపాయల చొప్పునచెల్లించి,మల్లన్నసాగర్‌లో మాత్రం ఎకరాకు ఆరులక్షల రూపాయలు ప్రభుత్వంఇచ్చింది. భూమి విలువ కూడా సగానికిసగం తక్కువచేసి ఇచ్చిమల్లన్న సాగర్ నిర్వాసితులకు అన్యాయంచేసింది. అన్ని రిజర్వాయర్ల నిర్వాసిత కుటుంబాలకు ఆర్ఆర్ ప్యాకేజీలు, ఇండ్లు,ఇంటివెనకాల ఉన్న భూములకు, ఇంకా పరిహారం రావాల్సి ఉంది. అరవై ఐదు సంవత్సరాల నిండినఒంటరి మహిళలు ఒంటరి పురుషులకు ప్యాకేజీలు, అడుగులున్న ఇప్పటికీ ఇవ్వడం లేదు. నష్టపరిహారం రాక కొంతమంది మతిస్థిమితం కోల్పోయి వివిధ ప్రదేశాల్లో చనిపోయారు. కొంతమంది యువకులు మద్యానికి బానిసఅయ్యారు.గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో పరిధిలో ఆర్ఆర్ కాలనీలో నిర్మించిన అందులో గుడి, బడి,స్మశాసన వాటిక కూడా ఇప్పటికీ నిర్మించలేదంటే అతిశయోక్తికాదు. 2016జులైలో ఇప్పటి ముఖ్యమంత్రి మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన యేటిగడ్డ కిష్టాపూర్‌లో రెండు రోజులు ముంపు గ్రామాలకు సంఘీభావంగా ఆనాటి టిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రెండుపంటలు పండే భూములను తీసుకోవద్దని,ఒకవేళ ప్రభుత్వం గనుకభూములను తీసుకుంటే బహిరంగ మార్కెట్ ధరలు ప్రతిఎకరానికి ఇవ్వాలని నిరాహారదీక్ష చేశాడు.కాబట్టి అన్నిముంపు గ్రామాల బాధితులు మా బాధలన్నీ ముఖ్యమంత్రిగారికి తెలుసు కాబట్టి ఇప్పటికైనా న్యాయంగా రావలసిన పూర్తినష్టపరిహారం,కొండ పోచమ్మ,రంగనాయకసాగర్‌లో భూములకు 12లక్షలు చెల్లించిన విధంగా మల్లన్న సాగర్ భూములకు కూడా 12లక్షలు పరిహారం ముఖ్యమంత్రి ఇస్తారని,ముంపు గ్రామాల ప్రజలపైన పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేస్తారని, అన్ని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారని ఆశతో ఉన్నారు.

# అవసరమైతే అగ్నిపథ్ పథకాన్ని మార్చేస్తాం

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ, మార్చి 29:** భారత త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితం అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. అయితే ఈ పథకం తీసుకువచ్చిన కొత్తల్లో దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. అయినా వెనక్కి తగ్గని కేంద్రం ఎయిర్‌ఫోర్స్, నేవీ, ఆర్మీ విభాగాల్లో ఈ అగ్నిపథ్ స్కీమ్ కింద అగ్నివీరులను రిక్రూట్ చేసుకుంటోంది. అయితే మరికొన్ని రోజుల్లో దేశంలో సార్వత్రిక ఎన్నికల జరగనున్న వేళ అగిపథ్‌కు సంబంధించి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటనచేశారు. దేశ రక్షణ దళాల్లో యువతరం రావాల్సిన ప్రాధాన్యాన్ని వెల్లడించిన రాజ్‌నాథ్‌సింగ్ అగ్నివీర్ పథకాన్ని మరోసారి సమర్థిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే ఈ పథకాన్ని మార్చేందుకు సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ప్రస్తుతం అమలు చేస్తున్న అగ్నిపథ్ అగ్నివీర్ రిక్రూట్‌మెంట్స్‌లో అవసరమైతే మార్పులు చేసేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అగ్నిపథ్ స్కీం కింద సాయుధ దళాలకు ఎంపికైనా అగ్నివీరుల భవిష్యత్ కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. సైన్యంలో యువత ఉండాలని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఈ అగ్నివీర్ స్కీమ్ పట్ల ప్రస్తుత యువత ఉత్సాహంగా ఉందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. అగ్నివీరులు అంతా అత్యాధునిక టెక్నాలజీ కలిగి ఉన్నారని తాను నమ్ముతున్నట్లు రాజ్‌నాథ్ వివరించారు. ఈ అగ్నివీర్ పథకంలో భాగంగా అగ్నివీరుల భవిష్యత్‌ను సురక్షితంగా ఉంచేందుకు తాము అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. అవసరమైతే మరిన్ని మార్పులు చేసేందుకు కూడా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా అగ్నివీర్ పథకంలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్ది మరింత పటిష్టంగా తయారుచేస్తామని పేర్కొన్నారు. అయితే రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. దేశంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయిన అగ్నిపథ్ పథకానికి సంబంధించి రెండేళ్ల తరువాత ఇప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరగనున్న వేళ కేంద్రం ఈ ప్రకటన చేయడం ఎన్నికల గిమ్మిక్కే అని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ క్రమంలోనే ఈ ఎన్నికల్లో గెలిచి ఇండియా కూటమి అధికారంలోకి రాగానే తప్పకుండా అగ్నిపథ్ పథకాన్ని సమూలంగా మారుస్తామని తేల్చి చెప్పింది. త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం కేంద్రప్రభుత్వం 2022 జూన్‌లో అగ్నిపథ్ పథకాన్ని తీసుకు వచ్చింది. ఆ అగ్నిపథ్ పథకం కింద ఎంపికైన యువతీయువకులను అగ్నివీరులు అంటారు. వీరు కేవలం 4 సంవత్సరాల పాటు సర్వీసులో ఉంటారు. ఇందులోనే 6 నెలల శిక్షణా కాలంతో పాటు మూడున్నరేళ్లు ఉద్యోగం చేయాల్సి ఉంటుంది. 4 యేళ్ల తర్వాత సర్వీసు నుంచి పదవీ విరమణ పొంది అనంతరం సాయుధ దళాల్లోనే కొనసాగేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం అగ్నివీరులకు కల్పించారు. దీనిపై అప్పట్లో దేశవ్యాపనతంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు వ్యక్తం అయ్యాయి. అగ్నిపథ్ కింద ఎంపిక అయిన వారు కేవలం 4 ఏళ్ల సర్వీసులో ఉండాలంటూ కేంద్రం తీసుకువచ్చిన కొత్త విధానంపై త్రివిధ దళాల్లో చేరాలని సిద్ధం అవుతున్న యువత తీవ్ర ఆందోళనలు చేసింది.

## సౌత్ ఆఫ్రికాలో ఘోర బస్సు ప్రమాదం

# 8యేళ్ల చిన్నారి మినహా 45మంది మృతి



**కేప్‌టౌన్, మార్చి 29:** సౌత్ ఆఫ్రికాలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఉత్తర ప్రావిన్స్ లింపోపోలోని మమట్లకల సమీపంలో గురువారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో 45 మంది చనిపోయారని దేశ రవాణాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో ఒక్కరు తప్ప అందరూ మృతి చెందినట్లు ప్రకటించింది. బ్రిడ్జి మీద నుంచి వెళుతుండగా బస్సుపై డ్రైవర్ పట్టు కోల్పోయాడు. దీంతో తొలుత బ్రిడ్జి రెయిలింగ్‌ను ఢీకొట్టిన బస్సుపై నుంచి కింద పడిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 46మంది ప్రయాణిస్తుండగా, వీరిలో 8యేళ్ల ఒక్క చిన్నారి మాత్రం తీవ్రగాయాలతో బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బ్రిడ్జిపై నుంచి కింద పడి నేలను ఢీకొట్టిన తర్వాత బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. దీంతో ప్రమాదంలో మరణించిన కొందరి మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా మాడిపోయాయి. కొన్ని మృతదేహాలు శిథిలాల కింద చిక్కుకుపోగా మరికొన్ని చెల్లాచెదురుగా పడిపోయాయి. ఘటనా స్థలంలో రెస్క్యూ చర్యలు కొనసాగుతున్నాయి. బస్సు బోట్సువానా నుంచి మొరియా పట్టణానికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఘటన వివరాలను బోట్స్‌వానా అధ్యక్షుడితో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా పంచుకున్నారు. మృతుల కుటుంబాలకు ఇరుదేశాల అధ్యక్షులు సానుభూతి తెలిపారు. ఈస్టర్ వీకెండ్ నేపథ్యంలో వంతెనపై విపరీతమైన ట్రాఫిక్ ఉంటుందని స్థానిక యాంత్రాంగం తెలిపింది. ప్రయాణికులు వెళ్లాలనుకున్న జియాన్ చర్చ్ ఆ దేశంలో ఉన్న పెద్ద చర్చిల్లో ఒకటి.

# అనర్హత వేటుతో పతుల స్థానంలో సతుల పోటీ

## బీహార్ నేతల్లో పెరుగుతున్న అధికారదాహం

**పాట్నా, మార్చి 29:** బీహార్‌లో రాజకీయాలు వింత వింతపోకడలను పోలి ఉంటాయి. అధికారం కోల్పోకుండా ఉండేందుకు తమ సమీపబంధువులు, లేదా తమ జీవితభాగస్వాములను రంగంలోకి దించుతున్నారు. 27 ఏళ్లక్రితం బీహార్‌లో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ పశుగ్రాసం కుంభకోణంలో జైలుకువెళ్లాల్సి రావడంతో ఆయన స్థానంలో భార్య రబ్రీదేవిని ముఖ్యమంత్రిగా నియమించుకున్నారు. ఇపుడు బీహార్‌లో బాహుబలులుగా పేర్కొంటున్న ముగ్గురు శక్తివంతమైన నాయకులు తమ భార్యలను లోక్‌సభ బరిలోకి దించుతున్నారు. ఇప్పటికే పలువురు నాయకులు స్థానిక సంస్థల్లో తమ భార్యలను గెలిపించుకుని అధికారాలను వెలగబెడుతున్నారు. గ్రామ అధిపతులను ముఖియాస్‌గా పేర్కొంటుంటారు. వీరి స్థానంలో ముఖియా భర్తలుగా వీరిని పిలుస్తుంటారు. 1997 జులైలో జైలుకు వెళ్లేముందే లాలూ ప్రసాద్ తన భార్య రబ్రీదేవిని సీఎం సీటులో కూర్చోబెట్టారు. ఎనిమిదేళ్లపాటు ఆమె బీహార్‌ను పాలించిన తర్వాత 2005 అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు అధినేత నితీష్‌కుమార్ ఎన్డీయే భాగస్వామిగా ఆమె ప్రభుత్వాన్ని గద్దెదించి అధికారం చేపట్టారు. ప్రస్తుత బాహుబలులు అదే దారిలో తమ భార్యలు కూడా శక్తివంతులు కావాలని కోరుకుంటున్నారు.

మాఫియా డాన్‌గా మెలిగిన ఆనంద్‌మోహన్ సతీమణి లవ్లీ ఆనంద్ ఇప్పటికే ఎంపిగానే ఉన్నారు. ఇపుడు షియోహర్ నుంచి జెడియు టికెట్‌పై పోటీ చేస్తున్నారు. ఆనంద్ మోహన్ షియోహర్‌ను 1996, 1998 సం వత్సరాల్లో ప్రాతినిధ్యం వహించారు. అయితే 16 ఏళ్లపాటు జైలులో ఉన్న తర్వాత విడు దలయ్యారు. గోపాల్‌గంజ్ జిల్లామేజిస్ట్రేట్ జి.కృష్ణయ్య హత్య కేసులో ఆయన ప్రధాన నిందితుడగా జైలుకువెళ్లారు. ఆయన విడుదల కోసం నితీష్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం జైలు నియమావళిని సైతం మార్పులు చేసింది. అయినా కూడా మోహన్ ఎన్నికల్లో పోటీచేసేందుకు నిబంధనలు అనుమతించలేదు. రెండేళ్లకు పైబడిన శిక్ష ఉంటే ఆయన పోటీకి అనర్హులవుతారు. అదేనిబంధన వర్తింప చేసారు. మరో వ్యక్తి అవధేష్ మండల్. ఆయన భార్య భీమాభారతినిపూర్ణియాస్థానంనుంచి పోటీకి దించారు. ఆయన భార్య ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి పూర్ణియా లోక్‌సభ స్థానంలో ఆర్జేడి టికెట్‌పై పోటీచేస్తున్నారు. మండల్‌పై 12కిపైగా క్రిమినల్‌కేసులున్నాయి.

అలాగే మాజీ ఎమ్మెల్యే రమేష్ కుష్వాహా కూడా తన భార్య విజయలక్షినమదేవిని సివాన్ స్థానంనుంచి జెడియు టికెట్‌పై పోటీకి దించారు. సిపిఐఎంఎల్‌లో కొనసాగిన కుష్వాహా సివాన్ మాఫియా డాన్ ఎంపి మహ్మద్ షాబుద్దీన్‌పై కేసు రిజిస్టరుచేయిచడంతో గెలుగులోకి వచ్చారు. 1997లో జెఎన్‌యు విద్యార్థినేత చంద్రశేఖం ప్రసాద్ హత్యకేసులో షాబుద్దీన్ నిందితుడుగా ఉన్నారు. ఆతర్వాత కుష్వాహా ఆర్జేడీలో చేరారు. ఉపేంద్ర కుష్వాహా ఆధ్వర్యంలోని రాష్ట్రీయ లోక్‌మోర్చా, జెడియుల్లో కొనసాగిన తర్వాత కుష్వాహా ఆర్జేడిలో చేరారు. ప్రస్తుతం శివాన్‌కు లోక్‌సభ జెడియు నేత కవితాసింగ్ పోటీలో ఉన్నారు. మాఫియాడాన్‌గా రాజకీయాల్లోకి వచ్చిన అజయ్‌సింగ్ భార్యే కవితాసింగ్. అదేవిధంగా జాముయి స్థానానికిగాను ఆర్జేడీ నేత ముకేష్ యాదవ్ తనభార్య అర్చనారవిదాస్‌కు సీటు సాధించారు. ఎల్జేపి రామ్‌విలాస్ అభ్యర్థి అరుణ్‌భారతిని ఆమె ఎదుర్కొంటారు. పార్టీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్‌కు స్వయానా ఆయన బావమరిది. ఇక్కడ అర్చన స్థానిక, స్థానికేతర నినాదాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారు. అలాగే ఇక నవాడాలో కూడా శక్తిమంతునిగా కొనసాగుతున్న అశోక్ మహతో తన భార్య కుమారి అనితను ముంగేర్‌స్థానంనుంచి ఆర్జేడి టికెట్‌పై పోటీచేయిస్తున్నారు. ఇటీవలే మహతో అనితను వివాహం చేసుకున్నారు. 17 ఏళ్లపాటు జైలులో ఉన్న తర్వాత గత ఏడాదే ఆయన విడుదలయ్యారు. ఆయన పోటీకి అనర్హుడు కావడంతో తన భార్యను రంగంలోకి దించారు. ఇదే విధంగా ఇపుడు పతుల స్థానంలో సతులు బీహార్ రాజకీయ చిత్రంలో ఎక్కువ మంది కనిపిస్తుండటం విశేషం.



## జమ్మూ-శ్రీనగర్ హైవేపై ఘోర ప్రమాదం..

# క్యాబ్ కాలువలో పడి 10 మంది దుర్మరణం

**శ్రీనగర్, మార్చి 29:** జమ్మూకశ్మీర్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాంబన్ సమీపంలో క్యాబ్ కాలువలో పడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న 10 మంది మరణించారు. క్యాబ్ ప్రయాణికులతో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళ్తుండగా అదుపుతప్పి ప్రమాదానికి గురై కాలువలో పడిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు పోలీసులు. జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై రాంబన్ ప్రాంతంలోని బ్యాటురీ చష్మా సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న క్యాబ్ లోతైన గుంతలో పడిపోయింది. స్థానిక అధికారులకు ఈ సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, రాంబన్ నుంచి సివిల్ క్విక్ రెస్పాన్స్ టీమ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలువలోకి దిగిన బృందం సహాయక చర్యలు ప్రారంభించి మృతదేహాలను బయటకు తీశారు. మరోవైపు తెల్లవారుజాము నుంచే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభమైంది. ఇప్పటి వరకు 10 మంది మృత దేహాలను వెలికి తీశారు.

అయితే ఈ ప్రాం తం లో లోతైన కందకాలు, చీకటి, కుండపోత వర్షం కారణంగా రెస్క్యూ ఆపరేషన్ సవాలుగా మారు తోంది. మధ్యమధ్యలో కొంతసేపు సహాయక చర్యలు ఆగిపోయాయని తెలిసింది. రెస్క్యూ ఆపరేషన్‌లో అతిపెద్ద సమస్య వర్షం. దీని వల్ల రెస్క్యూ సిబ్బంది చాలా ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున 1.15 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం అందినట్లు పోలీసులు తెలిపారు.




# కేజ్రీవాల్ కోసం మెసేజ్‌లు పంపండి

## వాట్సాప్ నంబరు షేర్ చేసిన సతీమణి

**న్యూఢిల్లీ, మార్చి 29:** దేశంలో అత్యంత అవినీతి, నియంత శక్తులకు వ్యతిరేకంగా తన భర్త పోరాడుతున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత అన్నారు. ఆయనకు అండగా ఉండేందుకు ప్రజలందరి ఆశీర్వాదం కావాలని కోరారు. ఈ మేరకు మరో విడియో సందేశం విడుదల చేసిన ఆమె, వాట్సప్ ప్రచారాన్ని ప్రారంభించారు. 'నా భర్త నిజమైన దేశభక్తుడు. కోర్టులో నిల్చుని నిజానిజాలన్నీ బయటపెట్టాలంటే చాలా ధైర్యం కావాలి. ప్రస్తుతం ఆయన నియంశక్తులను సవాల్ చేస్తున్నారు. ఇప్పుడు మనమంతా ఆయనకు మద్దతుగా ఉండాల్సిన అవసరం ఉంది. అందుకే శుక్రవారం నుంచి మేం ప్రత్యేక డ్రైవ్ మొదలుపెడుతున్నాం. కేజ్రీవాల్ కోసం 8297324624 వాట్సప్ నంబరుకు మీ సందేశాలు పంపండి. అవన్నీ నేను ఆయనకు చేరవేస్తాను. మీ ప్రేమ, ఆశీర్వాదాలతో ఆయన ధైర్యంగా ఉంటారు' అని సునీత తన సందేశంలో వెల్లడించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయిన కేజ్రీవాల్‌ను గురువారం ఈడీ అధికారులు కోర్టులో హాజరుపర్చిన విషయం విదితమే. ఈ సందర్భంగా జడ్జి అనుమతితో సిఎం స్వయంగా తన వాదనలువినిపించారు. కేవలం నాలుగువాంగ్మూలాలతోనే తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. అటు సునీతకూడా గురువారం కోర్టుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తన భర్త ఆరోగ్యంబాగాలేదని, ఆయనను ఈడీ అధికారులు వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

### కేజ్రీవాల్ ఫోన్‌లోని ఎన్నికల వ్యూహాల కోసం..

#### ఇడి ప్రయత్నాలు: ఆతిశీ



**న్యూఢిల్లీ, మార్చి 29:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై ఢిల్లీ మంత్రి, ఆప్ నాయకురాలు ఆతిశీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ సంస్థ బిజెపి రాజకీయ ఆయుధంగా పనిచేస్తోందని దుయ్యబట్టారు. సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఫోన్ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ లోక్‌సభ ఎన్నికల వ్యూహాలను తెలుసుకోవాలని ఈడీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆతిశీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కేజ్రీవాల్ కస్టడీ పొడిగించాలని కోరుతూ ఈడీ గురువారం కోర్టులో వినిపించిన వాదనల గుర్తించి ప్రస్తావించారు. 'మనీలాండరింగ్ దర్యాప్తు జరుగుతున్న 'మద్యం విధానం' 2021-22 లో కొన్ని రోజులపాటు అమల్లో ఉంది. ఆ సమయంలో సిఎం ఉపయోగించిన ఫోన్ ఇప్పుడు లేదు. ప్రస్తుతం ఆయన వినియోగిస్తున్న మొబైల్‌ను కొన్ని నెలల క్రితమే తీసుకున్నారు. కానీ ఈకొత్త ఫోన్ పాస్‌వర్డ్‌లను ఈడీ అడుగుతోంది. దీన్ని బట్టి బిజెపి రాజకీయ ఆయుధంగా ఈడీ పనిచేస్తోందని రుజువైంది' అని ఆమె దుయ్యబట్టారు.

# బసీర్హాట్ బిజెపి అభ్యర్థి మహిళాకమిషన్‌కు ఫిర్యాదు

## వ్యక్తిగత గోప్యతకు టిఎంసి నేత భంగం కలిగించారని ఆరోపణ



**కోల్‌కత్తా మార్చి 29:** బెంగాల్‌లోని బసీర్హాట్ బిజెపి అభ్యర్థి రేఖాపాత్ర తనపై టిఎంసి నేతలుతన వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తూ వివరాలు వెల్లడించడంపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. తనపై టిఎంసి అభ్యర్థిగా పోటీచేస్తున్న దేబాంశు భట్టాచార్య తన ప్రైవసీకి భంగం కలిగించారని ఆరోపించారు. అలాగే జాతీయ ఎస్సీ కమిషన్‌కు కూడా ఆమె ఫిర్యాదులు చేసింది. టిఎంసి అభ్యర్థిగా తమ్లుక్ స్థానంనుంచి పోటీచేస్తూ పార్టీ సోషల్‌మీడియా సెల్ చీఫ్‌గా కూడా ఉన్న దేభాంశు తన వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతాలను బహిరంగ పరిచారని ఆరోపించింది. దేభాంశు తన ఫేస్‌బుక్ ఖాతాలో టిఎంసి తన క్లయింటు ప్రైవేటు సమాచారం మొత్తం చెప్పారని, ఫోన్‌నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు, స్వస్థ్య సాథిస్కీం వివరాలు వంటి వాటితోపాటు దువారే సర్కార్ స్కీ వివరాలను కూడా ప్రకటించారని, తన క్లయింటు వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించినట్లు ఇవే ఆధారాలని చెపుతూ పాత్రా లాయర్ ఈ లేఖలు రాసారు. పాత్రా రాష్ట్రప్రభుత్వం నుంచి వస్తున్న అన్నీ పథకాలను లబ్దిపొందారని 2021లో ప్రారంభించిన ఆరోగ్యబీమా కూడా పొందుతున్నారని దేభాంశు ఆరోపించారు. దువారే సర్కార్ పథకం కింద ఆమె వినియోగిస్తున్న కార్డును కూడా ప్రకటించారు. స్వాస్థ్యసాథీకింద, లక్ష్మీర్ భండార్‌కింద పథకాలను ఆమె లబ్దిపొందారని దేభాంశు ఆరోపించారు. మహిళాకమిషన్, ఎస్సీ కమిషన్లు తక్షణమే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ఫిర్యాదులుచేసారు. బెంగాల్‌లోని సందేశ్‌ఖాళీలో షాజహాన్‌షేక్ అతని అనుచరులు చేస్తున్న ఆగడాలు, లైంగిక దాడులను తీవ్రంగా ప్రతిఘటించి, నిరసనలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రేఖాపాత్రకే బిజెపి బసీర్హాట్ టికెట్ ఇచ్చింది. సందేశ్‌ఖాళీ ప్రాంతం ఈనియోజకవర్గ పరిధిలోనికే వస్తుంది.

# ప్రధానిగా, మంచి తండ్రిగా వ్యవహరించడం కష్టం:

## బ్రిటన్ పిఎం రిషి సునాక్



**లండన్, మార్చి 29:** ఓ పక్క పలు సమస్యలు ఎదుర్కొంటున్న దేశానికి ప్రధానిగా వ్యవహరించడం.. మరో పక్క ఇద్దరు చిన్నపిల్లలకు మంచి తండ్రిగా ఉంటూ సమన్వయం చేసుకోవడం తనకు కష్టమైనపనిగా ఉందని బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ పేర్కొన్నారు. 'ద టైమ్స్' కోసం కన్జర్వేటివ్ పార్టీ మాజీ నేత విలియం హేగ్‌కు సునాక్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తాను ఎదుర్కొంటున్న సవాళ్లపై స్పందించారు. తన కుమార్తెలైన కృష్ణ(12), అనౌష్క (11)లపై దృష్టి సారించడానికి తగినంత సమయం తనకు దొరకడం లేదంటూఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. 'వాళ్లే నా ప్రపంచం అనుకునే ఇద్దరు కుమార్తెలు నాకున్నారు. ఓమంచి తండ్రిగా ఉండటం, సమర్థంగా విధులు నిర్వహించడంలో సమన్వయం సాధించడం చాలా కష్టం' అని సునాక్ వ్యాఖ్యానించారు. 'ప్రధానిగా విధి నిర్వహణకే ప్రాధాన్యమివ్వాలి. ఎందుకంటే అది అత్యంత ముఖ్యమైనది. యావత్తు దేశంతరఫున కర్తవ్య నిర్వహణ. దీంతో నాకుమార్తెలతో ఓ తండ్రిగా గడపాల్సిన సమయాన్ని కేటాయించలేక పోతున్నా. ఇది పెద్ద సవాలే. పనుల సర్దుబాటు కారణంగా కొన్ని బాంధవ్యాలను కోల్పోతున్నాను. ఇది చాలా కష్టమైనదే. విద్యుక్తధర్మ మంటే అలాగే ఉంటుంది' అని సునాక్ వివరించారు.

# కాంగ్రెస్‌కు రూ.1700 కోట్ల పన్ను నోటీసులు



**న్యూఢిల్లీ, మార్చి 29:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆదాయపు పన్ను అంశంలో కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ పార్టీకి ఐటి విభాగం మరోసారి నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేత వివేక్ తంఖా శుక్రవారం వెల్లడించారు. 2017-18, 2020-21 మదింపు సంవత్సరాలకు సంబంధించి పెనాల్టీ, వడ్డీ వసూలుకు రూ.1700 కోట్ల డిమాండ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. తమపై ఐటి విభాగం ప్రక్రియను నిలిపివేయాలంటూ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన వెంటనే ఈ పరిణామలు చోటు చేసుకోవడం విశేషం. ఎలాంటి మదింపు ఉత్తర్వులు, పత్రాలు లేకుండానే గురువారం తాజా నోటీసులిచ్చినట్లు వివేక్ తంఖా ఆరోపించారు. ఇది అహేతుక, అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్ష పార్టీని ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. దీన్ని తాము చట్టపరంగా సవాల్ చేస్తామని పేర్కొన్నారు. 2017 నుంచి 2021 మధ్య కాలానికి ఆదాయపు పన్ను విభాగం చేపట్టిన పునఃపరిశీలన ప్రక్రియను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్లను గురువారం ఢిల్లీ హైకోర్టు కొట్టేసిన విషయం విదితమే. మదింపు ప్రక్రియ చేపట్టేందుకు అవసరమైన ఆధారాలు ఐటి అధికారుల దగ్గర ఉన్నాయని, ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతకుముందు 2014-15 నుంచి 2016-17 మధ్యకాలానికి సంబంధించి ఆదాయపు పన్ను శాఖ చేపట్టిన పునఃపరిశీలనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కూడా ఇదే కారణాలతో ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ పునఃపరిశీలనకు సంబంధించి ఇప్పటికే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల నుంచి రూ.135 కోట్లను ఐటి విభాగం రికవరీ చేసింది.



# అజిత్ పవార్‌కు ఆరు సీట్లు

## కానీ షరతులు వర్తిస్తాయి!

**ముంబయి, మార్చి 29:** మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలకు భారతీయ జనతాపార్టీ తమ సీట్ల షేరింగ్ ఒప్పందంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపికి ఆరు సీట్లను ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. అయితే దీనికి కాషాయ పార్టీ ఓ షరతు విధించిందని చెబుతున్నారు. రెండుస్థానాల్లో బిజెపి తమ అభ్యర్థులను ఎన్‌సిపి ఎన్నికల గుర్తు కింద, ఒక ఎన్‌సిపి అభ్యర్థిని బిజెపి గుర్తు కింద పోటీ చేయించాలని ప్రతిపాదించినట్లుగా హిందుస్థాన్ టైమ్స్ నివేదిక పేర్కొంది. ఈ పరిణామం ఎన్సీపిలో అసంతృప్తిని రేకెత్తించింది. దీంతో మహాయుతి కూటమిలో మరోసారి సీట్ల కేటాయింపు చర్చలు అపరిష్కృతంగా మారాయి. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీసి కనీసం తొమ్మిది లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని భావించింది. దీంతో బిజెపి పెట్టిన నిబంధనలను అంగీకరించడానికి ఆ పార్టీ నాయకత్వం వెనుకాడుతోంది. అందుకే అభ్యర్థులను ప్రకటించడంలో జాప్యం జరుగుతోందని ఎన్సీపి నేతలు పేర్కొంటున్నారు. మహారాష్ట్రలో ఈసారి లోక్‌సభ ఎన్నికలు అయిదు దశల్లో ఏప్రిల్ 19, ఏప్రిల్ 26, మే 7, మే 20 తేదీల్లో జరగనున్నాయి. జూన్ 1న ఓట్ల లెక్కింపు జరగనుంది. మహారాష్ట్రలో మొత్తం 48 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి.

# కమ్యూనిస్టులకూ తప్పని ఐటి నోటీసులు

## రూ.11కోట్లు చెల్లించాలని సిపిఐకి ఆదేశం

**న్యూఢిల్లీ, మార్చి 29:** కాంగ్రెస్ పార్టీకే కాదు ఇతర రాజకీయ పార్టీలకు కూడా ఆదాయపు పన్నుశాఖ డిమాండ్ నోటీసులు జారీచేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి 1823కోట్ల నోటీసులు జారీచేసిన ఐటి శాఖ తాజాగా భారత కమ్యూనిస్టుపార్టీకి కూడా నోటీసులు జారీచేసింది. మొత్తం 11 కోట్లరూపాయలు చెల్లించాలని ఆదేశించింది. పాత పాన్‌కార్డు ఉపయోగించి కొంతకాలంగా పన్ను రిటర్నులు దాఖలుచేస్తున్నారని ఐటిశాఖ ఆరోపించింది. అయితే ఈ నోటీసులపై వామపక్ష పార్టీ న్యాయనిపుణులను సంప్రదించి పన్ను నోటీసులను సవాల్ చేయాలని నిర్ణయించింది. పార్టీ పాత కార్డు ఉపయోగించి రిటర్నులు దాఖలుచేస్తున్నదని గుర్తించిన ఐటిశాఖ పన్ను రిటర్నులతోపాటు జరిమినా కూడా భారీ మొత్తంలో విధించి మొత్తం 11 కోట్లు చెల్లించాలని ఆదేశాలు జారీచేసింది. అదేవిధంగాకేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్న బెంగాల్ అధికారపార్టీ తృణమూల్‌కాంగ్రెస్ నాయకుడు సాకేత్ గోఖలే మాట్లాడుతూ తనకు గడచిన 72 గంటల్లో 11 ఐటి నోటీసులు జారీచేసారని ఆరోపించారు.

# ప్రధాని మోడీ, బిల్‌గేట్స్..'చాయ్ పే చర్చ'



**న్యూఢిల్లీ, మార్చి 29:** విద్య, వ్యవసాయం తదితర రంగాల్లో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. అయితే కృత్రిమ మేధతో కొత్త సవాళ్లు ఎదురవుతున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ, టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ శుక్రవారం 'చాయ్ పే చర్చ'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ టెక్నాలజీ సహా పలు రంగాలపై వీరిద్దరూ చర్చించారు. 'సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి నేను ఇష్టపడతా. ఇందులో నేను నిపుణుడిని కాదు. కొత్త విషయాలను తెలుసుకోవడానికి చాలా ఉత్సుకతతో ఉంటా. మా అధ్యక్షతన జరిగిన జి20 సదస్సులో ఏఐ టెక్నాలజీని వినియోగించుకున్నాం. కృత్రిమ మేధతో హిందీలో చేసిన నా ప్రసంగాన్ని తమిళంలోకి అనువదించాం. ఏఐ శక్తిమంతమైనదే. కానీ దాన్ని మ్యాజిక్ టూల్‌గా ఉపయోగిస్తే అది తీవ్ర పరిణామలకు దారితీస్తుంది. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోడీ తెలిపారు. దీనికి బిల్‌గేట్స్ బదులిస్తూ, 'కృత్రిమ మేధ వినియోగంలో మనం ప్రారంభ దశలో ఉన్నాం. మనం కష్టం అనుకున్నవి సులువుగా చేస్తుంది. తేలికని భావించే వాటిలో విఫలమవుతోంది. ఏఐ అనేది పెద్ద అవకాశం. దాంతో కొన్ని సవాళ్లూ ఉన్నాయి' అని అన్నారు. అప్పుడు మోడీ స్పందిస్తూ, 'డీప్‌ఫేక్ కంటెంట్ ఏఐతో సృష్టించారని గుర్తించడం చాలా అవసరం. అందుకోసం కంటెంట్‌కు వాటర్ మార్క్‌లు ఉంటే బాగుంటుంది' అని అభిప్రాయపడ్డారు. అప్పుడు ఎవరూ దీన్ని తప్పుదోవ పట్టించలేరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నమో యాప్‌లో ఏఐ వినియోగంపై గేట్స్‌కు ప్రధాని అవగాహన కల్పించారు. ఈ యాప్‌లో సెల్ఫీ తీసుకుంటే అందులో ఉన్న ముఖాన్ని గుర్తించి ఆ వ్యక్తి పాత ఫొటోలను రిట్రీవ్ చేస్తుందని చెప్పారు. తన ఫోన్‌ను గేట్స్‌కు ఇచ్చి నమో యాప్‌లో సెల్ఫీ దిగమని చెప్పారు. ఆ తర్వాత గతంలో వీరిద్దరూ దిగిన పలు ఫొటోలు రావడాన్ని ప్రధాని చూపించారు. 'డిజిటల్ రంగంలో భారత్ చాలా మార్పులు తీసుకొచ్చింది. నమో డ్రోన్ దీదీ పథకం విజయవంతంగా అమలవుతోంది. ఒకప్పుడు సైకిల్ నడపడం కూడా రాని మహిళలు, ఇప్పుడు పైలటర్లుగా, డ్రోన్లు ఆపరేట్ చేసే స్థాయికి ఎదిగారు. చిరు ధాన్యాల వల్ల అధిక ప్రయోజనం కలుగుతుంది. తక్కువ నీటితో ఎరువులు లేకుండా వీటిని సాగు చేయొచ్చు. దీంతో చిన్న రైతుల జీవితాల్లో మార్పులు వచ్చాయి. డిజిటల్ సాంకేతికతతో సామాన్యులకు కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యం లభిస్తుంది. ఒకప్పుడు ప్రభుత్వానికి, పేదలకు మధ్య అంతరం ఉండేది. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీతో నేరుగా ప్రభుత్వం నుంచే పేదవాడికి అన్నీ అందుతున్నాయి' అని బిల్‌గేట్స్‌కు మోడీ వివరించారు.

main-6V:main-6V.qxd 30-03-2024 00:09 Page 1





## అనంతపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, మార్చి 29, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అంబిక లక్ష్మినారాయణను అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. 1965 సంవత్సరంలో హిందూపురంలో జన్మించిన ఈయన బిఎస్‌సి వరకు చదివారు. ఆయన తండ్రి కీ॥శే॥ చలపతి ఎసిటివోగా పని చేశారు. తల్లి లక్ష్మికాంతమ్మ ఈ మధ్య కాలంలోనే పరమపదించారు. భార్య శ్యామల దేవి డిగ్రీవరకు చదవగా, కూతురు పావని ఎంటెక్, అల్లుడు విశ్వకాంత్ ఆస్ట్రేలియాలో ఎంఎస్ చేశారు. కుమారుడు దీక్షిత్ మెడిసన్ చేస్తున్నారు. 2009లో హిందూపురం అసెంబ్లీ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచి ఓటమి పాలయ్యారు. తదనానంతరం స్థానిక తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ వ్యవహారాల్లో క్రియా శీలకంగా వ్యవహరిస్తూ హిందూపురం అసెంబ్లీనియోజక వర్గంలో పార్టీ విజయానికి విశేషమైన కృషి చేస్తూ వచ్చారు. ఎమ్మెల్యే బాలకృష్ణకు అత్యంత సన్నిహితంగా మెలుగుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలుశ్రమిస్తూ వచ్చారు. హిందూపురం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురి ఆదరాభిమానాలు చూరగొన్నారు. ముఖ్యంగా ఉచిత మెడికల్ క్యాంపులు, ఉచిత అంబులెన్స్ సౌకర్యం, నిరుద్యోగుల కోసం వివిధ సంస్థలను ఆహ్వానించి జాబ్ మేళాను నిర్వహించడం, నిరుపేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక చేయూత కల్పించడం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అహుడా ఛైర్మన్‌గా పనిచేశారు. రాష్ట్రంలో వాల్మీకుల పునరుద్ధరణకై వాల్మీకి సేవాదళ్ స్థాపించి అధ్యక్షుని హోదాలో వాల్మీకులను చైతన్య పరుస్తున్నారు.

# ప్రజా ప్రతినిధులు బ్రోకర్లుగా తయారయ్యారు!

## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు

**విజయనగరం, మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి** రాష్ట్రంలో అరెస్టులు, విధ్వంసం, దోపిడీ తప్పించి అభివృద్ధి, సంక్షేమం కనిపించడం లేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్ గజపతి రాజు వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం పార్టీ నాయకులు నిర్వహించిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు స్థాపించిన టీడీపీలో నలభయ్యేళ్ళు అనేక పదవులు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది ఎన్టీఆర్, చంద్రబాబేనన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు బ్రోకర్లుగా తయారయ్యారని ఆరోపించారు. ప్రజా ధనం దోచుకుంటూ పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అశోక్ గజపతి విమర్శించారు. పోలవరం పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయన్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం రైతులు భూములు త్యాగం చేస్తే వాటిలో ఐదు వందల ఎకరాల భూములను తగ్గించేశారని విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. విద్యార్థులకు కనీసం భోజనం కూడా పెట్టలేని దుస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో డ్రగ్స్‌ని, గంజాయిని తీసుకొచ్చి యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో క్రీడలను పక్కన పెట్టేడమే కాకుండా క్రీడాకారులను రోడ్డున పడేశారని విమర్శించారు. కానీ విజయనగరంలో మాత్రం స్థానిక ప్రజా ప్రతినిధి క్రీడాకారుడిలాగా జలాసనాలు వేసి ఊరంతా బ్యానర్లు కట్టుకున్నాడని ఆక్షేపించారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని రాష్ట్ర హక్కుల గురించి అడిగే దమ్ము ప్రస్తుత ప్రభుత్వానికి లేదని ఎద్దేవా చేశారు. అయితే, ప్రతిపక్ష పార్టీ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి, జైల్లో పెట్టి కక్ష సాధించడం మాత్రం తెలుసని అపహాస్యం చేశారు. అన్నీ తాకట్టు పెట్టడమే పనిగా పెట్టుకుని రాష్ట్రాన్ని ఒక సర క్స్ కంపెనీలాగా చేశారని అశోక్ గజపతి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సైకో పాలన పోయే సమయం వచ్చిందని, కొంతమంది మళ్ళీ జైలుకి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారని, మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడడం ద్వారా అందరి భవిష్యత్‌కీ భరోసా రానుందని ఆయన ఈ సందర్భంగా జోస్యం చెప్పారు.

# ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ జాతీయ భావాలతో అభివృద్ధికి పాటుపడిన టిడిపి

## - ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదలకు అభివృద్ధి ఫలాలు అందించిన చంద్రబాబు - పార్టీ ఆవిర్భావ వేడుకల్లో నేతలు



శుక్రవారం పార్టీ జాతీయ కార్యాలయంలోమాట్లాడుతున్న నాయకులు వర్లరామయ్య, షరీఫ్, పార్థసారథి, కంభంపాటి తదితరులు

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 43వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా శుక్రవారం పార్టీ నేతలు ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ , జాతీయ భావాలతో జాతి అభివృద్ధి కోసం పాటుపడిందన్నారు. కేంద్రంలోనూ, ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించిందని నేతలు పేర్కొన్నారు. రాక్షస పాలనకు, రాజ్యాంగ వ్యతిరేక పాలనలను అంత మొందించి ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు.. సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని అభ్యున్నతి మార్గంలో నడిపించిందన్నారు.. కూడు, గూడు, గుడ్డ నినాదంతో పేదలకు ఎన్టీ ఆర్ అండగా నిలిచారన్నారు.. పక్కా ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. పేదల అభివృద్ధి అజెండాగా నాడు ఎన్టీఆర్ పార్టీని , ప్రభుత్వాన్ని నడిపించారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తిని, అదే నినాదంతో ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటమే లక్ష్యంగా నడుచుకునే తెలుగుదేశం పార్టీ మరో వసంతంలోకి అడుగుపెట్టటం సంతోషకరమని పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

తెలుగు దేశం పార్టీని నాడు ఏ పరిస్థితుల్లో స్థాపించారో ఇపుడు అదే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు.. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎంఎ షరీఫ్, జాతీయ అధికార ప్రతినిధి కంభంపాటి రామ్మోహనరావు, నూజివీడు టిడిపి అభ్యర్థి కొలుసుపార్థసారథి, నాలెడ్జి సెంటర్ ఛైర్మన్. జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, సీనియర్ నాయకులు ఎవి రమణ, వేమూరి ఆనంద సూర్య, బుచ్చిరాం ప్రసాదన, వీరంకి వెంకట గురుమూర్తి, మన్నవ సుబ్బారావు, పిల్లి మాణిక్యరావు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఉండవల్లి చంద్రబాబు నివాసంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

## - ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన భువనేశ్వరి

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉండవల్లిలోనిచంద్రబాబు నివాసంలో శుక్రవారం టిడిపి ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు..టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి , పార్టీ నాయకులు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భువనేశ్వరి కేక్‌కట్ చేసి పార్టీ వేడుకలను జరిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, తెలుగు యువత రాష్ట్ర నాయకుడు రవి నాయుడు, జస్వంత్, నారా ప్రశాంత్, భువనేశ్వరి 'నిజం గెలవాలి' సభ్యులు పాల్గొన్నారు.

# మానవాళి పాప విముక్తి కోసం శిలువపై బలియాగం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అంబాజీపేట, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రభువైన దేవుని కుమారుడు యేసు క్రీస్తు మానవళి పాప విముక్తి కోసం శిలువపై బలియాగం చేశారని ఇరుసుమండ సెయింట్ జోసఫ్ చర్చి ఫాదర్ వినయాగర్, ఫాదర్ ఏసు అన్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా అంబాజీపేట మండలం ఇరుసుమండ, అంబాజీపేట చర్చిలలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినయాసాగర్ మాట్లాడుతూ మండుటెండలో శిలువపై వేలాడుతూ క్రీస్తు పలికిన ఏడు మాటలు మానవాళికి ఆశీర్వాదకరంగా ఉన్నాయన్నారు. అనంతరం ఏసు క్రీస్తు శిలువారాధనను ప్రతిబింబించేలా గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో గీతాలాపనలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లి సూర్యారావు, నూకపెయ్యి చిన్న, నాగాబత్తుల సత్యానందరావు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



జస్టిస్ టి మల్లిఖార్జునరావుకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 29, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకోటానికి శుక్రవారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. నిర్ణీత ఆర్జిత సేవలైన శ్రీ స్వామివారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర సేవల్లో భక్తులు విరివిగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈఓ కెఎస్ రామారావు రద్దీకనుగుణంగా చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మను శుక్రవారం నాడు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లిఖార్జునరావు కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లను చేసి. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మను శుక్రవారం నాడు బదరిక ఆశ్రమం, జ్యోతిర్మట్ ఉత్తరాఖండ్‌కు చెందిన శ్రీమత్ జ్యోతిష్ పీఠాధీశ్వర్ జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ స్వామి వాసుదేవానంద్ సరస్వతి జి మహారాజ్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఇఓ కెఎస్ రామారావు స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదములు స్వామిజీకి అందించారు. పండితులు వేదస్వస్తి పలికారు. ఇఓ కెఎస్ రామారావు స్వయంగా అభివృద్ధి పనులను పరిశీలించారు. అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు వేసవి తాపం నుండి ఉపశమనం కలిగించడానికి వీలుగా శుక్రవారం నుండి ఇఓ కెఎస్ రామారావు మజ్జిగ పంపిణీ ప్రారంభించారు.

# చిల్లకల్లులో రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలు

**జగ్గయ్యపేట, మార్చి 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లులోని పాలశీతల కేంద్రం ఆవరణలో ఈనెల 30, 31 తేదీలలో రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్ -17, అండర్ -19 ఇయర్స్ బాలలకు 67వ స్కూల్‌గేమ్స్, పవర్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్స్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల వెంకటేశ్వరరావు, గంటా వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా స్కూల్‌గేమ్స్, జెడ్‌పిహెచ్ స్కూలు (చిల్లకల్లు) సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈపోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 300ల మంది క్రీడాకారులు పాల్గొననున్నట్లు వెల్లడించారు.

# నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**విజయవాడ, మార్చి 29, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో 175 ఎమ్మెల్యే, 25 ఎంపి స్థానాల్లో పోటీచేస్తున్న తమ పార్టీ అభ్యర్థులకు బకెట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్ కోరారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019కి ముందు అధికారంలో వున్న టిడిపి బిజెపి కూటమి ప్రత్యేక హోదాను రాష్ట్రానికి రాకుండా చేశారని, ప్రస్తుత అధికార వైసిపి ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తుంటే పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికార వైసిపి పార్టీ ఎమ్మెల్యేకి వందకోట్లు, ఎంపికి 400 కోట్లు ఇస్తున్నారని కానీ తమ పార్టీ సామాన్యులకు ఎంపి సీట్లిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక రాజధాని కూడా నిర్మించలేని అధికార పార్టీ 3 రాజధానులు ఎలా నిర్మిస్తుందని సూటిగా ప్రశ్నించారు. కాపులని, బిసిలను, అన్ని కులాలను, ఎస్టీలను ఐక్యం చేస్తామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రాన్ని రెండు కుటుంబాలే పరిపాలిస్తున్నాయన్నారు. కేంద్రప్రభుత్వం అమరావతి రాజధాని అన్నదని, కడప స్టీల్ ప్లాంట్ ఇవ్వలేదని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తుంటే పోరాడాల్సిన అధికార వైసిపి ప్రభుత్వం మౌనంగా వుందంటూ దుయ్య బట్టారు. అంబేద్కర్ రాజ్యాంగపరంగా కల్పించిన ఓటుహక్కును వినియోగించుకుని క్రైస్తవులను, ముస్లింలను ఊచకోత కోస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులకు బి ఫాంలు అందించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, అభ్యర్థులు పాల్గొన్నారు.




పార్టీ అభ్యర్థులకు బిఫాంలు అందజేస్తున్న దృశ్యం

# కొలిక్కి వచ్చిన టిడిపి అభ్యర్థుల జాబితా

## - అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించినట్లే - పలు చోట్ల అసంతృప్తులు - ఇక ఎన్నికల ప్రచారమే

**అనంతపురం, మార్చి 29 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అనంతపురం లోక్ సభ, అనంతపురం అర్బన్ అసెంబ్లీ, గుంతకల్లు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను అధికారికంగా తెలుగుదేశం పార్టీ శుక్రవారం అధికారికంగా ప్రకటించడంతో సస్పెన్స్ వీడింది. జిల్లాలోని 14 శాసన సభ స్థానాలకు రెండు లోక్ సభ స్థానాకలు ఇటు వైసీపీ, అటు టీడీపీలు అభ్యర్థులను ప్రకటించడంతో రెండు పార్టీల అభ్యర్థులు ఎన్నికల గోదాంలోకి దిగనున్నారు. ధర్మవరం శాసనసభ స్థానాన్ని బిజెపి టిడిపి, జనసేన పొత్తులోభాగంగా బిజెపికి కేటాయించగా జిల్లాలో జనసేనకు ఎక్కడా అవకాశం లభించలేదు. అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి అభ్యర్థిగా హిందూపురం ప్రాంత టీడీపీ నాయకులైన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన అంబికా లక్ష్మినారాయణకు టికెట్ కేటాయించారు. అనంతపురం లోక్ సభ స్థానానికి టిడిపి తరుపున మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి తనయుడు జెసి పవన్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. చివరి నిమిషంలో టికెట్ దక్కక పోవడంతో జెసి మద్దతు దారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే స్థానానికి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన కమ్మూరు నాగరాజు, మాజీ జడ్పి ఛైర్మన్ పూల నాగరాజు, ప్రొఫెసర్ రాజేష్ తదితరుల పేర్లు బలంగా వినిపించాయి. గ్రాడియేట్ల ఎమ్మెల్సీ స్థానానికి కమ్మురి నాగరాజు మంచి ఓట్లు తెచ్చుకున్నప్పటికీ ఇప్పుడు టికెట్ దక్కలేదు. అనంతపురం అర్బన్‌స్థానానికి టిడిపి అభ్యర్థిగా దగ్గుపాటి ప్రసాద్‌కు టిడిపి టికెట్ దక్కింది. కమ్మ సామాజిక వర్గానికి చెందిన దగ్గుపాటి ప్రసాద్ గతంలో రాప్తాడు మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా పని చేశారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పి పారిశ్రామిక వేత్తగా రాణించారు. గత కొన్నేళ్లుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగాఉన్నప్పటికీ దగ్గుపాటి ప్రసాద్‌కు టికెట్ దక్కడం విశేషం. అనంతపురం అర్బన్ స్థానానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేరు బలంగా వినిపించింది. చివరినిమిషంలో ప్రభాకర్‌చౌదరికి కూడా టికెట్ దక్కలేదు.



# భక్తి శ్రద్ధలతో శుక్రవారం నమాజులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మామిడికుదురు, మార్చి 29, ప్రభాతవార్త :** ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ మాసంలోని మూడవ శుక్రవారం నమాజ్ ప్రార్థనలు మండల పరిధిలోని ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడికుదురులోని నస్రుమ్ మినల్లాహ్ షియ్యా మసీదు, సున్నీ జామియా మసీదులలో ప్రార్థనలు జరిగాయి. మత ప్రబోధకులు షబ్బర్ అలీ జైదీ, సాదిక్ అన్వర్ రజ్వీలు రంజాన్ మాసంలోని 18వ రోజు మూడవ శుక్రవారం ప్రార్థనల విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ రోజు చేసే ప్రార్థనలు అల్లా తప్పకుండా ఆలకిస్తాడని వారి కోరికలను తీరుస్తాడని మత ప్రభోదకులు వివరించారు. సూదూర ప్రాంతాల నుండి భక్తులు ఈ నమాజు ప్రార్థనలులో పాల్గొన్నారు. రెండు మసీదులు కూడా భక్తులతో కిటకిటలాడాయి.

అదేవిధంగా మండల పరిధిలోని నగరం, మొగలికుదురు, పెదపట్నం, కొమరాడ, మగటపల్లి గ్రామాల్లో కూడా ప్రతీరోజూ రంజాన్ సందర్భంగా నమాజు ప్రార్థనలు, ఖురాన్ పఠనాలు జరుగుతున్నాయి.

# లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన చిలకలూరిపేట వైఎస్సార్సీనేతలు



శుక్రవారం లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన పల్నాడుజిల్లా చిలకలూరిపేట వైకాపా నేతలు

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలోశుక్రవారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గానికిచెందిన పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేరారు.. పార్టీలోచేరిన వారిలో చిలకలూరిపేట వైసిపి మాజీ ఇన్‌చార్జి మల్లెల రాజేష్‌నాయుడు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ గోల్డ్ శ్రీనుతోపాటు 10మంది కౌన్సిలర్లు, జడ్పీటిసి, ఇద్దరుసర్పంచ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా లోకేష్ వీరికి పార్టీ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమి గెలుపునకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో చిలకలూరిపేట ఉమ్మడి 'కూటమి' టిడిపి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు ఉన్నారు.

# నేడు కంచి కామకోటి పీఠం పర్యవేక్షణలో మఠం శివాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన

**జగ్గయ్యపేట, మార్చి 29, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డునగల ప్రాచీన అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ (మఠం శివాలయం) పునర్నిర్మాణ పనులకు ఈనెల 30వ తేదీ శంకుస్థాపన నిర్వహిస్తున్నట్లు విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి తెలిపారు.సిద్ధాంతితోపాటు ఆలయ భక్తులు, ప్రతినిధులు పాల్గొన్నారు. శ్రీకంచి కామ కోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠమ్ జగద్గురు శంకరాచార్య శ్రీశంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి పీఠం ఆస్థాన సిద్ధాంతి లక్కావఝుల విజయ సుబ్రహ్మణ్యం వారి ఆగమ, వైదిక పర్యవేక్షణలో, ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు గెంటేల వెంకటరమణల ఆశీస్సులతో ఈబృహత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# టిడిపిలోకి హీరో నిఖిల్ సిద్ధార్థ్

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** టాలీవుడ్ ప్రముఖ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ నిఖిల్‌కు పార్టీ పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు.



శుక్రవారం లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన హీరో నిఖిల్ సిద్ధార్థ్

# బస్ షెల్టర్‌ను తొలగించవద్దు: స్థానికుల నిరసన




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అంబాజీపేట, మార్చి 29, ప్రభాతవార్త :** మండలంలోని ముక్కాబల లాకుల సమీపంలో ఉన్న బస్సు షెల్టర్‌ను తొలగించవద్దని స్థానికులు అధికారులకు ఫిర్యాదులు చేసి, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన వివాదంలో స్థానిక ఎంపిటిసి సభ్యురాలు వనచర్ల విజయదుర్గ భర్త వెంకట నాగమల్లేశ్వరరావుపై పంచాయతీ కాంట్రాక్ట్ సిబ్బంది పీడబ్ల్యూడీ ట్యాంకు వాచర్ కొప్పిశెట్టి సూర్య శివదుర్గా ప్రసాద్ శుక్రవారం దాడి చేశాడని స్థానికులు తెలిపారు. బస్ షెల్టర్‌ను కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారని తక్షణమే అడ్డుకోవాలంటూ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, కొత్తపేట ఆర్డీఓ, మండల అధికారులకు గతంలో వినతి పత్రాలను అందించామన్నారు. దాంతో బస్సు షెల్టర్ ప్రాంతంలో ఆర్ఐ, వీఆర్వోలు వచ్చి విచారణ చేపడుతున్న సమయంలో స్థానికుల మధ్య వివాదం తలెత్తడంతో ఎంపిటిసి భర్త కాల్ చేశారన్నారు. స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను నమోదు చేసుకున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి బస్ షెల్టర్ను కూల్చకుండా నిలుపుదల చేయాలని స్థానికులు అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, వెంకటేశ్వరరావు,శ్రీనివాసరావు,ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# సీమలో వేడి పెంచుతున్న అధినేతల ప్రచారాలు

## - సిఎం జగన్, చంద్రబాబుల మధ్య డైలాగ్‌వార్

**కడప బ్యూరో, మార్చి 29, ప్రభాతవార్త:** రాయలసీమను వేదికగా చేసుకుని సీఎం జగన్, మాజీ సీఎం చంద్రబాబునాయుడులు శ్రీకారం చుట్టిన ఎన్నికల ప్రచారాలు రోజురోజుకు వేడి పెంచుతున్నాయి. ఇద్దరు నేతల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఒకరిపై మరొకరు తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. దీంతో ఎన్నికల పర్వం వేడి పుట్టిస్తోంది. ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లా నుండి ఎన్నికల ప్రచారాలు పూరించారు. ఇడుపులపాయ నుండి బస్సుయాత్ర ప్రారంభించారు. ఆదేరోజు ప్రొద్దుటూరులో మేమంతా సిద్ధం పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. మొదటిరోజే సీఎం జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రస్తుతం కర్నూలు జిల్లాలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్ర సాగుతోంది. వైఎస్ఆర్‌సీపీకి రాయలసీమ పెట్టని కోటలా ఉంది. పార్టీ ఆవిర్భావం నుండి సీమ ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరిస్తున్నారు. ముఖ్యంగా 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ క్లీన్ స్వీప్ చేసింది. రాయలసీమలోని నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో ఒక్క ఎంపీ సీటు కూడా టీడీపీ గెలవలేదు. ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో 52 అసెంబ్లీ స్థానాలకు గాను 49స్థానాలను వైఎస్ఆర్‌సీపీ కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఈ సారికూడా అదే స్థాయిలో సత్తా చాటాలని జగన్ ప్రయత్నిస్తున్నారు. అయితే గత ఫలితాలు పునరావృతం కావడం ఈసారి అంత సులభం కాదు. పేదల అభ్యున్నతి, వారి సంక్షేమే తమ అజెండా అంటూ సీఎం ప్రచారంలో దూసుకుపోతున్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఇచ్చిన ఉద్యోగాలు, రైతులను ఏ విధంగా ఆదుకున్నారన్నది కూడా సభల ద్వారా ప్రజలకు వివరిస్తున్నారు. మళ్లీ తమకే అధికారం అందించాలని, పొరపాటు జరిగితే పథకాలు ఆగిపోతాయని ప్రజలకు గుర్తు చేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే స్థాయిలో ఎన్నికల ప్రచార జోరును కొనసాగిస్తున్నారు. గత బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మదనపల్లెలో ప్రజా సంకల్పయాత్ర పేరుతో బహిరంగ సభ నిర్వహించి ఎన్నికల సంగ్రామానికి శంఖారావం పూరించారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో చంద్రబాబునాయుడు ప్రచారం సాగుతోంది. గత ఎన్నికల్లో ఘోర పరాభవాన్ని చూసిన చంద్రబాబు ఈసారి సొంత జిల్లా చిత్తూరుతో పాటు మిగిలిన సీమ జిల్లాల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని పట్టుదలతో మరింత కసిగా ప్రచారం చేస్తున్నారు. బాబు సభలకు జనం భారీగా వస్తుండటంతో మరింత జోష్‌తో ముందుకు వెళ్తున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ మరింత ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం, ఇసుక పాలసీని లక్ష్యంగా చేసుకుని పదునైన విమర్శలు చేస్తున్నారు. ఉద్యోగులకు, మహిళలకు, యువతకు హామీల వర్షం కురిపిస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా కల్పిస్తున్నారు. జగన్, బాబుల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. సీమ జిల్లాల్లో రెడ్ల సామాజికవర్గం ప్రాబల్యం అధికంగా ఉన్నప్పటికీ ఒకట్రెండు మాత్రం బీసీ కులాల వారే అధికారంలో ఉన్నారు. రెండు పార్టీలు బీసీలకు సీట్లను నామమాత్రంగానే కేటాయించారు. రాష్ట్రంలో రోజురోజుకు ఎండ వేడితో పాటు ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

## చీపురుపల్లి టిడిపిలో పెల్లుబికిన నిరసన

### జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన నాగార్జున

**గరివిడి (విజయనగరంజిల్లా), మార్చి 29 ప్రభాతవార్త:** చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జునకు టిక్కెట్టు అధిష్టానం కేటాయించకపోవడంతో నాగార్జున జిల్లా అధ్యక్ష బాధ్యతలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవికి రాజీనామాలు చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం చీపురుపల్లిలో గల ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తన రాజీనామా నిర్ణయాన్ని వెల్లడించారు. పార్టీని నమ్ముకుని ఐదేళ్ళు పోరాటం చేసి, పార్టీ బలోపేతానికి ప్రయత్నించిన తనకు అదిష్టానం క్షవరం చేసిందని ఆవేదన ఆయన వ్యక్తం చేశారు. నాగార్జునతో పాటు నియోజకవర్గ పరిధిలో గల గరివిడి, చీపురుపల్లి, మెరకముడిదాం, గుర్ల మండలాల టీడీపీ అధ్యఓఉలు సారేపాక సురేష్‌కుమార్, రౌతు కామునాయుడు, తాడ్డె సన్యాసినాయుడు, చనమల మహేష్, జిల్లా బీసీ సెల్ అధ్యఓఉడు మాజీ ఎంపిపి పైల బలరాం, దన్నాన రామచంద్రుడు తదితరులు పార్టీ పదవులకు రాజీనామా చేశారు. వీరితో పాటు అనేక మంది నాగార్జున వెంటే నడుస్తామని వెల్లడించారు. కాగా నాగార్జున మాట్లాడుతూ త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని కిమిడి స్పష్టం చేశారు. తన పెదనాన్న, కిమిడి కళావెంకటరావుకి మద్దతు విషయంలో తాను దూరంగా ఉంటానన్నారు. ఐదేళ్ళ పార్టీ బాధ్యతలు నిర్వహించిన తనకు పార్టీ గుర్తించక పోవడం బాధగా ఉందన్నారు. కళావెంకటరావు ఎచ్చెర్లలో పోరాటం చేశారు.

తాను చీపురుపల్లిలో చేశానంటూ తన పదవులకు రాజీనామా చేశానంటే పెదనాన్నకు మద్దతు ఇస్తానని ఎలా చెప్పగలమన్నారు.



సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

# తాడేపల్లి ప్యాలెస్ బద్దలు కొట్టి జగన్‌ను తరిమేందుకు ప్రజలు సిద్ధం !

## కావలి ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు

**కావలి (నెల్లూరు), మార్చి 29 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో తాడేపల్లి ప్యాలెస్‌ను బద్దలు కొట్టి జగన్‌ను తరిమేందుకు ప్రజలు సిద్దంగా వున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరికలు చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణ ట్రంకురోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద శుక్రవారం మండుటెండలో జరిగిన ప్రజాగళం సభలో చంద్రబాబు తనదైన శైలిలో జనాన్ని ఉత్సాహపరుస్తూ జగన్‌పై అవినీతి ఆరోపణాస్త్రాల్ని సంధించారు. ఒక వైపు ఉక్కపోస్తున్నా మండుటెండలో తరలివచ్చిన జనాన్ని చూసి కావలి జనసముద్రం ఉప్పొంగిదంటూ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. రాష్ట్ర ప్రజానీకం మే 13న రౌడీయిజానికి చెల్లుచీటి చెబుతున్నారన్నారు. జూన్ 4న రాక్షస రౌడీ పాలన అంతంతో పాటు తాడేపల్లి ప్యాలెస్‌ను ప్రజానీకం బద్దలు కొడుతుందన్నారు. కావలి ఎమ్మెల్యే వైసిపి అభ్యర్ది రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మన టిడిపి అసెంబ్లీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డే సరైన మొగుడన్నారు. అందరివాడు, అజాతశత్రువు ఎంపి అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆయన రాకతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్దులందరూ గెలుస్తున్నారన్నారు. కావలి ఎమ్మెల్యే అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి, ఎంపి అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా చేసి పెట్టుబడులు వెనక్కి వెళ్లే విధంగా సర్వనాశనం చేశాడన్నారు. అభివృద్ధి గాలికొదిలేసి అరాచక పాలన సాగించారన్నారు.

**యువతకు పెద్దపీట వేస్తా...**

తెలుగుదేశాన్ని ఆదరించి గెలిపించిన వెంటనే ఈ రాష్ట్రంలో యువతకు పెద్దపీట వేస్తానని అనడంతో సభలో యువకులు కేరింతలు కొట్టారు. జాబ్ రావాలంటే బాబు రావాలన్నారు. తెలుగుదేశం హాయాంలో విద్యా వ్యవస్థను తేజోమయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. ట్రిపుల్ ఐటి, ఐఎస్‌బి వంటి మేటి విద్యాసంస్థల్ని తీసుకొచ్చిన ఘనత తనదేనన్నారు. ఎన్టీఆర్, తన పాలనలో 12 డిఎస్సీలు వేశామన్నారు. జగన్ ఎన్ని డిఎస్సీలు వేశారో మీరే చెప్పాలని కోరారు. పెద్దపెద్ద ఉద్యోగాలను జగన్ అమ్ముకునే స్థితికి దిగజారాడన్నారు. పెత్తందార్లకు, బడా బాబులకు న్యాయం చేసిన పెద్ద మనిషి జగన్‌రెడ్డి అన్నారు. బడుగు, బలహీన వర్గాలను అదఃపాతాళానికి తొక్కారన్నారు. ప్రతిభ ప్రాతిపదికన పేదోళ్లకు పెద్దపెద్ద ఉద్యోగాలు ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఒక్క రూపాయి భారం లేకుండా మొత్తం కాలేజిలకు ఫీజు చెల్లించి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా చేసే బాధ్యత తనదేనన్నారు. హైదరాబాద్‌ను పెద్ద స్థాయిలో తీర్చిదిద్దిన ఘనత టిడిపిదేనన్నారు. ప్రతి పట్టణంలో హైటెక్ కార్యాలయాలు నిర్మించి ప్రపంచ మేటి సంస్థలతో అనుసంధానం చేసి ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పిస్తానన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజల ఆర్థిక స్థితిగతులపై దెబ్బకొట్టిన వ్యక్తి జగన్ అన్నారు. మహిళలకు రక్షణ కరవైందన్నారు. 10 రూపాయలు ఇచ్చి వంద రూపాయలు వసూలు చేస్తున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 9 సార్లు కరెంటు చార్జీలు పెంచారన్నారు. పెట్రోలు, డీజల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయన్నారు. జగన్‌రెడ్డి మాత్రం విలాసవంతమైన భవనాలలో వున్నాడన్నారు. పేదోళ్లను ఆదుకోలేదన్నారు. అన్ని వర్గాలకు అండగా వుంటానన్నారు. వాలంటీర్ వ్యవస్థ కొనసాగిస్తామన్నారు. రాజకీయాలు చేసే వాలంటీర్లకు మాత్రం తగిన శాస్తి వుంటుందన్నారు. వాలంటీర్ల అభ్యున్నతికి కూడా పాటుపడతామన్నారు. జగన్‌రెడ్డి పాలనలో బాబాయితో సహా ఎంతో మందిని పొట్టనపెట్టుకున్నారన్నారు. ఎదురు తిరిగితే పోలీసులు, సిబిసిఐడి చేత అరెస్ట్ చేయించడం,జైలులో వేయించడం, చంపేందుకు కూడా వెనుకాడరన్నారు. రైతుల్ని ఆదుకుంటానన్నారు. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీరు అందిస్తానన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆదుకుంటానన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించింది తెలుగుదేశమేనన్నారు. ప్రజల్ని చైతన్యవంతం చేసేందుకే ప్రజాగళం సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సైకో జగన్‌రెడ్డిని తరిమికొట్టాలన్నారు.

**కావలిలో పిల్ల సైకో...**

కావలిలో వైసిపి అభ్యర్ధి ప్రతాప్‌రెడ్డి ఓ పిల్ల సైకో అని ఇతని అరాచకాలు అంతాఇంతా కాదని చంద్రబాబు తెలిపారు.

## జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి: చంద్రబాబు

**అమరావతి, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి:** వింజమూరు దద్దరిల్లుతోందని,, ఉదయగిరిలో సైకిల్ దూసుకుపోతుంది , ఎవర్నా అడ్డం వస్తే తొక్కుంటూ వెళ్లిపోండి..అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజల్ని చైతన్యం చేయటం కోసం మీ అందరిలో ఉండే ఆవేదన, బాధ అర్థంచేసుకుని కార్యోన్ముఖులను చేయటం కోసం నేను వచ్చానని చంద్రబాబు అన్నారు.. శుక్రవారం రాత్రి ఉదయగిరిలో ఆయన ప్రసంగించారు.. రాష్ట్ర దశ, దిశను వచ్చే ఎనికలు మార్చబోతున్నాయని తెలిపారు.. ఫ్యాన్‌కు తుక్కుతుక్కు చేసి పడేయటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఒక్క చాన్స్ అన్నారని, నెత్తిమీద చేయి పెట్టాడని, బుగ్గలు నిమిరారని, ఇపుడు గుద్దుడే గుద్దుడు ఎవరికీ మినహాయింపులు లేవని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగాలు లేవని, రానున్నఎన్నికల్లో ఫ్యాన్‌ను ముక్కలు చేసేది యువతే అని అన్నారు. మీ జీవితాలతో జగనప్ ఆడుకుంటున్నారని దుయ్యబట్టారు.

# మంచినీటిని ఇతర అవసరాలకు వాడొద్దు

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి: మంచినీటిని ఇతర అవసరాలకు వినియోగించవద్దని ప్రజలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి కోరారు.మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు.ఇందుకోసం భారీగా నిధులు కేటాయించిందన్నారు.గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు మంచినీటి అందించేందుకు పలు ప్రత్యామ్నాయ మార్గాలను చేపట్టిందన్నారు.ఆ మేరకు అన్ని స్థాయిల స్థానికసంస్థలకు ఆదేశాలు అందాయన్నారు.బోర్లు బాగుచేయడం,కొత్త బోర్లు వేయడం,ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు.ఈ అంశాలపై ఆయన మీడియాకు వివరిస్తూ ప్రభుత్వం నీటి ఎద్దడి రానివ్వదన్నారు.దీనిపై అన్ని స్థాయిల అధికారులతో సమీక్షించినట్లు తెలిపారు.ఇదే సందర్భంలో ప్రజలు కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడాలన్నారు.మంచినీటి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు. మంచినీటికి ఇబ్బంది లేకుండా తగిన చర్యల తీసుకోవాలన్నారు.సమస్య తీవ్రంగా ఉన్న ఆవాస ప్రాంతాలకు ట్యాంకర్లుతో నీటిని సరఫరా చేసే విషయం నిర్లక్ష్యం చేయవద్దని అధికారులను ఆదేశించినట్లు వివరించారరు..మంచి నీటికి ఇబ్బంది అనే సమస్య రాకూడదన్నారు.ఇందుకోసం సిద్ధం చేసిన యాప్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. బెంగుళూరులో తలెత్తిన మంచినీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని వాహనాలు, ఇళ్ళు శుభ్రం చేయడానికి, మొక్కలకు మంచినీటిని వాడొద్దని తెలిపారు.

## సీట్ల కేటాయింపులో న్యాయం చేయాలంటూ

# ఢిల్లీలో మాదిగల నిరసన ప్రదర్శన

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 29, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల సీట్ల సర్దుబాటు విషయంలో మాదిగలకు అన్యాయం చేస్తున్నదని ఆరోపిస్తూ తెలంగాణ మాదిగ సంఘాల నాయకులు, కార్య కర్తలు శుక్రవారం ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు.





ఎఐసిసి కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న మాదిగలు

కార్య కర్తలు ప్లకా ర్డులు ప్రదర్శిస్తూ పెద్దఎత్తున ని నాదాలు చేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘాల నాయకులు వరప్రసాద్, సురేందర్ సన్నీ, చంద్రశేఖర్, ఉపేందర్, గోవిందరావు మాట్లాడుతూ పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ సీటు అధిష్టానం మార్చి గజ్జల కాంతంకు కేటాయించాలని, అలాగే వరంగల్ ఎంపి సీటు, కంటోన్మెంట్ అసెంబ్లీ సీటు మాదిగలకు కేటాయించాలని, కంటోన్మెంట్ సీటు పిడమర్తి రవికి ఇవ్వాలని డిమాండ్ చేశారు 18 లక్షల మంది ఉన్న మాలలకు కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు కేటాయించి, 80 లక్షల మంది ఉన్న మాదిగలకు తక్కువ సీట్లు కేటాయించడం అన్యాయమన్నారు. తక్షణమే ఎఐసిసి అధిష్టాన వర్గం మాదిగలకు న్యాయం చేయాలన్నారు.

# మే నెలలోనే విసిల నియామకాలు పూర్తి!

## లోక్‌సభ ఎన్నికల పోలింగ్ అనంతరం సెర్చ్ కమిటీల ఏర్పాటు

## యూనివర్సిటీ నామినీలు కూడా విసి పోస్టుకు దరఖాస్తు

## దాంతో సెర్చ్ కమిటీల ఏర్పాటును వాయిదా చేసిన సర్కార్

## 10 విసి పోస్టులకు 1382 దరఖాస్తులు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతుల(వీసీ) నియామకం మే నెలాఖరులోగా పూర్తి చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించినప్పటికీ.. ఈ నెలలో వచ్చిన సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌తో ఎన్నికల కోడ్ మూలంగా ప్రక్రియ ఆగిపోయింది. తెలంగాణలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉన్నందున.. పోలింగ్ ముగిసిన తరువాత సెర్చ్ కమిటీలను ప్రభుత్వం ప్రకటించనుంది. అనంతరం సెర్చ్ కమిటీ తమ పనిని ముగించి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేసిన అనంతరం వాటిని రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కి పంపించనుంది. మే 24తో వీసీల కాలపరిమితి ముగియనుంది. ఈ నేథ్యంలో మే 24 లోపుగాని లేదంటే.. మే నెలాఖరు నాటికి వీసీల నియామకాన్ని పూర్తి చేయడానికి రాష్ట్ర సర్కార్ కసరత్తు చేస్తోంది.

**మే 13 తరువాత సెర్చ్ కమిటీల ఏర్పాటు..**

వీసీల నియామకం కోసం ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సెర్చ్ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారు. సెర్చ్ కమిటీలో యూనివర్సిటీకి చెందిన నామినీ ఒకరు, యూజీసీకి చెందిన నామినీ ఒకరు, ప్రభుత్వ నామినీ ఒకరితో.. మొత్తం ముగ్గురు సభ్యులు ఉంటారు. సెర్చ్ కమిటీల్లో ప్రభుత్వ నామినీగా.. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న వారే కొనసాగుతారు. ఇక యూజీసీ నామినీలను ఏర్పాటు చేయాలని కోరుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ)కి రాష్ట్ర ప్రభుత్వం లేఖలు రాయాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం తరపున ఇప్పటికే యూజీసీకి లేఖలు రాయగా.. ఏ యూనివర్సిటీకి .. యూజీసీ నామినీ ఎవరనేది ఇప్పటికే ప్రభుత్వానికి సమాచారం పంపించినట్టు తెలిసింది. ఇక మిగిలింది.. యూనివర్సిటీల నామినీల ఎంపిక. వర్సిటీ నామినీల ఎంపిక కోసం ఇప్పటికే 10 యూనివర్సిటీల ఈసీ మీటింగ్స్‌ని కూడా పూర్తి చేశారు. వాటిలో వర్సిటీ నామినీలను కూడా ప్రభుత్వానికి సమర్పించారు. సమస్య ఇక్కడే వచ్చింది. యూనివర్సిటీ నామినీగా పేర్లను పంపించిన వారు కూడా వీసీ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆయా యూనివర్సిటీల నుంచి వర్సిటీ నామినీలను మార్చి పంపించాలని ప్రభుత్వం యూనివర్సిటీలకు లేఖలు రాసింది. యూనివర్సిటీల నుంచి నామినీల పేర్లు ప్రభుత్వానికి వచ్చాయి. వర్సిటీ నుంచి నామినీలుగా పేర్లు ఉన్న వారు కూడా వీసీ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని ప్రభుత్వానికి చెప్పకపోవడంతో.. వారిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సీరియస్ అయినట్టు తెలుస్తోంది. వీసీ పోస్టుకు నామినీలు కూడా దరఖాస్తు చేసుకోవడంతో సెర్చ్ కమిటీల ఏర్పాటును వాయిదా వేసింది సర్కార్. ఇప్పుడు ప్రక్రియను కొనసాగించడానికి ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారింది. దీంతో మే 13న తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత సెర్చ్ కమిటీలను ప్రభుత్వం నియమించనుంది. సెర్చ్ కమిటీలు ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సమర్పించనుంది.

**మూడు పేర్లను ప్రతిపాదించనున్న సెర్చ్ కమిటీలు..**

వీసీల నియామకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. 10 యూనివర్సిటీల్లో వీసీల పోస్టులకు 1382 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ పోస్టుకు 208 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా సుమారు 280 మందికిపైగా ప్రొఫెసర్లు వీసీల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. ఉస్మానియాకి 193, కాకతీయ 149, పాలమూరు 159, మహాత్మాగాంధీ 157, శాతవాహన 158, తెలంగాణ యూనివర్సిటీ 135, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 66, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ 208, జేఎన్‌టీయూ హెచ్ 106, జేఎన్ఏఎఫ్ఏకి 51 దరఖాస్తులు కలిపి మొత్తం 1382 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్రూటీని నిర్వహించిన అనంతరం.. వారిలో అర్హత ఉన్న వారి లిస్టును విద్య శాఖ ఉన్నతాధికారులు ఫైనల్ చేస్తారు. అర్హత ఉన్న లిస్టును ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ పరిశీలించి.. వారిలో నుంచి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. సెర్చ్ కమిటీ సిఫారసు చేసిన పేర్లతో గవర్నర్‌కి ప్రభుత్వం ప్రతిపాదనలను పంపుతుంది. ప్రభుత్వం నుంచి గవర్నర్‌కి పంపిన లిస్టులోని ముగ్గురి పేర్లలో ఒకరిని వీసీగా నియమిస్తూ గవర్నర్ ప్రకటించిన అనంతరం.. ప్రభుత్వం వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయనుంది.

# రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలి

## నేడు 11 వామపక్షాల సదస్సు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని వామపక్ష పార్టీలు ప్రజలకు విజ్ఞప్తి చేశాయి. కేంద్రంలోని బీజేపీ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా నేడు(శనివారం) 11 వామపక్ష పార్టీలు రాష్ట్ర సదస్సును నిర్వహించనున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని 11 వామపక్ష పార్టీల నేతలు.. తమ్మినేని వీరభద్రం(సీపీఎం), కూనంనేని సాంబశివరావు(సీపీఐ), పోటు రంగారావు(సీపీఐఎంఎల్‌మాస్‌లైన్), సాదినేని వెంకటేశ్వరరావు (సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ), జేవి చలపతిరావు(సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ), గాదగోని రవి(ఎంసీపీఐ(యు)), ప్రసాదన్న (సీపీఐఎంఎల్), రమేష్ రాజా(సీపీఐఎంఎల్ లిబరేషన్), జానకి రాములు(ఆర్ఎస్‌పీ), సీహెచ్ మురహరి(ఎస్‌యూసీ(సీ), బి సరేందర్‌రెడ్డి(ఫార్వర్డ్‌బ్లాక్ )లు విమర్శించారు. బీజేపీ మతోన్మాదంతో ప్రజల దృష్టిని పక్కదోవ పట్టిస్తోందని మండిపడ్డారు.

బీజేపీ మతోన్మాద విధానాలను ముందుకు తెస్తోందని.. నియంతృత్వ విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రల్లోని గవర్నర్ వ్యవస్థను తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటూ ఆయా ప్రభుత్వాలను పడగొడుతోందని వామపక్ష పార్టీల నేతలు మండిపడుతున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈడీ, ఐటీ దాడులతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని, రాజ్యాంగ విరుద్ధంగా పౌరసత్వ సవరణ చట్టం-2019(సీఏఏ)ను తెచ్చిందని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మతోన్మాద, కార్పొరేట్ విధానాలను నిరసిస్తూ నేడు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు 11 వామపక్ష పార్టీల రాష్ట్ర కమిటీలు ప్రకటించాయి.

# టెట్‌కు 13,163 దరఖాస్తులు

## కొనసాగుతున్న దరఖాస్తుల ప్రక్రియ

## ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరణ

## మే 20 నుంచి జూన్ 3 వరకు పరీక్షలు


**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024కి సంబంధించి ఈ నెల 27 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 13,163 దరఖాస్తులు వచ్చినట్టు టెట్-2024 కన్వీనర్ రాధారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు పేపర్-1కి 5030, పేపర్-2కి 6817 దరఖాస్తులు రాగా.. రెండింటికి 1316 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. మొత్తంగా శుక్రవారం సాయంత్రం వరకు 13,163 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. అయితే ఫీజు చెల్లించిన వారు 13,551 మంది ఉన్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం ఒక్క రోజు పేపర్-1కి 152, పేపర్-2కి 234 దరఖాస్తులు కాగా.. రెండింటికి 44 దరఖాస్తులు రాగా మొత్తం 430 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం 469 మంది ఫీజు చెల్లించారు. దరఖాస్తులను ఈ నెల 27 నుంచి స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 10 వరకు స్వీకరించనున్నారు. ఈ నెల 22న టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. టెట్ పరీక్షను మే 20 నుంచి జూన్ 3 వరకూ కంప్యూటర్ బేస్డ్ పద్దతిలో నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. టెట్-2024 ఫలితాలను జూన్ 12న విడుదల చేయనున్నట్టు ప్రకటించింది.

# రాష్ట్రంలో జోరుగా వాహనాల రిజిస్ట్రేషన్లు

## కొత్త కోడ్‌లను కేటాయిస్తున్న రవాణా శాఖ అధికారులు

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్లు జోరుగా సాగుతున్నాయి. ఇటీవలి కాలంలో కొత్త వాహనాల కొనుగోలు భారీగా పెరిగింది. తెలంగాణలో ఇప్పటికే బైకులు, కార్లు, లారీలు, ఆటోలు, ట్రాలీలు ఇలా అన్ని రకాలు కలిపి 1.50 కోట్ల వాహనాలు ఉన్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే దాదాపు 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. తెలంగాణలో ఇవి తిరుగుతున్నప్పటికీ పాత వాహనాల రిజిస్ట్రేషన్లకు కొత్త నిబంధనలు వర్తించకపోవడంతో ఆయా వాహనాల యజమానులు వాటిని ఏపీ పేరుతోనే కొనసాగిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 ఏళ్లపాటు రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్లను అప్పటి ప్రభుత్వ నిర్ణయం మేరకు టీఎస్‌గా చేసింది. అయితే, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో టీఎస్ బదులు టీజీగా మార్చేందుకు క్యాబినెట్ ఆమోదం మేరకు రవాణా శాఖ అధికారులు టీజీగా మార్పులు చేశారు. తాజాగా అమలులోకి వచ్చిన కొత్త కోడ్‌లను వాహనదారులకు కేటాయిస్తున్నారు. రవాణా శాఖ అధికారుల సమాచారం ప్రకారం... రాష్ట్రవ్యాప్తంగా రోజుకు దాదాపు 10 వేల కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. వీటికి తెలంగాణ రవాణా శాఖ అధికారులు జిల్లాల వారీగా కొత్త కోడ్‌లను కేటాయిస్తున్నారు. వీటి ప్రకారం...ఆంగ్ల ఆల్ఫాబెట్ ఆదిలాబాద్ కోడ్ టీజీ 01 గా, కరీంనగర్ టీజీ 02గా, హనుమకొండ టీజీ 03గా, ఖమ్మం కోడ్ టీజీ 04గా ఉంది. అలాగే, నల్గొండ కోడ్ 05గా, మహబూబ్‌నగర్ 06, రంగారెడ్డి టీజీ 07, మేడ్చల్ టీజీ 08గా ఉంది. ఇక రాజధాని హైదరాబాద్‌లో ప్రతీ రోజూ భారీ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని రవాణా శాఖ అధికారులు హైదరాబాద్‌కు టీజీ 09, 10, 11, 12, 13, 14 కోడ్‌లను కేటాయించారు. సంగారెడ్డి కోడ్ జీటీ 15, నిజామాద్ టీజీ 16, కామారెడ్డి కోడ్ టీజీ 17, నిర్మల్ టీజీ 18, మంచిర్యాల టీజీ 19, కుమురం భీం టీజీ 20గా ఉంది. జగిత్యాల టీజీ 21గా కొనసాగుతోంది. వరంగల్ టీజీ 24, జయశంకర్ భూపాలపల్లి టీజీ 25, మహబూబాబాద్ టీజీ 26గా కొనసాగుతుండగా, జనగాం టీజీ 27, భద్రాద్రి కొత్తగూడెం టీజీ 28, సూర్యాపేట టీజీ 29, యాదాద్రి భువనగిరి టీజీ 30గా ఉంది. నాగర్‌కర్నూల్ కోడ్ టీజీ 31, వనపర్తి కోడ్ టీజీ 32, చివరగా గద్వాల్ జిల్లా వాహనాల రిజిస్ట్రేషన్‌కు కొత్త కోడ్‌గా టీజీ 33 పేరుతో రవాణా శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు.

# మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్



జోగిపేటలో నిర్వహించిన బిఆర్ఎస్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

## స్వార్థపరులే పార్టీని వీడుతున్నారు

## వంద రోజుల పాలనతో విసిగిపోయిన ప్రజలు

## పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ మెజార్టీ స్థానాలు

## కైవసం చేసుకుంటాం: మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

**జోగిపేట, మార్చి 29, ప్రభాతవార్త:** మోసపూరితమైన, అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయటం చేతకాక వందరోజుల్లోనే ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్నదని అసెంబ్లీ మాజీ సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవాం జోగిపేటలో నిర్వహించిన అందోలు నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్‌ను ఓడించటం చేతకాక అలవికాని హామీలిచ్చారని, ఆ హామీలను ఎట్లా అమలు చేయాలో వారికి తెలియటంలేదని విమర్శించారు. అధికారం చేపట్టగానే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికిన రేవంత్‌రెడ్డి, వందరోజులు దాటుతున్నా ఇంకా ఎందుకు రుణమాఫీ చేయటంలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో రైతులకు కష్టాలు మొదలయ్యాయన్నారు. బూటకపు హామీలతో తెలంగాణ ప్రజానీకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. ఇకపోతే కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాలకోసం పార్టీని వీడుతున్నారని, అలాంటివారితో పార్టీకి జరిగే నష్టమేమీ లేదని స్పష్టం చేశారు. తమది ఉద్యమ పార్టీ అని, తెలంగాణ కోసం ఉద్యమం చేసిన నిజమైన ఉద్యమకారులు ఇంకా తమ పార్టీలోనే ఉన్నారని, వారే తమ పార్టీ బలమని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులిద్దరూకూడా ఇప్పటికే పార్లమెంటు సభ్యులుగా గతంలో ఉన్నప్పటికీ ఈప్రాంత అభివృద్ధికి చేసిందేమీలేదన్నారు. తమ పార్టీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపిస్తే బోధన్, బాన్సువాడ, అందోలుల మీదుగా రైల్వేలైను ఏర్పాటుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు జహీరాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీలో కొనసాగుతున్నానని, తాను ఇక్కడి స్థానికుడినని, తనను గెలిపిస్తే ప్రధానంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనపైన దృష్టి పెట్టడంతోపాటు జహీరాబాద్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టి వంద రోజులుకూడా కాకముందే రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్మెన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, మాజీ డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు పి.జైపాల్‌రెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కాశీనాథ్, లింగాగౌడ్, ఎంపిపి బాలయ్య, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే 'లెజెండ్'

## బ్లాక్‌బస్టర్ 10 ఇయర్స్ సెలబ్రేషన్స్‌లో బాలకృష్ణ

నటసింహా నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలిసి మూడు బ్లాక్‌బస్టర్స్ అందించారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్, వారాహి చలనచిత్రం బ్యానర్లపై రామ్ ఆచంట, గోపీ చంద్ ఆచంట, అనిల్ సుంకర, సాయి కొర్రపాటి నిర్మించి లెజెండ్ .. వారి సెకండ్ కొలాబరేషన్‌లో 2014 మార్చి 28న విడుదలై ఆల్‌టైం బ్లాక్‌బస్టర్‌గా నిలిచి 10 సంవత్సరాలు పూర్తిచేసుకుంది. లెజెండ్ 10 ఇయర్స్ పురస్కరించుకుని మేకర్స్ మార్చి 30న రీరిలీజ్ చేస్తున్నారు. ఈనేపథ్యంలో యూనిట్ లెజెండ్ బ్లాక్‌బస్టర్ 10 ఇయర్స్ వేడుకలను ఘనంగా నిర్వహించింది.. బాలకృష్ణ మాట్లాడుతూ, నాకు ధన్యమైన జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లోన్ల ఆయన ప్రతిరూపంగా



నిలిపిన దైవాంశ సంభూతుడు నా గురువు,దైవం నా కన్నతండ్రికి పాదాభివందనం అని అన్నారు.ఈ వేడుక సినిమా విడుదలకు ముందు జరుపుకునేలా పండగలాంటి అనుభూతిఇస్తుందన్నారు. మళ్లీ వందరోజులు జరుపుకుందామని అన్నారు. నిర్మాతలకు శుభాకాంక్షలు అని తెలిపారు. మంచి ఉద్దేశ్యంతో సినిమాలు తీస్తే తెలుగు ప్రేక్షకులు ఎంతో గొప్పగా ఆదరిస్తారని అన్నారు. సినిమా రికార్డులు నాకు కొత్త కాదని, రికార్డులు సృష్టించాలన్నా, నేనే,, వాటిని తిరగరాయాలన్నా నేనే.. నా దర్శకుడు, కథ ఎంపిక, తోటి నటులు, సాంకేతిక నిపుణులు మీద నాకు గట్టినమ్మకం అని అన్నారు.సమరసింహారెడ్డి చిత్రం 30 కేంద్రాల్లో సిల్వర్ జూబ్లీ చేసుకుని దేశంలో కొత్త రికార్డులు సృష్టించిందన్నారు. 105 కేంద్రాల్లో వందరోజులు ఆడిన సినిమా నరసింహనాయుడు అని అన్నారు. 400 రోజులు నాలుగు ఆటలతో రెండుకేంద్రాల్లో ఆడి ఇండస్ట్రీలో ఆల్‌టైం రికార్డుగా నిలిచినచిత్రం లెజెండ్ అని అన్నారు. సినిమా అంటే వినోదమే కాదు.. ఒక బాధ్యత అని, నా ప్రతిసినిమాలో ఆ బాధ్యత తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ, లెజెండ్‌ను ఇంత పెద్ద హిట్ చేసినప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. హీరోయిన్ సోనాల్‌చౌహాన్ మాట్లాడుతూ, ఇది చాలా ప్రత్యేకమైందని అన్నారు.. లెజెండ్ పదేళ్ల వేడుకు జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. నా కెరీర్‌లో ఈమూవీ చాలా ముఖ్యమైందని, బాలయ్యగారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపింది.


# మెగాస్టార్‌చే 'ప్రతినిధి 2' టీజర్ రిలీజ్

హీరో నారా రోహిత్ కమ్ బ్యాక్ చిత్రం ప్రతినిధి 2.. ప్రముఖ జర్నలిస్టు మూరినత దేవగుప్తాపు దర్శకత్వం వహించిన ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. వానరా ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్ బొల్లినేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు... ప్రతినిది సిరీస్ నుంచి రెండో ఫ్రాంచైజీ అయిన ప్రతినిధి 2



టీజర్‌నుమెగాస్టార్ చిరంజీవి శుక్రవారం ఆవిష్కరించారు.. టీజర్ చక్కటి సంభాషణలతో ఆకట్టుకుంది.. నారా రోహిత్ న్యూస్ రిపోర్టర్ పాత్రలో ఒదిగిపోయారు. తన ఇంటెన్స్ నటనతో పాత్రకు బలాన్ని తీసుకొచ్చారు. మూర్తి తన రైటింగ్, టేకింగ్‌తో ఆకట్టుకున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది ఏప్రిల్‌లో థియేటర్లలో విడుదల కాబోతోంది.

# విశ్వక్‌సేన్ చిత్రానికి 'మెకానిక్ రాకీ' టైటిల్ ఫిక్స్



గామి సక్సెస్‌తో దూసుకుపోతున్న యంగ్ హీరో విశ్వక్‌సేన్ శుక్రవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మైల్‌స్టోర్ వీఎస్ 10 మూవీ మేకర్స్ టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కొత్త దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి ఎస్ఆర్‌టి ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై భారీఎత్తున నిర్మిస్తున్న ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ సరసన మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటి స్తోంది. ఈచిత్రానికి మెకానిక్ రాకీ.. అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. టైటిల్ పోస్టర్‌ను క్రియేటివ్‌గా డిజైన్ చేశారు. పోస్టర్‌లోరాకీగా విశ్వక్ ఇమేజ్‌ను గమనిం చవచ్చు... ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో విశ్వక్‌సేన్ మాస్‌ను పవర్‌ఫుల్ అవ తార్‌లోప్రజెంట్ చేశారు. కామెడీ, యాక్షన్ ఎంటర్ టైనర్‌గా రూపొందిస్తున్న ఈచిత్రంలో ప్రముఖ సాంకే తిక నిపుణులు పనిచేస్తు న్నారు. జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.




# అడివి శేష్ మూవీ కోసం షూటింగ్‌లో జాయిన్...

అడివి శేష్ జి2 చిత్రంలో బనితా సందు హీరోయిన్‌గా కన్పించనుంది.. ఈచిత్రం అద్భుతమైన యాక్షన్‌గా ఉంటుంది.. ఇది బితాకు మొదటి పాన్‌ఇండియాచిత్రం.. ఇంతకుముందు అక్టోబర్,సర్దార్ ఉదం, తమిళ చిత్రం ఆదిత్య వర్మ వంటి చిత్రాల్లో నటించింది. గుజరాత్‌లో భుజ్‌లో జరుగుతున్న జి2 షూటింగ్‌లో బనితా సందు శుక్రవారం జాయిన్ అయ్యింది. ఈ



షెడ్యూల్‌లోఅడివి శేష్, బనితపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు.. తెరపై వీరిద్దరి కెమిస్ట్రీని పంచబోతున్నారు. ప్రేక్షకులకు మరపురాని అనుభూతిని అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నారు. బనిత మాట్లాడుతూ, జి2లోభాగం కావటం ఆనందంగా ఉందన్నారు.. తన పాత్ర ఇంతకు ముందు చేయని విధంగా చాలా కొత్తగాఉంటుందన్నారు. కాగా 2018లో వచ్చిన గూఢచారి చిత్రానికి హై ఆక్టేన్‌యాక్షన్ సీక్వెల్‌గా ఆరేళ్ల తర్వాత మళ్లీ సెల్యులాయిడ్‌లోకి వస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్‌ఆర్ట్స్, ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్నారు.

# 'డియర్' రిలీజ్ డేట్



జివి ప్రకాష్,ఐశ్వర్యరాజేష్ జంటగానటిస్తున్న చిత్రం డియర్... ఆనంద్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నట్‌మెగ్ ప్రొడక్షన్స్ ప్రై.లికుచెందిన వరుణ్ త్రిపురనేని, అభిషేక్ రామిశెట్టి , జి,పృధ్వీరాజ్ నిర్మించారు.. తెలుగు, తమిల భాషల్లో ఈసినిమా విడుదలకు ఒక్కరోజు గ్యాప్ ఉంటుంది.. తమిళ వెర్షన్ ఏప్రిల్ 11న , తెలుగు వెర్షన్ ఏప్రిల్ 12న విడుదల కానుంది.. ఈసినిమా ఆంధ్రా థియేట్రికల్ హక్కులను అన్నపూర్ణ స్టూడియోస్ కొనుగోలుచేయగా, ఏషియన్ సినిమాస్ తెలంగాణ థియేట్రికల్ హక్కులను సొం తం చేసుకుంది.. ఈచిత్రం తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తు న్నారు. త్వరలో తెలుగు పాటలను విడుదల చేయనున్నారు. కాళి వెంకటన, ఇళవరసు,రోహిణి నటిస్తున్నారు.

# మేడమ్ టుస్సాడ్స్‌లో అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూ

దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, దుబాయ్‌లోని బ్లూ వాటర్స్ దగ్గర ఉన్న మేడమ్ టుస్సాడ్స్.. ప్రపంచంలోనే ప్రఖ్యాతి చెదిన వారి మైనపు విగ్రహాలను షోకేస్ చేసి మూజియం.. వారు ఇపుడు మన తెలుగు స్టైలిష్‌స్టార్‌గా మొదలై ప్రపంచ వ్యాప్తంగా ఐకాన్‌స్టార్‌గా పేరుతెచ్చుకునన అల్లు అర్జున్ వాక్స్ స్టాట్యూ మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో పెట్టారు. మీడియాతోపాటు చాలా మంది బన్నీ వాక్స్ స్టాట్యూని చూడటానికి వచ్చారు. తన నటనతో, డాన్స్‌తో ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు గెలుచుకుని, భారతదేశంలోనే ప్రఖ్యాత ఫిలిం అవార్డు అయిన నేషనల్ అవార్డును సాధించి, ఇపుడు ఐకాన్ స్టార్ వాక్స్ స్టాట్యూరూపంలో చిరస్థాయిగా నిలిచిపోయి.. మరో రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. ఈ వాక్స్ స్టాట్యూ పర్ఫెక్ట్‌గా రావటం కోసం 200 రకాల కొలతలును అల్లు అర్జున్ నుంచి తను చేసే డాన్స్ మూవ్స్ నుంచి సేకరించటం జరిగిందని మేడమ్స్ టుస్సాడ్స్ దుబాయ్ జనరల్ మేనేజర్ సనజ్ కోస్లడ్ తెలిపారు.



ఇప్పటివరకు సౌత్‌ఇండియా నుంచి ఏ ఒక్క యాక్టర్ వాక్స్ స్టాట్యూ కూడ దుబాయ్‌లో పెట్టలేదని అల్లు అర్జున్ ఏ మొట్టమొదటి



సౌత్‌ఇండియన్ యాక్టర్ అని అన్నారు. కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ, తన వాక్స్ స్టాట్యూని తాను చూసుకుని, నిజంగా తనని తాను అద్దంలో చూసుకుంటున్నట్టు ఉంది అని చాలా రియలిస్టిక్‌గాచేశారు..అంటూ ప్రశంసించారు.

# 'టిల్లు స్క్వేర్'కు ప్రేక్షకులు జేజేలు: యూనిట్

2022లో విడుదలై ఘన విజయం సాధించిన డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన టిల్లు స్క్వేర్ శుక్రవారం విడుదల బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగ్గ, అనుపమ పరమేశ్వరన్ జంటగా నటంచారు.. మలిక్‌రామ్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ,సాయిసౌజన్య నిర్మించారు. తాజాగా ఈచిత్రం యూనిట్ తమ సంతోషాన్ని



వ్యక్తం చేసింది.. సిద్దు జొన్నలగడ్డమాట్లాడుతూ, తనను నమ్మి ఇలాంటి కథను నమ్మి మంచి బడ్జెట్‌తోఈచిత్రాన్ని నిర్మించిన నాగవంశీ, చినబాబు గార్లకు థాంక్స్ అన్నారు. అదేవిధంగా త్రివిక్రమ్‌గారికి కూడా ధన్యవాదాలు అన్నారు.. థియేటర్లలో మంచి స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. ఇందుకు కారణమైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అని తెలిపారు. నాగవంశీమాట్లాడుతూ, ఈసినిమా వంద కోట్ల గ్రాస్ వసూలుచేస్తుందనే నమ్మకం ఉందన్నారు. సినిమాకు మంచి టాక్ వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్, దర్శకుడు మల్లిక్‌రామ్, కళ్యాణ్ శంకర్, రవి అందోనీ, ప్రణీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీరంగనీతులు' ట్రైలర్ రిలీజ్

సుహాస్, కార్తీక్ రత్నం , రుహాని శర్మ, విరాజ్‌అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం శ్రీరంగనీతులు. ప్రవీణ్‌కుమార్ వీఎస్ఎస్ దర్శకుడు.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈచిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 11న ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు, నిర్మాత ధీరజ్ మొగిలినేని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా ఈచిత్రం ట్రైలర్‌ను శుక్రవారం విడుదల చేశారు. కార్యక్రమంలో అజయ్ అరపాడ, శశాంక్, వెంకటేశ్వరరావు బల్మూరి, రుహానీశర్మ, ప్రవీణ్‌కుమార్, విరాజ్‌అశ్విన్, కార్తీక్ రత్నం, సుహాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఏప్రిల్



11న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోందని తెలిపారు. దర్శకుడు అన్ని విభాగాలను దగ్గరుంచి చూసుకున్నారని, మంచి అవుట్‌పుట్ వచ్చిందని, అందరికీ నచ్చేలా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకఉడు అజయ్ అరపాడ, దర్శకుడు ప్రవీణ్ కుమార్, కార్తీక్ రత్నం తదితరులు మాట్లాడారు.

# బరువు తగ్గించే నల్లబియ్యం



దక్షిణాది రాష్ట్రాలకే కాదు.. ప్రపంచంలోనే సగం మంది జనాభాకు బియ్యమే ప్రధాన ఆహారం. అయితే, ఇందులో లావు బియ్యం, సన్నబియ్యం, బాస్మతి రైస్, ఇడ్లీ బియ్యం, దంపుడుబియ్యం అంటూ ఎన్నో రకాల మార్కెట్లో ఉన్నాయి. వీటన్నింటినీ పక్కకు నెట్టి ఈ మధ్య ఆరోగ్యానికి మంచివంటూ నల్లబియ్యం వాడకం కూడా పెరిగింది. మరి ఇంతకీ దీని ప్రయోజనాలేంటో తెలుసుకుందాం ..

✦ సాధారణ బియ్యంతో పోల్చితే.. నల్లబియ్యంలో పోషకాలు ఎకువంటున్నాయి అనేక అధ్యయనాలు. పీచు, కీలక విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటంతో మధుమేహులు, బిపి ఉన్న వారూ వీటిని తినొచ్చు. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడిని అదుపు చేస్తాయి. అంథోసైనిన్లు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

✦ బ్లాక్ రైస్‌లో శక్తివంతమైన కెరోటినాయిడ్లు ఉంటాయి. ల్యూటిన్, జియాజాంథిన్ వంటివి అతినీలలోహిత కిరణాలు, కృతిమ వెలుగులు కంటికి హాని చేయకుండా కాపాడతాయి.

✦ ఈ బియ్యంలోని ప్రొటీన్లు, పీచూ, వల్ల అతిగా తినే అలవాటు అదుపులో ఉంటుంది. ఫలితంగా బరువూ తగ్గొచ్చట. నల్లబియ్యంలో యాంటీ ఆక్సిడెంట్లూ, పుష్కలంగా ఉండి.. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్‌నూ, కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలనూ తగ్గిస్తాయి. తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ముప్పునీ సమర్థంగా ఎదుర్కోవచ్చు. □

# స్వయంగా సేంద్రియ వ్యవసాయం చేస్తూ..



**వ్యవసాయం బాగుండాలంటే రసాయన ఎరువులు, పురుగుల మందులు ఎక్కువగా వాడాలి' అనే నమ్మకం బలంగా పాతుకుపోయిన గ్రామంలో సేంద్రియ వవ్యసాయం గురించి ప్రచారం చేస్తే ఎలా ఉంటుంది? పెద్దగా స్పందన కనిపించదు. అంగిసింగి అనే ఊళ్లో కూడా అచ్చం అలాగే జరిగింది. అయితే కృషిమిత్ర గీత వల్ల ఆ ఊరు మారింది. పచ్చనాకు పచ్చటి తోవలో నడుస్తోంది.**

పెళ్లయిన తరువాత అంగిసింగి (నయాగఢ్ జిల్లా-ఒడిశా) అనే ఊళ్లోని అత్తగారింట్లోకి అడుగు పెట్టింది గీతారాణి సత్పతి. అంగిసింగి అనేది వ్యవసాయ ఆధారిత గ్రామం. అయితే రైతులు మాత్రం ఎన్ని రసాయన ఎరువులు వాడితే వ్యవసాయానికి అంత మంచిది అనే ధోరణిలో ఉండేవారు. రైతులు పోటీపడి రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడడం వల్ల గ్రామంలో ఆస్తమా బాధితుల సంఖ్య ఎక్కువగా ఉండేది. గీత పిల్లలు కూడా ఆస్తమా బారిన పడ్డారు. ఈ నేపథ్యంలోనే గీత కృషిమిత్రల గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది.

గ్రామాలలో పర్యావరణహిత వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు అవగాహన కలిగించే స్వయం సహాయక బృందం సభ్యులను 'కృషిమిత్ర'గా మారింది. తక్కువ ఖర్చుతో పర్యావరణ హిత వ్యవసాయం చేయవచ్చు అనే నినాదంతో రైతుల దగ్గరకు వెళ్లింది గీత. రసాయన ఎరువులు అధికంగా వాడడం వల్ల కలుగుతున్న నష్టాల గురించి వారికి వివరించింది. ప్రచారంతోపాటే తాను స్వయంగా సేంద్రియ వ్యవసాయం చేయడం మొదలుపెట్టింది. రైతుల భార్యలను పొలానికి తీసుకువెళ్లి తాను ఆచారిస్తున్న పద్ధతులను పరిచయం చేసేది. సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించేది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కాన్సెప్ట్‌తో గీత చేసిన సేంద్రియ వ్యవసాయానికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకునేవారు. ఒకప్పుడు సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేసే కృషిమిత్ర నేను ఒక్కరినే. నేను చేస్తున్న వ్యవసాయాన్ని గమనించిన తరువాత ఇప్పుడు చాలామంది మహిళలు కృషిమిత్రగా మారారు అంటుంది గీత. ఒకవైపు ఇంటిపనులు, పిల్లల పనులు చేసుకుంటూనే మరోవైపు రైతుల పొలాల



దగ్గరికి వెళ్లి వారికి అవసరమైన సలహాలు ఇస్తుంటుంది గీత. మొబైల్ ఫోన్ ద్వారా విజువల్స్, సమాచారాన్ని చేరవేస్తుంటుంది. గీత దినచర్య వేకువ జామునే మొదలవుతుంది. ఆగిపోయిన చదువును దూరవిద్య ద్వారా తిరిగి కొనసాగించాలని నిర్ణయించుకుంది గీత. ఒకప్పుడు ఆమెను నిరుత్సాహపరిచిన భర్త, గీత మాటల వల్ల గ్రామ వ్యవసాయ పద్ధతుల్లో వస్తున్న మార్పులు, రైతులు చూపిస్తున్న గౌరవం చూశాక భార్యకు వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్నాడు.

**మా ఊరు ....** ఒకప్పుడు ఇంటికి మాత్రమే పరిమితమైన నేను కృషిమిత్ర స్వయం సహాయక బృందంలో చేరడం వల్ల వ్యవసాయం, పర్యావరణానికి సంబంధించిన ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. నాకు తెలిసిన విషయాలను చుట్టుపక్కల వారితో పంచుకుంటున్నాను. ఆమె, ఆశయాలనూ ఎప్పుడూ వదులుకోవద్దు. కాస్త ఆలస్యం అయినా ఫలితం తప్పకుండా వస్తుంది అని చెప్పడానికే మా ఊరే నిదర్శనం. గీతారాణి సత్పత్తి, కృషిమిత్ర. □

# వేసవిలో నీలిపచ్చని అందాలు !





ఎండలేమో మండిపోతున్నాయి. వేడుకలేమో ఆహ్వానిస్తున్నాయి. కాస్త మనల్ని ఇబ్బంది పెట్టే వ్యవహారమే! అలాగని సరదాల్ని పక్కన పెట్టేస్తాం కానీ. అలాంటప్పుడు తేలికగా మేనిని చుట్టేస్తూ.. చూపరులను కట్టేసే వాటికే కదా మన ఓటు! అందుకే నెట్ చీరల సందడి మొదలైంది. జింకల్లా చకచకా పరుగెత్తే అమ్మాయిలకు ఇవి తెగ నప్పేస్తున్నాయి. వీటిల్లోనూ అన్ని రంగులూ కాదండోయ్.. పచ్చకే ప్రాధాన్యమిస్తున్నారు. వాటిల్లోనూ కలబంద, సీ గ్రీన్, ఆలివ్, లెమన్ గ్రీన్, టర్కోయిజ్.. అంటూ లేత, పేస్టల్ గ్రీన్ రకాలనే ఎక్కువగా ఎంచుకుంటున్నారు. ఎవైతనే తాజా లుక్‌ని ఇస్తాయన్న నమ్మకం మరి. ఇవన్నీ అలాంటి రకాలే! కట్‌దానా, రేషమ్, చికన్‌కారీ, ప్యాచ్ బోర్డర్ వర్క్, మగ్గం, జరీ, కార్డ్ వర్క్, సీక్విన్స్, కట్‌బీడ్స్, స్టోన్ ముత్యాలను జోడించుకొని భలే అందంగా ఉన్నాయి కదా! కాటన్, సింథటిక్ బ్లెండెడ్ నెట్ చీరలను ఎంచుకుంటే సరి. తేలికగా ఉంటాయి. ఊపిరి పీల్చుకోవడానికీ హాయి.. పెద్దగా నగల అవసరమూ ఉండదు. ఇంతకంటే ఈ కాలంలో ఈ తరం అమ్మాయిలు కోరుకునేది ఏముంటుంది చెప్పండి? అందుకే నచ్చిన వర్క్, కాస్త పెద్ద జుంకీలు..అంతే! వేడుకలకు సిద్ధం అనేస్తున్నారు. మీరూ ఇలాంటి వాటి కోసమే చూస్తున్నారా? ఇంకేం వసంతం విరిసినట్లున్న పేస్టల్ గ్రీన్ నెట్ చీరల కోసం వెతికేయండి మరి!









# మేలు చేసే మల్బరీ..



వేసవిలో విరివిగా దొరకే పండ్లలో మల్బరీ ఒకటి. వీటినే బింతపండ్లు అని కూడా పిలుస్తారు. ఈ మధ్య కాలంలో వీటికి గిరాకీ పెరగటం, రైతులకు లాభదాయకంగా ఉండటం వల్ల ఎక్కువ సాగు చేస్తున్నారు. వీటిని డ్రైఫ్రూట్‌లాగా కూడా ఉపయోగిస్తారు. ఎండిన 100 గ్రాముల బెర్రీస్‌లో 362 కెలోరీలు ఉంటాయి. ఇందులో ఉండే ఫైబర్, పెక్టిన్ జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాని వృద్ధి చేస్తుంది. పేగుల్లో ఇమ్యునిటీ తగ్గటానికి కారణం ఫైబర్ తక్కువగా ఉండే ఆహారం తీసుకోవటమేనని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సి,కె ఉండటం మూలంగా మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో ఉండే బ్యాక్టీరియాని నిర్మూలించడానికి కూడా మల్బరీస్ చక్కగా దోహదపడతాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయులను సమన్వయం చేస్తాయి. కాబట్టి మధుమేహం ఉన్నవారూ తీసుకోవచ్చు. ఇతర దేశాల్లో మధుమేహానికి తయారు చేసే ఔషధాల్లో కూడా దీన్ని ఉపయోగిస్తారట. చార్మినార్ దగ్గర దొరికే వంటకాల్లో మల్బరీ క్రీం కూడా ఒకటి. దీన్ని మల్బరీలు, పాల మీగడ, పంచదారతో చేస్తారు. చార్మినార్ చూసేందుకు వచ్చిన పర్యటకులు దీని రుచి అమోఘంగా ఉంటుందని చెప్తుంటారు □

# పిల్లల్లో దురలవాట్లు -5

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి



**టేబుల్ మ్యానర్స్ సరిగా లేకపోవడం :** సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం : నోట్లో పెట్టుకొని మాట్లాడడం టి.వి. సెల్ చూస్తూ తినడం, అన్నం చిందరవందరగా పడేయడం, ఒక చోట కూర్చొని తినక తిరగాడడం, నోరు పెద్దగా తెరచి ఆహారాన్ని పెట్టుకోవడం వంటి చెడు ఆహారపు అలవాట్లు కుటుంబ పరిస్థితులు, ఒంటరి తనం, నొప్పి, భయం, కోపం, విచారం, బాధ, కేర్ లేకపోవడం వల్ల జరుగుతుంది. ఓపిగ్గా ఆహరన్నిఎలా నమిలి తినాలో తల్లిదండ్రులు నేర్పించాలి.

**సల్ఫర్ :** అన్నం తినకుండా ప్రశ్నలతో వేధిస్తూ ఉంటారు. వీళ్లు తరచూ తాగుతుంటారు. కుర్చీలో జీర్లబడికూర్చుం టారు. అసంతృప్తి, కోపం, చికాకు, మొండితనం ఎక్కువగా ఉన్న వారికిది మంచి మందు.

**సినా :** ఎప్పుడు ఏదో ఒకటి క్రొత్తది కావాలి. ఇచ్చినా కొంత సేపటికి విసిరి కొడతారు. తర్వాత మళ్ళీ ఆహారం కావాలని ఏడ్చే పిల్లలు, దొంగ ఆకలి, తిన్నా జీర్ణం కాదు. తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన వారు అనాథ పిల్లలు ఏవరైనా చిన్న మాటన్నా భరించలేకేడుస్తారు.

**సైలీషియా :..** వయస్సు తగినట్లు ఎంత తిన్నా ఒళ్ళు చేయని మెతక పిల్లలు, తినకపోతే తలనొప్పి, నిద్ర పట్టదు. వేడి పదార్థాలు తిండే విరేచనాలు, తినేట ప్పుడు, రాసేటప్పుడు తప్పులు చేస్తుంటారు.

**కేమొమిల్లా :** కోపం, చిరాకు, విసుగుతో తల ఏడోకో, టేబుల్‌కో కొట్టుకొని ఏడుస్తారు. చల్లని పదార్థాలు కావాలంటారు.

**ఎబ్రోటినం :** పొట్టి ఉబ్బి కాళ్లు సన్నగా ఉంటాయి. ఆకలి ఎక్కువ. చిరాకుతో చిందర వందర చేస్తారు. నీరసంగా చర్మం ముడతలు పడి వదులుగా ఉంటుంది.

**పళ్ళు కొరకడం :** దీన్నే బక్సిజం అంటారు. ప్రతి 10 మందిలో ముగ్గురులో ఉంటుంది. ఇది గాఢ నిద్రలో, ఒత్తిడి, ఆందోళన, దంత, దౌడ సమస్యలున్నప్పుడు ఉంటుంది. నిద్రపోయేముందు స్నానం చేయించడం, బుక్స్ చదివించడం, కథలు చెప్పడం వల్ల రిలాక్స్‌గా నిద్రపోతారు.

**ఎ. సాంటోనినమ్ :** కడుపులో పురుగులున్నప్పుడు, కడుపునొప్పి, ముక్కు దురదతో కండరాల అదుర్లు, అస్థిమితంతో పండ్లు మారడం, బిగపెట్టడం చేసే వారికి ముఖ్యమైన మందు.

**బి. కెన్నబిస్ ఇండికా :** నోరు, పెదువులు ఎండుకుపోవడం వల్ల రాత్రిళ్ళు భయంతో, కలలతో పళ్ళు నూరడం, కండరాల అదుర్లుంటాయి.

**సి. ఫైటోలక్కా -** ఎక్కువగా పళ్ళు నూరడం పెద్దన తగ్గకపోతే దీన్ని వాడుకోవచ్చు. ఫెర్రం ఫాస్ 3 ఎక్స్ మరియు కాల్కేరియా ఫాస్ 3 ఎక్స్ మాత్రల్ని ఇవ్వాలి.

**కోపం, అబద్దాలాడడం, ఉద్రేక స్వభావం :** తప్పు చేసి తప్పించు కోవడానికి,కోరుకున్న దాన్ని పొందటానికి, ఎవ్వరితోనైనా కొట్లాడినప్పుడు, చేతకాని తనం, అసహమతతో ఇలా ప్రవర్తిస్తారు. వారి ప్రవర్తనని సరిదిద్దాల్సిన బాధ్యత తల్లిదంనరడులది, టీచర్లది.

**ఎ. స్టాఫిశాగ్రియా :** పిల్లలు పెద్దవారికి ఎదురుతిరగలేకకోపం, ఉద్రేకం, అవమానం వలన తమలో తామే కృంగిపోవుదురు. స్కల్‌లో టీచర్ శిక్షించనపుడు, ఎవరితోనైనా కొట్లాడినప్పుడు, సహించలేక, విచారం వల్ల ఒంటరిగా ఉండాలను కోవడం, అబద్దాలు చెపుతారు.

**బి. మెడోరినమ్ :** అనుమానం, అసూయ, పోట్లాడే స్వభావం, కోపం, అల్లరి చేయడం వల్ల ఇతరులకు హాని చేయడం, అపద్దాలు చెప్పడం, భయం, అదుర్దా, కోపంతో మూడ్స్‌లో ఛేంజ్స్ ఉంటాయి.

**సి. నక్సవామికా :** చిన్న చిన్న విషయాలకు కోపం, ఉద్రేకరితో ముండి పడతారు. తగాదాలాడే మనస్తత్వం. ఎదుటివారిని నిందించడం, విమర్శించడం, అబద్దాలు చెపనపడం, అతిశయం ఎక్కువ. చిన్నదానికి ఆందోళన పడే వారికిది మంచిమందు.

**డి. ట్యూబర్క్యులినమ్ :** అతి చంచలమైనవారు. స్వార్థపరులు. కోపంతో బండబూతులు తిడతారు. వస్తువుల్ని విసిరికొడతారు. స్వార్థపరులు అబద్దాలు చెపనపతారు. మొండితనం ఎక్కువ అనుకున్నది సాధించేవరకు క్రిందపడి ఏడ్చేవారికిది మంచి మందు.

**ఇ. అనాకిరనడయం :** కోపంతో నోటికి వచ్చినట్లు తిడుతుంటారు. ఏమి చేయాలో తెలియక అబద్దాలాడడం బాధపడుతుంటారు. ఇవేగాక ఇతర మందుల్ని లక్షణాల్ని బట్టి వైద్య పర్యవేక్షణలో వాడుకోవాల్సి ఉంటుంది. □

# భాషా నైపుణ్యాలు కీలకం

పిల్లల ఎదుగుదలలో భాషా నైపుణ్యాలు చాలా కీలకం. అందుకోసం వారికి బొమ్మల పుస్తకాలు చూపిస్తూ ఉంటాం. అయితే వాటినే పదేపదే చూడాలంటే పిల్లలకు బోర్ కొట్టొచ్చు. అందుకు ప్రత్యామ్నాయంగా గతంలో మనకు జరిగిన సంఘటనలను సున్నితంగా వారితో పంచుకోమంటున్నారు పరిశోధకులు. అలా చేస్తే ప్రీస్కూల్ పిల్లల భాషా నైపుణ్యాలు పెరుగుతాయని ఫ్లోరిడా అట్లాంటిక్ యూనివర్సిటీ చేసిన అధ్యయనంలో తేలింది. కొంతమంది తల్లిదంనరడులకూ, 3-5 ఏళ్ల పిల్లలకూ మూడు రకాల యాక్టివిటీలను ఇచ్చారు. బొమ్మల పుస్తకాలు, లెగో బ్రిక్స్, గతంలో జరిగిన విషయాల గురించి మాట్లాడటం.. వంటి యాక్టివిటీలు ఇచ్చారు. బొమ్మల పుసనతకాలు చూపిస్తూ మాట్లాడితే వచ్చేలాంటి ప్రయోజనాలే, గతంలో జరిగిన విషయాలను చర్చించి నప్పుడూ వచ్చాయట. అమ్మ, నాన్న ఇద్దరిలో ఎవరు మాట్లాడినా ఫలితాల్లో తేడా లేదట. అందుకే పిల్లలతో కేవలం సమయం గడపడమే కాదు, దాన్ని ఎంత నాణ్యంగా గడుపుతున్నామన్నదీ ముఖ్యమే అంటున్నారు పరిశోధకులు. అందుకే పిల్లలను నిద్రపుచ్చేట ప్పుడో లేదా మీకు కుదరిన సమయంలో గతంలో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడుతుంటే వాళ్లలో భాషా నైపుణ్యాలు పెరగటమే కాదు ఊహాశక్తి పెరుగుతుంట. □



# యముడి తీర్మానం

ఆధ్యాత్మికం



ఒక రాజ్యంలో మహారాజు బీదసాదలకు నిత్యం అన్నదానం చేయించేవాడు. ఓ రోజు భోజన వితరణ చేయిస్తుండగా, ఓ గద్ద పామును నోట కరచుకొని పోతోంది. పాము గద్ద పట్టు నుంచి తప్పించు కోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయాసలో దాని కోరల నుంచి జారిన విషం భోజన పదార్థాల్లో పడింది. అదెవరూ గమనించలేదు. కొంతసేపటికి ఆ ఆహారం తినినన పేదలు చనిపోగా రాజు దిగ్భ్రాంతి చెందాడు. ఈ పాపానికి కారణమెవరననదియమలోకంలోచర్చనీయాంశమైంది. గద్ద ఆహార సేకరణలో పామును పట్టుకుంది,. సర్పం ప్రాణభయంతో విషం చిమ్మింది. ఈ పొరపాటు రాజుకు తెలియదు. ఆ పాపం ఎవరి ఖాతాలో వేయాలని చిత్రగుప్తుడు అడిగితే-ముందు భూలోకానికి పదమన్నాడు. దారిలో కొందరిని కదిలించాడు. మహారాజు అన్నదానం పేరుతో విషం పెట్టి చంపుతున్నాడు అని కొందరు, జనాభాను తగ్గించేదుకు విష ప్రయోగం చేయిస్తున్నాడు అని మరికొందరు మాట్లాడుకుంటున్నారు. నిజం తెలుసుకోకుండా తమ కాలాన్ని వృథా చేసుకుంటూ గాలివార్తలు,వదంతులను వ్యాపింప చేస్తున్న వీళ్లందరి ఖాతాలో వేయిండి.ఆ పాపమంతా అంటూ చిత్రగుప్తుడికి ఆజ్ఞ జారీచేశాడు యమధర్మరాజు. ప్రచారంలో ఉనినన ఈకథలో వాస్తవం ఎంతో కానీ.. అసత్యాలను ప్రచారం చేయడం మాత్రం మహా పాపమని అర్థం చేసుకోవాలి. □

# ఇంట్లోనే సహజ నిగారింపు

**ఆన్‌లైన్‌లో ఎక్కువగా వెదికిన వాటిల్లో అందానికి ఇంటి చికిత్సలూ ఒకటి. ఎన్ని రకాల క్రీములున్నా.. సహజమైనవి చేసే మేలే ఎక్కువ మరి. మీరూ ఆ ప్రయోజనం పొందాలి అనుకుంటున్నారా? అయితే వీటిని ప్రయత్నించేయండి.**

✦. బేకింగ్ సోడా-యాపిల్ సిడార్ వెనిగర్.. చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడంలో వంట సోడా బాగా పని చేసుత ంది. చెంచా వంటసోడాలో రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ చేర్చి, పేస్టులా చేసుకోవాలి. ముకాన్ని కడిగి, తడి లేకుండా తుడిచాక ఈ మిశ్రమాన్ని పట్టించాలి. పది నిమిషాల తర్వాత గాఢత తక్కువ ఉండే ఫేస్వాఆష్‌తో కడిగేస్తే సరి. మెరిసే చర్మం మీ సొంతం.

3. నిమ్మ.. చర్మాన్ని మెరిపించడంలో నిమ్మదీ ప్రత్యేక పాత్రే. దీనిలోని విటమిన్ సి సహజ ఎక్స్‌ఫోతొయేగట్డఇ పనొ చేస్తు్ఇ. ఒక నిమ్మచెక్కను సన్నటి చక్కెరలో ముంచి ముఖంపై మృదువుగా మర్దనా చేస్తే చాలు. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. చర్మరంధ్రాలను లోతుగా శుభ్రం చేసి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలు, యాక్నే రాకుండానూ చూస్తుంది.

✦. అరటి-తేనె.. బాగా పండిన అరటి పండులో చిన్న ముక్క తీసుకొని గుజ్జులా చేయాలి. దానికి చెంచా తేనె, నాలుగైదు చుక్కలు నిమ్మరసం కలిపి, మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి, పావుగంటసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. అరటిలో పుష్కలంగా ఉండే ఎ,బి,ఇ విటమిన్లు చర్మాన్ని మృదువుగా మార్చడమే కాకు.. నల్లమచ్చలనీ తగ్గస్తాయి. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి.



✦ నారింజ తొక్కలతో.. చెంచా నారింజ తొక్కల పొడికి, చెంచా తేనె, చిటికెడు పసుపు కలిపి మెత్తని చూర్ణంలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసి, మాయిశ్చరైజర్‌ను రాస్తే సరి. దీనిలో ఉండే సి విటమిన్ ముఖంపై ముడతలు, గీతలను తగ్గించడంలో సాయపడుతుంది. □




AUTO GEAR SHIFT | UNCOMPROMISED MILEAGE | NO CLUTCH PEDAL | THE REVOLUTIONARY AGS TECHNOLOGY | BIG SAVINGS

CELERIO ₹59 000* S-PRESSO ₹59 000*

CELERIO S-PRESSO

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Celerio Petrol (AGS variant) & S- Presso Petrol (AGS variant). #As per JATO dynamic certificate dated 14th August 2023. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. For more details, please contact your nearest ARENA dealership. *Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Offers valid for limited models and in select states only. Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Creative Visualization. Images used are for illustration purposes only. Car colour shown may vary from actual body colour due to printing on paper. Black Glass shade on the car is due to lighting effect. Above offers are valid till 31st March 2024 or till stocks last, whichever is earlier.


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.